
# భక్తి గంగ

(దత్తస్వామి ఆశువుగా పాడిన భజనలు)

సమర్పణ : దశిక శ్రీకృష్ణ సూర్యనారాయణమూర్తి (అజయ్)
నాగలక్ష్మి



దత్తస్వామి

శ్రీ వేణు గోపాల కృష్ణాయ వన్దనమ్

ప్రొఫెసర్..డా|| జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి


కదలివచ్చినాడే కల్యాణమునకు...
దత్తస్వామి

# భక్తి గంగ




బృందా విహారం ప్రేమ స్వరూపం, ద్వారపురీశం ధర్మాధారమ్
శ్రీ యోగిరాజం గురుస్వరూపం శ్రీకృష్ణదత్తం ప్రణమామ్యహమ్

ప్రొఫెసర్..డా॥ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి



స్వామి తల్లిదండ్రులు



స్వామి పండిత గోష్ఠిలో



స్వామి కల్యాణంలో



**చిలుకూరు బాలకృష్ణ మూర్తి,**
రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్
A.P. State Co-operate Bank
**శ్రీమతి భవాని**
నల్లగేటు డౌను, 41-15-5,
కృష్ణలంక, విజయవాడ.
ఫోను- 2521809.

**శ్రీ కోనేరు సత్యనారాయణ**
(ఛైర్మన్, కోనేరు లక్ష్మయ్య
ఇంజనీరింగ్ కాలేజి)
**శ్రీమతి శివ కాంచనలత**





**శ్రీ దశిక శ్రీ కృష్ణ సూర్యనారాయణ
మూర్తి**
**UTI** అసిస్టెంట్ మేనేజర్
**శ్రీమతి నాగలక్ష్మి**



శ్రీ సీతేపల్లి చంద్రశేఖర్‌గారు,
ఇంజనీర్ (కువైట్)
వారి ధర్మపత్ని శ్రీమతి గాయత్రిగారు,
వారి పుత్రికలు చి॥ ప్రియాంక,
చి॥ మానస



ఆత్మూరి శేషాద్రిగారు,
ఆడిటర్
శ్రీమతి లలితగారు



శ్రీ శిష్ట్లా భీమశంకరం,
ఆడిటర్
శ్రీమతి వసుమతి

# విషయ సూచిక.


| | | పుట |
|---|---|---|
| 1. | స్వామి దివ్యవాణి..... | 1 |
| 2. | శ్రీదత్తన్న, గురుదత్తన్న..... | 3 |
| 3. | శ్రీదత్తగణపతి భజన..... | 4 |
| 4. | శ్రీవాణి కీర్తన..... | 5 |
| 5. | బ్రహ్మగాయత్రి..... | 6 |
| 6. | భజ భజ దత్తం..... | 7 |
| 7. | బ్రహ్మదత్తులను చూడండీ..... | 14 |
| 8. | శ్రీ మహాలక్ష్మి స్తుతి..... | 17 |
| 9. | అడుగో అల్లడుగో..... | 21 |
| 10. | భవతి భిక్షాందేహి వద్మే..... | 22 |
| 11. | ఎర్రని కన్నుల పద్మాల పద్మ..... | 23 |
| 12. | అదిగో తిరుపతి, అదిగో తిరుమల..... | 24 |
| 13. | కొండెక్కిరానా నీ కొండకురానా..... | 25 |
| 14. | గోవింద గోవింద నామమే చాలు..... | 27 |
| 15. | అదిగో శేషాద్రి..... | 28 |
| 16. | వెంకటేశ్వరుడు ఎంగిలిచేసిన..... | 29 |
| 17. | మూడు నామాల మెరిసేటి..... | 30 |
| 18. | ఏడు కొండలనున్న..... | 30 |
| 19. | పట్టెనామాల పరమాత్ముడా..... | 31 |
| 20. | వెంకటరమణ..... | 32 |
| 21. | బ్రహ్మోత్సవాల ఊరేగు..... | 32 |
| 22. | సర్వజీవులకు మొగుడైన మొనగాడా..... | 33 |
| 23. | జయ జయ సప్తగిరీశ్వర! ..... | 34 |
| 24. | అహో పింగళాక్షాగ్ని..... | 35 |
| 25. | శ్రీదత్త హనుమదీశ్వరం..... | 35 |
| 26. | సంకటమోచన హనుమత్ స్తోత్రమ్..... | 36 |
| 27. | భజ భజ భాస్కర..... | 39 |
| 28. | కృష్ణ కీర్తన (ఋషివరాణాం)..... | 39 |
| 29. | సతీదేవి కీర్తన..... | 41 |
| 30. | అల్లాడెనమ్మా శివుడు..... | 44 |
| 31. | జయ జయ రుద్రావతార..... | 46 |
| 32. | గౌరి పరీక్షకు..... | 48 |
| 33. | కదలివచ్చినాడే కళ్యాణమునకు..... | 48 |
| 34. | గౌరి కళ్యాణ వైభవమే..... | 49 |
| 35. | మార్కండేయుని కాపాడుటకై..... | 52 |

36. కింకరో౾ఽస్మితవ.......................... 52
37. అన్నపూర్ణతో ఆసీనుడైన...................... 53
38. చంద్రశేఖరా దయాసాగర...................... 53
39. ఐయలుదేరినాడే .......................... 54
40. ఓం నమః శివాయ.......................... 55
41. శఙ్కరాయతే.............................. 55
42. శివుని లింగము భవుని లింగము............ 56
43. కాలకంధరా.............................. 60
44. కాశీవాసా కాలభైరవా...................... 60
45. శివతాండవ కీర్తన.......................... 61
46. అమ్మా అమ్మా ఓ లలితమ్మా.................. 67
47. విజయపురాచల కాంచనదుర్గా.................. 68
48. శ్రీహరిశయ్య శివుని హారమా.................. 69
49. భజ భజరే భగవంతం........................ 72
50. ముంచ ముంచ కృష్ణం........................ 73
51. కిమస్తి దత్తే ? కమలే........................ 73
52. సాయిశిరమున వస్త్రము నీవు.................. 74
53. ఈదగలరా! దాటగలరా! .................... 75
54. మహిమ చూపిననే.......................... 75
55. ఏదో ఒక సమయములోనను.................. 76
56. దత్త కుక్కనిల............................ 77
57. సోఽహమ్మనవద్దు.......................... 77
58. సిద్ధుల జూపిన............................ 77
59. సంన్యాసి దత్తుడు.......................... 78
60. నేను దత్తుడనే............................ 78
61. దత్త తికమక చూడండి...................... 79
62. ఎంత దయ ఎంత దయ ఓ సాయి.............. 80
63. షిరిడీ కుక్కను చూడండి.................... 80
64. నళినీ! నళినీ! .......................... 81
65. కమలములెన్నో ఉన్నవికాని.................. 83
66. సద్గురురాజును కాను........................ 83
67. కనవేల కనవేల కమలమ్మ.................. 83
68. కృష్ణుని విడుమో నళినీ...................... 84
69. సాక్షాత్తు దత్తుడు నేను...................... 85
70. అనఘా వచ్చితి............................ 86
71. దీపావళి జ్ఞాన దీపావళి...................... 87
72. వారిజాతమా నా గీతమును.................. 88

| | | |
|---|---|---|
| 73. | ఏమున్నదే చెలీ! ........................ | 89 |
| 74. | సహ్యాద్రివాసిని నేను........................ | 90 |
| 75. | వినరా ఓ జీవా!........................ | 91 |
| 76. | ఎంతో దూరం బ్రహ్మపదం................ | 94 |
| 77. | ఏమిసేతురా జీవా........................ | 94 |
| 78. | ఎక్కడ నుంచి వచ్చావో.................. | 94 |
| 79. | ఉన్నాడయా దత్తుడున్నాడయా........... | 95 |
| 80. | ఇంద్రాది దేవతలకైన.................... | 95 |
| 81. | దత్తులోరమండి........................ | 96 |
| 82. | సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ............ | 97 |
| 83. | దత్తస్వామిని నేనేరా..................... | 97 |
| 84. | దత్తాత్రేయ మునీంద్రులము.............. | 98 |
| 85. | మూడు తలలోణ్ణిరానేను................ | 99 |
| 86. | అత్రిజం శంకరం........................ | 99 |
| 87. | వందేఽతిరమ్యం.......................... | 100 |
| 88. | దత్తాత్రేయా దత్తాత్రేయా.................. | 101 |
| 89. | దత్తా నాదత్తా శ్రీదత్తా...................... | 101 |
| 90. | దత్తరాజా! ఓ దత్తరాజా!................. | 102 |
| 91. | కనిపించు దత్త! కనిపించు దత్త.......... | 102 |
| 92. | దత్తుని తలచెదము...................... | 102 |
| 93. | దత్తంభజే గురుదత్తంభజే................ | 103 |
| 94. | శ్రీ దత్త దత్తా! గురు దత్త దత్తా!......... | 103 |
| 95. | గురుదేవా! గురుదేవా!................... | 104 |
| 96. | ఉద్ధర ప్రభో! మా ముద్ధర ప్రభో!......... | 105 |
| 97. | శ్రీదత్త దేవం............................. | 105 |
| 98. | అనసూయ పుత్ర గురుదత్త.............. | 105 |
| 99. | అడుగో అల్లదుగో శ్రీ గురుదత్తుడు........ | 105 |
| 100. | కనుగొంటినయా.......................... | 105 |
| 101. | కంటి సత్యమును కంటి.................. | 106 |
| 102. | అంతర్యామీ దత్తాత్రేయా.................. | 106 |
| 103. | దత్తగురువుకు దండాలు.................. | 107 |
| 104. | అంతా దత్తమయం....................... | 108 |
| 105. | కొండలరాజా.............................. | 109 |
| 106. | దిగి దిగి వస్తున్నాడు...................... | 109 |
| 107. | బ్రహ్మన్న నేనే.............................. | 110 |
| 108. | బ్రహ్మమునేనేరా........................... | 111 |
| 109. | నందనా ఓ నందనా..................... | 112 |

| | | |
|---|---|---|
| 110. | ఏడవ కొండను నీవుండినావు................ | 113 |
| 111. | కొండెక్కవె అనఘ......................... | 114 |
| 112. | శ్రీదత్తో ఽహం.............................. | 117 |
| 113. | దత్తులోరమండీ మేమే దిగివచ్చితిమండీ... | 117 |
| 114. | త్యజరే టీవీం.............................. | 118 |
| 115. | ఇతడే దత్త గురుడు........................ | 119 |
| 116. | రమించువారెవరురా........................ | 119 |
| 117. | దత్తాత్రేయం దత్తాత్రేయం................. | 120 |
| 118. | శ్రీదత్త పరమార్థ సుబోధక పద్యావళి...... | 121 |
| 119. | ఓ కృష్ణదత్తుడా మేలుకో మేలుకో.......... | 124 |
| 120. | శ్రీకృష్ణ దత్తయ్య ఎక్కడుంటివో............ | 127 |
| 121. | అందరాని ఆ బ్రహ్మమేలనో................ | 128 |
| 122. | శ్రీదత్త నవరత్నాలు........................ | 129 |
| 123. | శ్రీదత్తాష్టకం.............................. | 130 |
| 124. | శ్రీనృసింహసరస్వతి యోగిరాజంభజే....... | 131 |
| 125. | సచ్చిదానందం సానందం.................. | 131 |
| 126. | శ్రీదత్త సత్యసాయి శరణాష్టకం............ | 132 |
| 127. | శ్రీ శివానంద మహరాజ స్తోత్రమ్ | 134 |
| 128. | శ్రీదత్త గద్య ప్రార్థన........................ | 134 |
| 129. | మరచిపోతి వనుచుగోపి..................... | 136 |
| 130. | ఎందరున్న నేమి గోపి....................... | 136 |
| 131. | గొల్లభామ గొల్లభామ....................... | 137 |
| 132. | చదువురాని చందమామ..................... | 138 |
| 133. | శ్రావణాభ్ర మేఘమాల...................... | 138 |
| 134. | భాగవతము రంకుకాదు.................... | 139 |
| 135. | శ్రీదత్త శివ పంచాక్షరమాల................. | 141 |
| 136. | శ్రీ సుబ్రహ్మణ్యనామావళి.................... | 143 |
| 137. | శ్రీ హనుమన్నామావళి........................ | 144 |
| 138. | శ్రీ విష్ణు నామావళి............................ | 145 |
| 139. | శ్రీ అనఘానామావళి......................... | 146 |
| 140. | శ్రీ దత్తనామావళి.............................. | 149 |
| 141. | శ్రీ దత్తచరణమాల............................ | 150 |
| 142. | దత్తా దత్తా అంటేచాలు....................... | 152 |
| 143. | శాంతి కీర్తన................................... | 152 |
| 144. | సాక్షాచ్చతుర్వేద సార స్వరూపం !............ | 153 |
| 145. | మంగళహారతి.................................. | 153 |

# మనవి

ప్రొ॥ డా॥ జన్నాభట్లవేణుగోపాల కృష్ణమూర్తి గారినే స్వామి లేక దత్తస్వామి అని భక్తులందరూ పిలుస్తారు. స్వామి సాక్షాత్తు శ్రీదత్తాత్రేయుడని భక్తుల ప్రగాఢ విశ్వాసము. స్వామి మహిమలు అనంతాలు. 'నాన్తోస్తి మమదివ్యానాం' (గీత) గదా! మచ్చుకు కొన్ని వ్రాసినాము యీ మహిమ యమునలో. "అవిశ్వాసులకు విశ్వాసాన్ని మహిమ యమున ద్వారా, భక్తి దరిద్రులకు, భక్తిని "భక్తి గంగ" ద్వారా, జ్ఞానదరిద్రులకు జ్ఞానాన్ని "జ్ఞానసరస్వతి" ద్వారా దానంచేత దత్త ప్రీతిని పొందండి. దానమే దత్తస్వరూపము" అంటారు స్వామి. ఇంక "జ్ఞాన సరస్వతి" మహాగ్రంథము ముద్రణము కావాలి. ఇప్పటికి చాల దత్తగ్రంధములను ముద్రణము చేసి ప్రచారమును చేసినాము. "నా కార్యము, ప్రచారముచేసి జీవులనుద్ధరించుట. నన్ను వ్యక్తిగతంగా సేవించుట కన్నను, నా కార్యమున సహకరించి సేవించువాడు నాకు ఎంతో సంతోషమును కలుగచేయును". అంటారు స్వామి. ఎవరికి ఎట్లు అనుకూలమో అట్లే యీ దత్తసేవలో పాల్గొనవచ్చును. శ్రీ కోనేరు సత్యనారాయణగారు ముద్రణమునకు కంప్యూటర్‌ను, శ్రీ భీమశంకరంగారు 50 వేలు, శ్రీ చంద్రశేఖర్ గాయత్రీ దంపతులు 55 వేలు, శ్రీ అజయ్‌గారు 60 వేలు దానము చేసినారు. శ్రీ శేషాద్రిగారు శ్రీ దత్తవాణీ మాగజైన్‌ను నడుపుటకు నడుము కట్టినారు. శ్రీ శర్మగారు స్వామి భజనలను క్యాసెట్లు చేసి భక్తులకు యిచ్చుచున్నారు. శ్రీ బాలకృష్ణమూర్తి దంపతులు మరియు ఈ ప్రచార సేవలో కుటుంబ సభ్యులు మూలస్తంభముగా నిలచి కావలసిన ద్రవ్యమంతయూ సమకూరుస్తూ సేవ చేసినారు. ఇంకా ఎందరో దత్త భక్తులు యథాశక్తి గురుదక్షిణలనిచ్చి, యీ గ్రంథములను యోగ్యులకు అందచేసి వారిచ్చు గురుదక్షిణలను స్వీకరించి యీ దత్తకార్యమగు జ్ఞానభక్తి యజ్ఞములలో సమిధలుగా మారి త్యాగముతో శ్రీ దత్తుని చేరుచున్నారు. "త్యాగేనైకే అమృతత్వ మానశుః"- అని శ్రుతి. స్వామికార్యంలో స్వార్థ రహితమైన సేవచేసి హనుమంతుడు అగ్రగణ్యుడైనాడు. శంకర, రామానుజ, మధ్వ, మీరాదులు జ్ఞాన-భక్తి ప్రచార సేవతోనే కైవల్యమును పొందినారు. ప్రచార సేవాకర్మ చేయ అవకాశములేని వారు వారి కర్మఫల త్యాగముతో (అనగా వారి సంపాదన నుండి దానము చేయుట) ముక్తిని పొందవచ్చునని గీతా వచనము "కర్మఫల త్యాగః" అని అంటారు స్వామి.

కావున దత్తసేవలో పాల్గొని దత్త కైవల్యాన్ని పొందగోరు వారికి మా దత్త - ఆహ్వానమిదే !

**"నా కార్యమున పాల్గొను సేవ సాధన యొక్క ఫలస్వరూపము. అది నా అనుగ్రహమున్ననే జీవునకు లభించును" అని స్వామి వాణి.**

దత్త భక్త బృందము

# స్వామి దివ్యవాణి

" జ్ఞానమె దీపము, భక్తియె మార్గము నీ దయ నడవగ ఊపన్నా, దీపహీనుడును మార్గము నందున లక్ష్యము చేరును వెంకన్నా."

జ్ఞానము మూల కారణము. భక్తి ప్రాప్తి కారణము. సేవ (కర్మ) ఫల స్వరూపము. ఈ మూడింటిని క్రమముగా శంకర - రామానుజ - మధ్వ రూపాలలో దత్త భగవానుడు యీ లోకంలో ఉపదేశించినారు. కృష్ణుని గుణములను విని, కృష్ణుని గురించిన జ్ఞానము వలన రుక్మిణి కృష్ణుని యందు ఆకర్షిత అయ్యెను. కావున బ్రహ్మ జ్ఞానము అనగా జ్ఞాన యోగము మూలకారణము. ఈ ఆకర్షణ రూపమైన, భగవంతుని పొందాలనే తపనయే భక్తి. ఇట్టి తపన ద్వారా కృష్ణుని రుక్మిణి పొందకలిగినది కావున భక్తియే ప్రాప్తి కారణము. " భక్త్యా త్వనన్యయా లభ్య:" అని గీత. " అనన్య భక్తికే నేను లభిస్తాను". అని దీని అర్థము. శంకరులు సైతం " మోక్షసాధన సామగ్ర్యాం, భక్తి రేవ గరీయసీ"
" భక్తి:కింనకరోత్యహో!" అని భక్తియే అత్యుత్తమ సాధనమనియు, భక్తి దేనినైనా సాధించ గలదనియు ప్రస్తుతించినారు. భక్తి ద్వారా పరమాత్మను పొందిన తరువాత, స్వామిని సేవించే భాగ్యమే (సేవా) కర్మ యోగము. సేవ భక్తికి నిరూపణము. ప్రాప్తి తరువాత, రుక్మిణి, పరమాత్మయొక్క పాదసేవను చేసినది.

శబరి, తిన్నడు మొదలగు భక్తులు జ్ఞానము లేకపోయినా భక్తి ద్వారా పరమాత్మను పొందినారు. వారికి పూర్వ జన్మలలో యీ జ్ఞానయోగము లభ్యమైనదని అర్థము. కావున భక్తి యున్నచో జ్ఞానమున్నట్లే. జ్ఞానమున్నచోట భక్తి జనింపతప్పదు కావున భక్తి ఉన్నట్లే. జ్ఞాన పరాకాష్ఠయగు శంకరులను, భక్తి పరాకాష్ఠయగు మీరను పరమాత్మ సశరీరంగా ఐక్యము చేసుకున్నారని ప్రసిద్ధి.

"యాన: ప్రీతిర్విరూపాక్ష" అను శ్లోకము లౌకిక విషయములందున్న ప్రేమయే భగవంతునియందున్న భక్తి యనబడునని చెప్పుచున్నది. ఈ భక్తియే పరాకాష్ఠకు చేరినచో పరాభక్తియనబడును. ఈ స్థితిలో స్వామిపై పరిపూర్ణ ప్రేమయుండి, ఎట్టి విమర్శయు

తర్కము స్వామియందు సహించజాలని విపరీత వ్యామోహము ఏర్పడును. ఈ దశలో స్వామి ఆగ్రహముకూడ మహాప్రసాదముగా భావించు పరిస్థితి ఇది. ఇదే నవవిధ భక్తులలోని చివరిదియగు ఆత్మనివేదనము. మనోవాక్కాయములే ఆత్మ యనబడును. ఇదే త్రికరణార్పణము. ప్రతి వ్యక్తితోను ప్రతి వస్తువుతోనుగల బంధములన్నియు తెగిన పూర్ణముక్తి ఇదే. స్వామి బంధము ఒక్కటే మిగిలిన కైవల్యమిదే. ఇదే భక్తి యొక్క దశావస్థలలోని "ఉన్మాదము" అనగా బ్రహ్మపిచ్చి. ఈ ఉన్మాదములో స్వామి తప్ప, లౌకిక వస్తువుగానీ, లౌకిక వ్యక్తి గానీ, ధర్మాధర్మ విచికిత్సగానీ, నరకాది భయములుకానీ ఉండవు. ఇదే అవధూతావస్థ. ఇది గోపికలకు కలిగెను.

జ్ఞానయోగమునకు సద్గ్రంధములు సత్సంగములు ఎట్లు సాధనములో, భక్తి యోగమునకు భజన పాటలు అట్టి సాధనములు. భక్తి సూత్రకర్తయగు నారదుడు వీటిని సదా కీర్తించుటచేత దేవాసురులకును పూజ్యుడయ్యెను. అసురులు అనగా దుష్టులు సైతము వీటి వలన ప్రభావితులగుదురని అర్థము. నారదుడు భక్తి అనిర్వచనీయమన్నాడు.
" జారవచ్చ" "యథావ్రజగోపికానాం" అను సూత్రములలో జారుని యొక్క లోలత్వము (నిష్ఠ) తో సమానమైనది భక్తియని, భక్తులకు ఉదాహరణముగా గోపికలను పేర్కొన్నాడు. " తన్మయాహితే" అను సూత్రములో భక్తులలో భగవంతుడు ఆవేశించి కైవల్యభావమున అనగా తానే వారు, వారే తాను అనునట్లు ఉండునని చెప్పినాడు.

సంసార బంధములను 6 కొండలను దాటి, కేవల భగవద్బంధమనే ఏడవ కొండనెక్కి, అచటనున్న భక్తియను కోనేరు గంగలో ఒక్కసారియైన మునక వేయని జీవుని జీవితము వ్యర్థము. "ఒకసారి మునకేతునా - నా ప్రాణనాథా" అనే భజనతో భక్తి గంగలో ఒక్కసారి అయినా మునగండి.

దత్త స్వామి.
(జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి)

## 1.శ్రీ దత్తన్నా - గురు దత్తన్నా - ప్రభు దత్తన్నా - నా దత్తన్నా (పల్లవి)

సృష్టిస్థితిలయ - కారకులుండగ - త్రిమూర్తులొకటే - బ్రహ్మమెట్లగును ।
అని తపముచేయు - అత్రి మహర్షికి - త్రిమూర్తి ముఖముల - కనిపించినావు.॥

సృష్టి, స్థితి, లయ - కారణమొకటే - వేదము చెప్పిన - పరమబ్రహ్మము ।
త్రిమూర్తి తత్త్వము - దత్తాత్రేయమె - పరబ్రహ్మమన - వేదసిద్ధమిది. ॥

వేషాలు వేరు-నామాలు వేరు - పరబ్రహ్మమను - వ్యక్తి ఒక్కడగు ।
నానాపాత్రల - ధరించునటుడవు - రమించువాడవు - నీవేనన్నా ॥

బ్రహ్మన్న నీవె - హరియన్న నీవె - రుద్రన్న నీవె - భైరవన్నవును ।
రామన్న నీవె - కృష్ణన్న నీవె - గణపన్న నీవె - వీరన్న నీవె ॥

వెంకన్న నీవె - మల్లన్న నీవె - నరసన్న నీవె - అయ్యప్పన్నవు ।
హనుమన్న నీవె - గరుడన్న నీవె - శేషన్న నీవె - సుబ్బన్న నీవె ॥

వాణమ్మ నీవె - లక్ష్మమ్మ నీవె - గౌరమ్మ నీవె - దుర్గమ్మ నీవె ।
అనఘమ్మ నీవె - లలితమ్మ నీవె - భ్రమరమ్మ నీవె - పద్మమ్మ నీవె ॥

రుక్కమ్మ నీవె - సత్యమ్మ నీవె - రాధమ్మ నీవె - సీతమ్మ నీవె ।
అరుంధతమ్మవు - అనసూయమ్మవు - కాళెమ్మ నీవె - సువర్చలమ్మవు ॥

సర్వదేవతలు - సర్వగ్రహములు - సర్వావతార - సర్వసిద్ధులును. ।
నీ రూపములగు - నీ వేషములే - నీ గుణములైన - నీ భావములే ॥

ఏ దేవరూప - మైనను వేషమె - వేషధారియగు - దత్తుడొక్కడే ।
ఏ వేషమైన - మాలలు వేసిన - వేషధారికే - ప్రీతిని చేయును. ॥

నదీనదములెటు - కడలిని చేరునొ - నానా దేవత - భజన లన్నియును ।
నిన్నే చేరగ - ఆనందింతువు - ప్రత్యుత్తరమును - ఇత్తువు నీవే. ॥

సకలచరాచర - జగత్తు భార్యయె - సర్వజీవులును - స్త్రీ రూపములే ।
పురుషుడవీవే - వేదము పల్కును - సర్వ భర్తవై - ఆడుచున్నావు.॥



## 2. శ్రీ దత్త గణపతి భజన.

1. శ్రీ దత్తగణపతిం భజే - ఉన్మత్త నటన తాండవమ్ ।
మత్తేభవదన భాసురం - చిత్తాబ్జ బోధ భాస్కరమ్ ॥

2. ఆయత్త యోగ రాజితం - విత్తేశ నిత్యపూజితమ్ ।
ఉత్తానపాణి ముద్రితం - శ్రీకృత్తి వాసస స్సుతమ్ ॥

3. కైలాస దృషది నర్తనం - భక్తాంతరంగ వర్తనమ్ ।
పాపౌఘ పాశకర్తనం - శ్రీ పార్వతీసుతం భజే ॥

4. లంబోదరాంగ తాండవం - ముద్రాకరాబ్జ పండితమ్ ।
సర్వాంగ నాగ మండనం - వందే వినాయకం పతిమ్ ॥

5. ధింధిమ్మి తకిట మర్దలం - భంభం నినాద శంఖకమ్ ।
ఆనంద నృత్య తత్పరం - ధ్యాయామి ప్రమధనాయకమ్ ॥

6. ఆమోదకర మోదకం - వేదాంతమతి మాదకమ్ ।
దుష్కర్మ ఫల సాదకం - విఘ్నేశ్వరం గురుం భజే ॥

7. సృష్టి స్థితి లయ కారణం - మూషాఖ్య దైత్య మారణమ్ ।
సంసార జలధి తారణం - స్వామి ప్రభు నరవారణమ్ ॥

8. పంచాస్య మాది దైవతం - దేవర్షిభి స్సమర్చితమ్ ।
ఆలోక గళిత సంచితం - విఘ్నాధి నాధ మాశ్రయే ॥

9. లోకైక పరమ వైభవం - లోకేశ్వరాది సంభవమ్ ।
ఆలోక పరిహృతోద్భవమ్ - ఆలోకయే పరంభవమ్ ॥

10. శ్రీకృష్ణ కవి నివేదితైః - శ్లోకాఖ్య మోదకై రిమైః ।
ఆనంద గణపతిం పతిం - ఆరాధయంతు సాధకాః ॥



## 3. శ్రీ వాణీ కీర్తన.

భజరే వీణా పాణిం - వాణీమలికుల వేణీమ్ ।
ఏణీక్షణ సుమ బాణాం - శోణాధర కర కోణామ్ ॥ (పల్లవి)

1. కమలాసన ఘన కామాం - విధిరామా మభి రామామ్ ।
శమదమ సుగుణ స్తోమాం - ఘుమ ఘుమ సౌరభ భామామ్ ॥

2. శరదమలా మజ లోలాం - సత్కవికుల నిజ బాలామ్ ।
గలకలిత కమల మాలాం - సువిలసిత తిలక ఫాలామ్ ॥

3. హంసయాన చల దంసాం - హంస వాహనోత్తంసామ్ ।
హంసీంద్యుతిజిత హంసాం - హంసక కలవిక హింసామ్ ॥

4. గద్యపద్య రసవిద్యాం - మద్య హృద్య మధు వాద్యామ్ ।
ఆద్యాముద్యత్సద్యో - విద్యుద్ద్యుతి మనవద్యామ్ ॥

5. క్వణిత కచ్ఛపీం హస్తే - న్యస్త సుపుస్తక మాలామ్ ।
ప్రశస్త మస్తాభ్యస్తాం - స్తుతిభిస్తతా మనస్తామ్ ॥

6. సంగీత మంగళాంగీం - శృంగార శృంగరంగామ్ ।
భృంగాలక నవభంగీం - బ్రహ్మానంగ రసగంగామ్ ॥

7. ఇందిందిర చందనరుచి - కుందేందు మందహాసామ్ ।
ఆనంద మరందాబ్ధిం - ఇందిరాస్నుషాం వందే ॥



బ్రహ్మదత్తులను చూడండీ...

(దత్తస్వామి)

బ్రహ్మదత్త కీర్తనలు.

## బ్రహ్మగాయత్రి (స్వామి వాణి).

గాయత్రి అనగా గానాత్మకమైనది. మంత్రము అనగా మననమునకు అప్రయత్నముగా ఆకర్షించి పదే పదే ఉచ్చరింపచేయునది. "గాయత్రీ ఛన్దః" అన్నాము. అనగా గాయత్రి అను పేరు ఛందస్సు పేరు. ఉత్పలమాల, చంపకమాలయను ఛందోనామములవంటిదే. ఈ ఛందస్సులో పాడబడిన దేవత ఎవరు? "సవితా దేవతా" అన్నాము. సవితయే దేవత. సవిత అనగా చరాచర జగత్తును ప్రసవించు (సృష్టించు) వాడని అర్థము. అనగా బ్రహ్మదేవుడని అర్థము. గాయత్రి, సావిత్రి, సరస్వతి అను మూడు సంధ్యాకాల దేవతలే బ్రహ్మదేవుని భార్యలని బ్రహ్మ పురాణము. బ్రహ్మగాయత్రి అనగా- దేవతయగు బ్రహ్మదేవుడు గాయత్రి ఛందస్సులో గానము చేయబడిన వాడని అర్థము. చంపకమాల ఛందస్సులో కృష్ణుడు కీర్తింప బడినచో ఆ పద్యార్థము కృష్ణుడా? లేక చంపకమాలయను దేవతయా? అట్లే గాయత్రి ఛందస్సులో కీర్తింపబడిన బ్రహ్మదత్తుడే దేవతకాని, గాయత్రి యను దేవత కాదు. దేవతను విస్మరించిన మంత్రము వ్యర్థము కావున బ్రహ్మతేజస్సు అంతరించినది. మనస్సు-బుద్ధి-వాక్కులకు, పూజలకు బ్రహ్మము అందదు. అనగా పూజ లేనిది అని కాదు. జగత్తు యొక్క సృష్టి, స్థితి, లయములను చేయు దత్తుడే బ్రహ్మము. ఆదత్త బ్రహ్మమే త్రిమూర్తి వేషములలోనున్నది.

పరబ్రహ్మపరమై, గానాత్మకమై, మనస్సును ఎట్టి ప్రయత్నము లేక ఆకర్షించి పదే పదే ఉచ్చరింపచేయునది ఏదియైనను గాయత్రీ మంత్రమేనని శ్రీదత్త మతము.



## 4. భజ భజ దత్తం - భజ భజ దత్తమ్ ।
## భజ భజ దత్తం - భజ భజ దత్తమ్ ॥

1. తత్సవితుస్త ద్దేవతాయాః - వరేణ్య భర్గో ధీమహీహ।
ప్రచోదయేద్వై ధియో యో నః-తంబ్రహ్మాణం జ్ఞానసూర్యమ్॥

(దేవుడైన ఆ సవితయొక్క శ్రేష్ఠమైన ఆ తేజస్సును ధ్యానించు చున్నాము. ఏ దేవుడు మా బుద్ధులను ప్రేరేపించునో, అట్టి జ్ఞాన సూర్యుడైన ఆ బ్రహ్మదేవుడగు దత్తుని భజించుము).

2. ప్రాణిప్రసవా ద్యః ప్రసిద్ధః - సవితే త్యస్య బ్రహ్మతేజః ।
శిష్యధియశ్చ ప్రేరయేన్నః - తంగాయత్రీ మన్త్రసారమ్.॥

(ప్రాణులను ప్రసవించుట అనగా సృష్టించుటచేత ఏ దేవుడు సవితయని ప్రసిద్ధుడయ్యెనో, ఏ దేవుని బ్రహ్మతేజస్సు మా శిష్య బుద్ధులను ప్రేరేపించుచున్నదో అట్టి గాయత్రీ మంత్రసారమైన దత్తుని భజింపుము).

3. గాయత్రీయం ఛన్దఏవ - సవితాదేవః స్మర్యతేచ ।
శిష్యాన్ధకార ముకుళితాబ్జ - ధీవికాసదం గురువరేణ్యమ్.॥

(గాయత్రి అనగా ఛందస్సు పేరే గదా! ఆ మంత్రదేవత సవితయని ముందే చెప్పబడినది గదా. శిష్యులయొక్క అజ్ఞానాంధ కారముచేత ముకుళించిన బుద్ధి పద్మములకు వికాసమునిచ్చు గురువరేణ్యుడగు దత్తుని భజింపుము).

4. కర్తాభర్తా హ్యేషహర్తా - సర్వస్యాస్య శ్రూయతేహి ।
త్రిమూర్తిరూపం బ్రహ్మైకం - బ్రహ్మాకారం బ్రహ్మవాచమ్.॥

(ఈ జగత్తును సృష్టించువాడే పాలించి దీనిని హరించు వాడని శ్రుతి "యతోవా" అని చెప్పుచున్నది గదా. ఒకే పరబ్రహ్మము త్రిమూర్తి స్వరూపముతోనున్నది అనియే ఈ శ్రుతికి అర్థము. బ్రహ్మదేవుని ఆకారముననున్న వేదములను చెప్పు బ్రహ్మదత్తుడగు ఆ సవితను భజింపుము).

5. త్రిపదం ఛన్దః త్రిస్వరోక్తం – త్రికాల వన్ద్యం త్రిగుణ సూత్రమ్ ।
త్రివాహినీనాం సఙ్గమం వా – త్రిమూర్తి తత్త్వం యం వ్యనక్తి ॥

(త్రిపాదములతోనున్నది గాయత్రీ ఛందస్సు. అది ఉదాత్త అనుదాత్తస్వరితము లను త్రిస్వరములతోనున్నది. త్రిగుణములతో (మూడు పోగులు) నున్నది యజ్ఞోపవీతము. త్రివాహినుల సంగమమైన ప్రయాగవంటి పవిత్రమైన త్రికాల సంధ్యలయందు వందనీయమైన ఏ త్రిమూర్తి తత్త్వమును ఈ గాయత్రీ మంత్రము స్ఫురింపచేయునో అట్టి దత్తుని భజింపుము).

6. ఓఙ్కారశ్చ త్రివిధవర్ణః – త్రిస్రోవ్యాహృత యోఽ పి యంహి।
సంబోధయన్తి సర్వమన్త్రో – యమేవ వక్తి త్రిగుణమేకమ్.॥

(అకార, ఉకార, మకారములతోనున్న త్రివర్ణాత్మకమగు ఓంకారము, భూః భువః సువః అను మూడు వ్యాహృతులును, ఏ దేవునే సూచించునో, సర్వగాయత్రీ మంత్రము, సత్త్వ-రజః-తమః గుణములను కలిగిన ఏ ఒకే దేవుని చెప్పుచున్నదో అట్టి దత్తుని భజింపుము).

7. చత్వారోయం వేదశునకాః – గౌరనుసరతిచ వేదధర్మః ।
వీణాశ్రవణం వాణీపతిం – షోడశవర్షం బ్రహ్మదేవమ్.॥

(నాల్గు వేదములు కుక్కలుగను, వేదధర్మమే గోవుగ వెంట నడుచు చుండగ వీణాశ్రవణమును చేయువాడును, వాణీపతియు, పదునారు సంవత్సరముల ప్రాయము కలవాడును బ్రహ్మదేవుడగు దత్తుని భజింపుము).

8. జగదారంభం హంసవాహం – తేజోవదనం మన్త్రమూలమ్ ।
గాయత్రీశం సామగానం – విద్యానిలయం వేదపాఠమ్ ॥

(జగత్తును సృష్టించుటకు ఆరంభించుచున్నవాడును, హంస వాహనుడును, తేజస్సుతోనున్న ముఖము గలవాడును, మంత్రములకు మూలమును, గాయత్రికి అధీశ్వరుడును, సామగానము చేయుచున్నవాడును, విద్యలకు నిలయుడును, వేదపాఠము చేయుచున్నవాడునగు దత్తుని భజింపుము).

9. యజ్ఞాచరణం హోమనిష్ఠం - కమణ్డలుధరం దర్భపాణిమ్ ।
అగ్నిజ్వాలా భాసమానం - ప్రాతస్సన్ధ్యా బాలభానుమ్ ॥

(యజ్ఞములను చేయుచున్నవాడును, హోమములందు నిష్ఠతోనున్నవాడును, కమండలమును ధరించి దర్భలను చేతపట్టిన వాడును, అగ్నిజ్వాలవలె ప్రకాశించు చున్నవాడును, ప్రాతస్సంధ్యాకాల మున వెలుగు బాలభానుడివలె ఎర్రగా భాసించు చున్న దత్తుని భజింపుము).

10. చన్దన తిలకే కుఙ్కుమాఙ్కం - బ్రహ్మతేజసా దీప్యమానమ్ ।
త్రిజగన్మోహన సున్దరాఙ్గం - కాషాయధరం పణ్డితేశమ్ ॥

(ముఖమున చందన బింబ తిలకము, మధ్య కుంకుమ తిలకమును ధరించిన వాడును, బ్రహ్మతేజస్సుతో వెలుగుచున్న వాడును, త్రిలోకములను మోహింపచేయు సుందరాంగుడును, కాషాయ వస్త్రధారియు, పండితసార్వభౌముడునగు దత్తుని భజించుము).

11. అత్రేః పుత్రం బ్రహ్మదత్తం - అనసూయాంబా ప్రేమరాశిమ్ ।
అజిన మేఖలం బ్రహ్మదణ్డం - యజ్ఞోపవీత మక్షమాలమ్ ॥

(అత్రిపుత్రుడగు బ్రహ్మదత్తుడును, అనసూయాంబయొక్క ప్రేమరాశియును, కృష్ణచర్మమును మేఖలగా కలవాడును, బ్రహ్మదండమును యజ్ఞోపవితమును, జపమాలను ధరించినట్టి దత్తుని భజింపుము).

12. స్వతనోరుద్య త్కమల గన్ధైః – త్రిభువనాని హ్లాదయన్తమ్ ।
బ్రహ్మముహూర్తే సాధాకనాం – ప్రచోదయేత్తా యో ధియో నః ॥

(తన తనువునుండి ప్రసరించు పద్మగంధములచేత త్రిభువనములను ఆహ్లాదపరచువాడును, బ్రహ్మముహూర్తమున సాధకులగు మాయొక్క బుద్ధులను ఏ దేవుడు ప్రేరేపించునో అట్టి దత్తుని భజింపుము).

13. సృష్టిక్రమ వద పురుషసూక్తం – త్రిస్వరబద్ధం పావనార్థమ్ ।
ఋషిభిః పఠితం బ్రహ్మకాలే – శ్రుత్వాశ్రుత్వా ప్రీయమాణమ్॥

(జగత్తుయొక్క సృష్టిక్రమమును వివరించునదియు, మూడు స్వరములతో నున్నదియును, పవిత్రమైన అర్థము కలదియగు, పురుష సూక్తమును తనివితీర విని విని సంతోషించుచున్న దత్తుని భజింపుము).

14. త్రిమతాచార్యైః పఠ్యమానాన్ – తత్తన్మతమయ భాష్యవాదాన్।
శ్రుత్వా సిద్ధాన్తార్థ మన్త్యం – సమన్వయమతం వాచయన్తమ్॥

(త్రిమతాచార్యులగు శంకర–రామానుజ–మధ్వులు తమతమ మతాను సారములగు తమ తమ భాష్యవాదములను వినిపించు చుండగా వినుచు చివరకు త్రిమత సమన్వయమగు మతమును తన చరమ సిద్ధాంతముగా పలుకుచున్న దత్తుని భజింపుము).

15. వేదాన్తానా మన్తి మార్థం – వేదాన్తార్థం బోధయన్తమ్ ।
ఋషిభిః పరితో భాషమాణం – శాస్త్రార్థేషు వ్యఙ్గ్యే తేషు ॥

(ఉపనిషత్తులుయొక్క అంతిమసారమైన వాడును, ఉపనిషత్తుల అర్థమును బోధించుచున్నవాడును, నిగూఢమైన వ్యంగ్యములగు శాస్త్ర విషయములను చుట్టు చేరిన ఋషులు అడుగుచుండగ చెప్పుచున్న వాడును అగు దత్తుని భజింపుము).

16. ఆయుధవర్జిత పాణిపద్మం - వాచైవారిం మారయన్తమ్।
కర్మఫలాని లలాటపత్రే - లిఖన్త మాయు ర్దాయ దానమ్॥

(తన కరకమలమున ఎట్టి ఆయుధములేనివాడును, వాక్కు చేతనే శత్రువులను చంపగలవాడును, లలాట పత్రమునందు కర్మఫలములను లిఖించువాడును, ఆయుర్దాయమును ప్రసాదించువాడును అగు దత్తుని భజింపుము).

17. ఆచార్యేన్ద్రం వాక్ప్రచారం - భువిసంచారం నిర్విచారమ్ ।
ఖలాభిచారం సదాచారం - సురపరిచారం చిత్తచోరమ్॥

(ఆచార్యేంద్రుడును, వాక్కుతో జ్ఞానప్రచారమును చేయుచున్న వాడును, భూమినంతయును సంచరించుచున్నవాడును, విచార రహితుడును, దుష్టులను సంహరించువాడును, వైదిక సదాచార వంతుడును, దేవతలే పరిచారకులుగ కలవాడును, చిత్తచోరుడును అగు దత్తుని భజింపుము).

18. పద్మ సంభవం పద్మపీఠం - పద్మ సుగన్ధం పద్మవర్ణమ్ ।
పద్మాపుత్రం పద్మ నేత్రం - పద్మ సుపాణిం పద్మ పాదమ్॥

(కమల సంభవుడును, కమలాసనుడును, కమల సుగంధములను వెదజల్లువాడును, కమలకాంతిగలవాడును, కమలయొక్క పుత్రుడును, కమలనేత్రుడును, కమలపాణియును, కమలచరణుడునగు దత్తుని భజింపుము).

19. వీణాపాణిః యస్య శిష్యా - వాణీగాయతి జ్ఞానదేవీ ।
తం వాగీశం సామవాచా - చర శోణాధర మన్త్రపాఠమ్॥

( ఏ దేవుని యొక్క శిష్యురాలును, వీణాపాణియును, జ్ఞాన దేవియునగు వాణీదేవత కదలుచున్న ఎర్రని పెదవులతో మంత్రము లను పఠించుచున్న ఏ వాగీశ్వరుని సామగానములతో స్తుతించు చున్నదో, అట్టి దత్తుని భజింపుము).

20. యత్సఙ్కల్పః కేవలం హి - సర్వం విశ్వం రచితమేవమ్ ।
·ఆద్యం దేవం ప్రథమ మూర్తిం ఆరాధనీయ మజమనాదిమ్॥

( ఏ దేవునియొక్క కేవల సంకల్పమే ఈ రచితమైన సర్వ ప్రపంచమో, అట్టి ఆదిదేవుని ప్రథమ రూపమును, ఆరాధనీయుడును, అజుడును, అనాదియునగు దత్తుని భజింపుము).

21. లలాటరేఖాం కర్మబద్ధాం - పరిమార్ష్టుం యః కేవలోహి ।
సర్వసమర్థో లేఖకోఽయం - ధాతారంతం మూల మూలమ్ ॥

(కర్మబద్ధమైన లలాట రేఖలను తుడిచివేయుటకు వ్రాసిన వాడగు ఏ దేవుడు ఒక్కడే సర్వ సమర్థుడో అట్టి ధాతయు, మూలమునకే మూలమైనవాడగు దత్తుని భజింపుము).

22. చతురామ్నాయాం శ్రుతురవాచా - చతురాస్యాబ్జై రుద్గిరన్తమ్ ।
కవిం కవీనా మాదికావ్యం - సర్వజగదిదం విరచయన్తమ్ ॥

(ఏ దేవుడు తన నాలుగు ముఖ కమలముల ద్వారా నాలుగు వేదములను చతురవాక్కులతో రచించెనో, కవులకే కవియును, ఆది కావ్యమైన ఈ సర్వజగత్తును రచించినవాడగు దత్తుని భజింపుము).

23. పరమ బ్రహ్మ బ్రహ్మ శబ్దో - యస్మిన్నేవ ప్రకృతి హేతౌ ।
పూజాతీతం పరమపూజ్యం - దివసారంభే పూజనీయమ్ ॥

(ఈ సృష్టికి ముందున్న సృష్టి కారకుడగు పరబ్రహ్మమైన ఏ దేవునియందే బ్రహ్మ శబ్దము వాడబడినదో ఏ దేవుడు వాఙ్మనోబుద్ధ్యతీతుడగుట వలన పూజలకు అందడో (బ్రహ్మపూజ లేకపోవుటకు ఇదే కారణము). నిజముగా ఉదయ పూజకు అర్హుడగు దత్తుని భజింపుము).

24. గాయత్ర్యాద్యా యస్యభార్యాః - త్రిశక్తయస్తా స్త్రి ముఖ పద్మమ్।
దేవపితౄణాం పితరమేవ - పితామహాఖ్యం బ్రహ్మరూపమ్॥

(గాయత్రీ, సావిత్రీ, సరస్వతియను పేర్లతో త్రికాల సంధ్యాశక్తులే ఏ దేవుని భార్యలో, మూడు ముఖపద్మములతోనున్న వాడును, ఏ దేవుడినైననూ తండ్రియని పిలిచినచో ఆ తండ్రికే తండ్రియై పితా మహుడని ప్రసిద్ధుడైన దేవదేవుడగు బ్రహ్మరూపుడగు దత్తుని భజింపుము).

25. శ్లో॥ శ్రీదత్తబ్రహ్మ గాయత్రీం - యో గాయే ద్బ్రహ్మకాలికీమ్ ।
స బ్రహ్మతేజసా దీప్తో - జ్ఞానీ బ్రహ్మత్వ మశ్నుతే ॥

(ఈ శ్రీదత్తబ్రహ్మగాయత్రిని ఎవరు ప్రాతః కాలమున బ్రాహ్మీ ముహూర్తములో గానము చేయుదురో, అట్టి జీవుడు బ్రహ్మ తేజస్సుతో ప్రకాశించుచూ జ్ఞానియై బ్రహ్మత్వమును పొందును).

26. శ్లో॥ శతాయుర్దాయ మాప్నోతి - సర్వవిద్యాః ప్రపద్యతే ।
సత్పుత్రం లభతే హోమా - దైశ్వర్యం బ్రహ్మ వీక్షితః ॥

(ఈ గాయత్రీ గానముచేత శతాయుర్దాయము లభించును. సర్వ విద్యలు లభించును. సత్పుత్రుడు కలుగును. ఈ గాయత్రితో హోమము చేసినచో ఐశ్వర్యము లభించును. బ్రహ్మదేవుని కృపాకటాక్షము వానిపై సదా ప్రసరించును).



ఓ కృష్ణ దత్తుడా మేలుకో మేలుకో...

(దత్తస్వామి)

## 5. బ్రహ్మదత్తులను చూడండీ – కొలువైయున్నారిపుడండీ. (పల్లవి)

1. ఆ దేవ సవిత గొప్ప తేజమును ।ధ్యానింతుమెవరు మాదగు బుద్ధుల।
ప్రేరేపించగ సమర్థులగుదురొ । ఆ బ్రహ్మయైన జ్ఞాన సూర్యులగు.॥

2. ప్రాణి ప్రసవము చేయు సవితయును। సృష్టికర్తయగు బ్రహ్మతేజమే ।
శిష్య బుద్ధులను ప్రేరేపించును । ఆ గాయత్రీ మంత్రసారమగు.॥

3. గాయత్రియనగ ఛందోనామము।సవితయె దేవుడు చెప్పుచుంటిమట ।
శిష్యాంధకార ముకుళితాబ్జ । ధీవికాసదులు గురువరేణ్యులగు ॥

4. కర్తయుభర్తయు హర్తయు వారే । సర్వ జగత్తుకు శ్రుతివాక్యమదే ।
త్రిమూర్తిరూపులు ఏకమెబ్రహ్మము। బ్రహ్మాకారులు బ్రహ్మవాక్కులగు ॥

5 త్రిపాది ఛందము త్రిస్వరమంత్రము। త్రికాలవంద్యులు త్రిగుణసూత్రమది ।
గంగాయమునా సరస్వతీ సమ। త్రిమూర్తిసంగమ ముద్దేశించును.॥

6. ఓంకారంబది త్రివర్ణమిళితము। త్రివ్యాహృతులును సంబోధించును ।
సర్వమంత్రమును త్రిగుణములేగద। త్రిమూర్తులనుగుణి వ్యక్తి ఒక్కరగు ॥

7. నాల్గు వేదములు శునకములగుచును। వేదధర్మమే గోవుగ నడవగ ।
వీణాశ్రవణులు వాణీ రమణులు। షోడశ వర్షులు బ్రహ్మదేవులగు ॥

8. జగదారంభులు హంసవాహనులు। తేజోవదనులు మంత్రమూలమును ।
గాయత్రీశులు సామగాయకులు। విద్యా నిలయులు వేదపాఠులగు ॥

9. యజ్ఞాచరణులు హోమనిష్ఠితులు। కమండలుకుశలు జపమాల బట్టి ।
ప్రాతస్సంధ్యా బాలభానులును । అగ్నిజ్వాలగ భాసించుచుండు ॥

10. చందనతిలకము కుంకుమాంకితము। బ్రహ్మతేజస్సు దీపించుచుండ ।
త్రిజగన్మోహన సుందరాకృతులు। కాషాయధారి పండితేశ్వరులు ॥

11. అత్రిపుత్రులును బ్రహ్మదత్తులును। అనసూయాంబా ప్రేమరాశులును ।
అజినమేఖలురు బ్రహ్మదండులును । యజ్ఞోపవీత మక్షమాలగల॥

12. తన తనువునగల కమలగంధముల । త్రిభువనములు ఆహ్లాదమునొందగ ।
బ్రహ్మముహూర్తము నందు సాధకుల। మమ్ముల బుద్ధుల ప్రేరేపించెడి ॥

13. త్రిస్వరబద్ధము పావనార్థమగు । సృష్టినిజెప్పెడి పురుష సూక్తమును ।
ఋషులు పఠించగ బ్రహ్మకాలమున । విని విని యెంతో ప్రీతిని పొందెడి ॥

14. త్రిమతాచార్యులు పఠించుచుండగ । తమతమ మతముల భాష్య వాదముల ।
అవి విని చివరకు సిద్ధాంతమును । సమన్వయ మతము నొప్పుగచెప్పెడి ॥

15. వేదాంతములకు అంతిమార్థమై । వేదాంతార్థము బోధించునెపుడు ।
శాస్త్రరహస్యము లందున నడిగెడి । ఋషులకు చెప్పుచు వారి మధ్యగల ॥

16. ఆయుధవర్జిత పాణిపద్మములును । వాగాయుధమున శత్రుమారకులు ।
కర్మఫలంబుల నుదుటి పత్రమున । లిఖించునాయుర్దాయ దాతలగు ॥

17. ఆచార్యేంద్రులు వాక్ప్రచారకులు । భువి సంచారులు నిర్విచారులును ।
ఖలాభిచారులు సదాచారులును । సురపరిచారులు చిత్తచోరులగు ॥

18. పద్మసంభవులు పద్మాసనులును । పద్మసుగంధులు పద్మవర్ణులును ।
పద్మాపుత్రులు పద్మనేత్రులును । పద్మసుపాణులు పద్మపాదులగు ॥

19. వీణాపాణియు శిష్యురాలగుచు । వాణిపాడునట జ్ఞానదేవతయె ।
ఆ వాగీశుని సామగీతముల । శోణాధరచర మంత్రపారులగు ॥

20. ఒక సంకల్పమె ఎవరు చేయగా । సర్వము విశ్వము రచిత మీ విధిగ ।
ఆద్యదేవులును ప్రథమమూర్తియగు । ఆరాధనీయు లజులనాదియగు ॥

21. నుదుటివ్రాతలను తుడిచివేయగా । వ్రాసినవారే సర్వసమర్థులు ।
విధాతయనగా కర్మఫలములను । విధించువారలు మూలమూలమగు ॥

22. చతురవాక్కులగు చతుర్వేదముల । చతురాననములు చెప్పుచునుండగ ।
ఆదికావ్యమగు సర్వజగత్తును । రచించువారలు కవులకు కవులగు ॥

23. పరబ్రహ్మమను బ్రహ్మశబ్దమది । ఏ ఒక్కరికే పేరుగ గలదో ।
బుద్ధికి చిక్కరు పూజలకందరు । దినారంభమున పరమపూజ్యులగు ॥

24. గాయత్రి మొదలు ముగ్గురు భార్యలు । త్రిశక్తులుండగ త్రిముఖపద్ములై ।
దేవులు తండ్రులు వారికె తండ్రియు । పితామహులనగ బ్రహ్మరూపులగు ॥

25. సత్యలోకమున పద్మపీఠమున । బ్రహ్మసదస్సున అధ్యక్షులగుచు ।
సరస్వతీ సతి నారదసుతుడును । తమతమ వీణల మీటుచునుండగ ॥

26. బ్రహ్మర్షులచట శాస్త్రవాదముల । చర్చల సేయగ నాకర్ణించుచు ।
చివరకు నిజమత సిద్ధాంతములను । సమన్వయములను ప్రతిపాదించెడి ॥

27. బ్రహ్మముహూర్తము సంధ్యాసమయము । బాలభానురుచి కుంకుమరాశుల ।
పాదపద్మముల నర్చన సేయగ । పద్మాసనమున ఆసీనులైన ॥

28. వేదపురుషులట నలుగురు తనయులు। జటామండలము లొప్పుచునుండగ।
మధురకంఠముల శ్రవణరమ్యముల । త్రిస్వరపావన మంత్రముల చెప్ప ॥

29. శరదంభోధర శరీర కాంతులు । జ్ఞానతేజములు ప్రసరించుచుండ ।
వాణీదేవత సామగానముల । కచ్ఛపివీణను వాయించుచుండ ॥

30. సిద్ధాంతార్థము నటనటపలుకగ । ఆహో! యని ముని ఘోషలు చెలగగ ।
తన్మయుడై తన తండ్రిని పొగడుచు । వీణాకలముల దేవర్షి పాడ ॥

31. బ్రహ్మ దత్తులను ఈ గాయత్రిని । బ్రహ్మకాలమున గానము చేసిన ।
బ్రహ్మ తేజమున ఉద్దీప్తులగుచు । బ్రహ్మజ్ఞానులు బ్రహ్మమె అగుదురు ॥

32. శతవర్షంబులు ఆయుర్దాయము । సర్వవిద్యలును సంప్రాప్తించును ।
హోమము చేసిన మహదైశ్వర్యము । సత్పుత్రసిద్ధి బ్రహ్మదృష్టి పడు.॥

---------



## 6. శ్రీ మహాలక్ష్మి స్తుతి

(భృగుమహర్షి నారాయణుని హృదయంపై పాదఘాతము చేయుటతో కోపగించిన, దు:ఖితురాలైన శ్రీమహాలక్ష్మి వైకుంఠం వీడి భూలోకంలోకి దిగివచ్చి కొల్హాపురం చేరుట.)

**దిగివచ్చెనదే మంగళ దేవత - వైకుంఠము విడి వసుధకు రుసరుస**
**తన తండ్రి భృగువు తన్నగ నల్లుని - ఉరమున, ఉడికిన ఉద్రేకముతో**
**(పల్లవి)**

1. చెంపల చారెడు కన్నులు నిండిన - అశ్రువులొలకగ పెద్ద ముత్తెములు ।
పద్మా పద్మా యను పద్మాక్షుడు - వెంటబడి వెనుక ఆహ్వానించిన ॥

2. ఘల్లు ఘల్లుమను కాలి అందెలును - మధురధ్వనులను పలుకుచుండగా ।
హంసయానమున దిగి దిగి వచ్చెను - మేఘ మార్గమున తారలు చెదరగ ॥

3. విడివడిన కురుల విదలింపులతో - వడి వడి నడకల వేడి వేడిగను ।
నిశ్వాసములకు వాడిపోవగా - అధర పల్లవము పన్నుల నొక్కుచు ॥

4. ముఖమున ఎర్రని తళతళకాంతుల - స్వేద బిందువులు జాలువారగా ।
బాల భాస్కరుని కిరణములొప్పగ - సంధ్య కాంతివలె శోభిల్లె పద్మ ॥

5. బంగారుగాజులెగురగ గలగల - చేతుల నూపుచు బంగారుబొమ్మ ।
ఆ పద్మ నడవ అరవిందాక్షుడు - అల్లాదె వెనుక పరుగుల నెత్తుచు ॥

6. కనక హారములు కులుకుల నడకల - గలగలలాడుచు గంతులేయగా ।
కమలా దేవత కదలి వచ్చెగా - కమలలోచనుడు కమిలి పోయెనే ॥

7. ఆగు ఆగు మని అర్థించుచున్న - అంతకంతకును వేగము హెచ్చగ ।
పద్మ నడచెనే పురుషోత్తముడదె - పరుగునవచ్చును వనమాల యెగుర ॥

8. సాత్త్విక గుణవతి శాంతరూపిణివి - ఇంత ఆగ్రహము నీకేల దేవి! ।
నీతండ్రి భృగువు నా తండ్రి సముడె - చరణ స్పర్శయు ఆశీర్వచనమె ॥

9. ఇట్లు మాధవుడు వచించుచున్నను-పద్మకు దు:ఖము పొంగుచు పొరలెను ।
భర్తమాత్రమే కాదు హరితనకు - భగవంతుండును పాద దాసిగా ॥

10. మణిపూర చక్ర మతిక్రమించిన - శ్రీ మహాలక్ష్మి తండ్రి బంధమును ।
లెక్కసేయకే పరమాత్ముడినే - సర్వాధికునిగ తలచిన ధన్యయె ॥

11. వినదాయె పద్మ వేయి చెప్పినను - పరమాత్మ పరాభవమును సహింప ।
ఓర్వగ లేకయె ఏడుపు కోపము - మిశ్రమమై మది కల్లోలమయ్యె ॥

12. అదిగోవచ్చును అరవిందాసన – అందాల రాశి ఆవేశముతో ।
అంబర వీధిని సప్త మహర్షులు – ప్రణమిల్లుచున్న అవలోకించదు ॥

13. హరిపద సంభవ ఆకాశగంగ – హరి పదముల బడి సవ్వడి పొందుచు ।
అలలతో జెప్పు ఆగుమమ్మయని – అలివేణి పద్మ ఆగదు క్షణమును ॥

14. తెల్లని గంగా జలముల నడచెడి – ఎఱ్ఱని పద్మా సతి ఖేచరులకు ।
ముత్యాలసరము మధ్యమాణిక్య – మొకటి చలించెడి రీతి జూపట్టె ॥

15. వడివడి హరిపద వేగముతనలో – నవనవ వీచికలుప్పతిలఁజేయు ।
పద్మాపదముల తాకుచు పలికెను – హరి అభ్యర్థన నందించు గంగ ॥

16. కానీ పద్మా పదముల వేగము – తాకిడితో తన అలలు వెనుదిరిగి ।
పద్మ నిశ్చయము నందించ హరికి – మధ్యదూతివలె మందాకినియగు ॥

17. భూలోక జనుల దరిద్రమంతము – చేయగ సమయము ఆసన్నమయ్యె ।
పద్మా చరణము లవనిని తగిలెను – సకల సౌభాగ్య సంపత్కరములు ॥

18. భూదేవి సవితియైనను పదముల – సవితి తాకినను ఆనందించెను ।
అష్టైశ్వర్యములవనిని పొందగ – పద్మను నమస్కరించె భక్తితో ॥

19. నడుచుచున్నదే నారాయణియదె – కొల్హాపురమున తపమును చేయగ ।
దైవావమాన తాపముతనలో – కోపకారణము అరుణ రూపమై ॥

20. మంగళ దేవత చరణమార్గమున – పూలను రాల్చెను వనములతరువులు ।
తల్లి పాదములు కందిపోవునని – ముందుగ పవనుడు ఊడ్చి వేయగా ॥

21. బంగారురంగు తామ్రాంచలమగు - హరికిష్టమైన చీరను కట్టిన ।
మంగళ దేవత పసుపు కుంకుమము - మేళవించినటు తోచుచున్నదే ॥

22. మధుసూదనసతి మానవతీమణి - ఆత్మావమాన హేతువు కాదది ।
తండ్రిపాదమును బిడ్డ ఒప్పదా - స్వామి పరాభవమోర్వలేదాయె ॥

23. ఎంతటి భక్తియొ ఆలోచింపుము - తండ్రికి తనకును మించి దైవమట ।
పరమ భాగవత భక్తాగ్రేసర - స్వామి పదసేవ నెప్పుడు విడువదు ॥

24. ఆభక్తిమెచ్చి సర్వసృష్టికే - తన సంపదకే అధిదేవతగా ।
హరియుచేసెనే ఆ సతీమణిని - హృదయ దేవతగ ధరించె పద్మను ॥

25. పద్మ పోవగా నారాయణుడదె - నళిన నేత్రముల భాష్పధారలను ।
కురియుచు పరుగిడు పద్మనామమును - ఎలుగెత్తి పిలుచు ఏడ్చుచు పెద్దగ ॥

26. తండ్రి కన్నను స్వామియె ఎక్కువ - భక్తులకన్నది దక్షయాగమున ।
నిరూపించెనే ఆ సతీదేవి - సతియన పద్మయె శివుడన హరియె ॥

27. కొల్హాపురమున పద్మాసనమున - యోగనిష్ఠలో కుర్చుండె పద్మ ।
అగ్నిగఁదోచును క్రోధ కాంతియదె - యోగాగ్ని మధ్య సతివలె పద్మయు ॥

28. అశ్రుధారలను ఆపగ లేనివి - కన్నుల మూసెను ధ్యానించు హరిని ।
పద్మను పోలిన భక్తులెవ్వరే - భువనములందున సర్వోత్తమయే ॥

29. మంగళ దేవత ! వందనమమ్మా - నారాయణి !యివె నమస్కారములు ।
స్వార్థ దరిద్రము పోగొట్టుమమ్మా - భక్తి సంపదను మాకిమ్ముతల్లీ ! ॥

----------

( నారాయణుడు వైకుంఠమును వీడి శ్రీలక్ష్మి కొరకు భూలోకానికి పరుగిడుట)



## 7. అదుగో । అల్లదుగో । వేంకట దత్తుడు । (పల్లవి)

1. తియ్య మామిడి చిగురు లేత పెదవులందు - చిందెడి సన్న నవ్వు వాడు ।
   ఉదయాన సరసులో విచ్చుచున్న - కమలాలబోలు నయనములవాడు ॥

2. నీటుగానున్న సంపెంగ సుమము - బోలు నాసంబుతో వెలుగువాడు ।
   పన్నీర పుష్పాల తళుకు లొలుకు - లేత బుగ్గల నెర్రతనము వాడు ॥

3. ఊర్ధ్వ త్రిపుండ్రంబులుజ్జ్వలముగా - భాసించుచుండు నిటలంబువాడు ।
   తప్త కాంచన దీప్తి మెరుపులొప్ప - పీతాంబరోజ్జ్వలాంచలమువాడు ॥

4. కొండ బండల మీద నర్ధరాత్రి - పద్మ కొరకై పరుగుతోడ ।
   దిగుచున్న వాడతడు పలుగురాళ్ళ - కాలి గాయముల లెక్కింపడెపుడు ॥

5. నిస్వార్థ భక్తి కై ప్రాణమైనను - తృణముగా త్యాగంబు సేయువాడు ।
   కోటి యజ్ఞములైన జపతపములు - పూజలైనను వాని కట్టలేవు ॥

---------

(నారాయణుడు తన భర్తయే గాక తనకు సాక్షాత్తు భగవంతుడనియూ, భృగువు తాడనము చేయుట అపచారమనియు, భగవంతునికి జరిగిన అపచారమును భరించలేని శ్రీలక్ష్మి కొల్హాపురం చేరగా శ్రీ వెంకట దత్తుడు ఆమెకొరకు కొల్హాపురం చేరి శ్రీలక్ష్మీ దేవిని భిక్షనర్థించుట ఆనాడు జరిగిన ప్రత్యక్ష వాగ్వాదము)

8. భవతి భిక్షాందేహి పద్మే - అని పిలచెను యతి దత్తాత్రేయుడు
(పల్లవి)

1. కొల్హాపురిని మధ్యాహ్న భిక్షకు - పద్మ ముంగిట నిలచెను దత్తుడు ।
పద్మా పద్మా అని మొత్తుకున్న - తలుపులు తెరవదు మంగళ దేవత ॥

2. పద్మాయనగా పద్మావతియే - మంగాపురికే పొమ్మని పలికె ।
పద్మాయనగా నీదేనామము -మొదట నుండియు ననెను దత్తుడు ॥

3. మొదటి నుండియు పత్నిగనున్నను - వెడలి పోతిగద నాపేరుకూడ ।
వెడలి పోయెనిది సత్యము నాథా ! - అనె గద్గదగళ పలికె శ్రీలక్ష్మి ॥

4. భిక్షుకునిటు పొమ్మనగన్యాయమె - అని వెంకటపతి పలికెను దత్తుడు ।
నీప్రేమ భిక్షువు నేను నీకేమి - దానము చేయుదు నని మహాలక్ష్మి ॥

5. సాగరతనయా ఎంత విశాలము - నీ హృదయప్రేమ సాగరమనెపతి ।
ఆకాశరాజు కూతురి హృదయము - ఆకాశమంత విశాలమనె సతి ॥

6. అర్ధరాత్రియట మధ్యాహ్నమిట - ఒక పూటనుందు సమకాలముగా ।
ఉదయాననచట సాయమునిచట - వెడలుచుంటినని వెంకటదత్తుడు ॥

7. మిగిలిన సమయము లందుననెందరొ - గోపికలుందురు నీ ప్రేమ భిక్షులు ।
నేను చూతునా పద్మ చూచునా - పద్మకు చెప్పితి నిదియనె భార్గవి ॥

8. ఈ రీతి నైన ఇరువురు కలిసిరి - సంతోషమదియే నాకనె శ్రీహరి ।
అర్ధరాత్రి యిది పద్మ చెప్పునట - నా చెల్లెలనెను నారాయణసతి ॥

9. ఇరువురు పొమ్మన్న నాకేదిదిక్కు - అని వాపోయెను మధుసూదనుడు ।
గోదయు మీరయు నాంచారియును - కులమతములైన లేవనె కమలయు ॥

10. చేసెడి దేమియు లేకింక విభుడు - వెనుదిరిగెను పాదుకల శబ్దముల ।
తటాలున తలుపు తెరిచి పద్మ చూచె - అశ్రుధారా ప్రేక్షణములతో ॥

11. ఆగెను వెనుకకు తిరిగెను దత్తుడు-నిలబడె పరుగున వచ్చెను పద్మయు ।
కౌగలించె ముఖమంతయు ముద్దాడె-మన్నించు మనుచు పదముల బడెను ॥

12. మంగళదేవత నెత్తెను కరముల - కౌగలించె హరి గృహమునకేగిరి ।
విందొనరించెను శ్రీమహాలక్ష్మి - కమలావయవములను భోజ్యముల ॥

13. కులమత రహిత జీవులందరును - గోపికలేగద అందరి వాడవు ।
నీఅందమందరి సొత్తు సొంతమె - అని నుతించెను లక్ష్మి మురారిని ॥

---

(ప్రతిదినము శ్రీ వెంకటేశ్వరుడు పవళింపు సేవ అనంతరము కొండదిగి వచ్చి పద్మావతీ దేవి వద్ద చేరటం - ఇంతలోనే తెల్లవారక ముందే సుప్రభాత సేవకు కొండ మీదికి వెళ్ళవలసి రావటం - అప్పుడు పద్మావతీ దేవి శ్రీ వెంకటేశ్వరుని ఎడబాటు సహించలేక ఎలా తపించింది అనే కీర్తన ఇది. ఇది పూజలేని భక్తి యని స్వామి చెప్పినారు.)

### 9. ఎర్రని కన్నుల పద్మాల పద్మ ।
### వెంకట రమణుని వీడ్కోలు చెప్పె (పల్లవి)

1. రాలు రక్తరుచి బాష్ప పగడముల । చెదరి చలించెడి అలకనీలముల ।
ఏడ్వగ కనబడు దంత ముత్తెముల । వణకెడి పెదవుల పల్లవ కాంతుల ॥

2. కంపించెడి కుచభర హృదయముతో । వడగాలి వేడి నిట్టూర్పులతో ।
పోవలసినదేనా ? పరమాత్మా । గోవిందా! నా గోవిందా! యనె ॥

3. ఒకసారి లేచు ఒకసారి తూలు । ఒకసారి శయ్యపై బడి పొరలును ।
అర్ధరాత్రి వరకా? వేచియుంట ! । అని విలపించును గుండెబాదుకొను ॥

4. ముందుకు వెనుకకు అడుగులు వేయుచు । వెడలుచు తడబడి కన్నీరొలుకుచు ।
పద్మా పద్మా అని రోదించెడి । గోవిందుని తానవలోకించెను ॥

5. పది అడుగులు గిరినెక్కియు నిలబడె । వెనుకకు చూచెను విలపించెను హరి ।
క్రింద పద్మ నిలబడి పైకి విసరు । బాష్ప తోరణములాకర్షింపగ ॥

6. హనుమయు గరుడుడు ప్రక్కల చేరిరి । భుజములనెత్తుక బలవంతముగా ।
కొండపైకి ఎగిరిరి బ్రహ్మర్షులు । నిరీక్షణములను చేయుచుండిరని ॥

---

(స్వామి కొండపైకి చేరిన తరువాత జరిగిన సుప్రభాత సేవ)

### 10. అదిగో తిరుపతి – అదిగో తిరుమల
### వెంకట దత్తుని మందిరమదిగో (పల్లవి).

1. సప్త మహర్షులు సంభ్రమ దృష్టులు । కరముల మానస పద్మములొప్పగ ।
వేచియుండిరట పద్మామానసు । డగు హరి విప్పడు పద్మ నేత్రముల ॥

2. మహతీ విణను మీటుచు పాడును । నారదుడచ్చట నారాయణయని ।
కాని వనమాలి కర్ణమునీయడు । పద్మాగళ మాధుర్యము తలచుచు ॥

3. కిన్నర కృతములు మంగళ తూర్యము । లవిగో మిన్నును ముట్టుచుండెనట ।
కలకల నవ్వెడి పద్మావతినే । స్మరించు ఈశుడు మేల్కొనడాయెను ॥

4. దేవతలిచ్చెడి కర్పూర గంధ । మేఘములచ్చట ఘుమ ఘుమలాడును ।
అయినా హరిమది పద్మాప్రణయము । దివ్యగంధముల మత్తున మునిగెను ॥

5. అప్సరసలు సరసాంగ నృత్యముల । ఆడుచుండిరట ఆలోకింపడు ।
కృష్ణదత్తుడదె అంతరంగమున । పద్మనడకలను కులుకుల చూచును ॥

6. నిన్ను కట్టుటకు భక్తియె మార్గము । కిటుకును తెలిసితి చిక్కితివిదిగో ।
గోవింద దత్త ! గోవిందా హరి! గోవింద కృష్ణ ! గోవింద పద్మ ! ॥

**( ఇదే భక్తి లేని పూజయని స్వామి చెప్పినారు.)**

---------



( ఇది స్వామి వారి అత్యద్భుత కీర్తన.)

**11. కొండెక్కిరానా!–నీ కొండకు రానా ! ।**
**నా ప్రాణదీపం – కొండెక్కముందె**
**కొండలరాయ! నీ – కోనేటిలోన ।**
**ఒకసారి మునకేతునా?**
**నా ప్రాణనాథా! శ్రీ వెంకటేశా !** **( వల్లవి)**

1. జీవించినా లేక మరణించినా స్వామి !
మరల జన్మించినా లేక – ఏ లోకమందున్నను
చింతాకు చింతయును నా మదిని లేదెపుడు
నీ నామగానమ్ము నాకిమ్ము అదిచాలు.॥

2. నీ ప్రేమ కోసమే – నా జీవితంబంత
కర్పూర నీరాజనంబుగా కాలనీ
గోవింద గోవింద పిలుపుతో తపనతో
నా చిట్టచివరి నిశ్వాస మాగిపోనీ! ॥

3. నిన్నెంత తలచినా - సంతృప్తి రాదయ్యో
తీరమన్నది లేని - ప్రణయసాగరమీవు
నా జీవితేశ్వరా ! నీ తరంగాలలో
తేలియాడుచు తుదకు నను మునిగిపోనీ ॥

4. నవకోటి మన్మథా ! - నీ పొందు లేకున్న
ఈ జగముతో పొందు - ఇపుడె ఆగిపోనీ
నీ కౌగిలింతయే - లేకున్న గోపాల !
విరహాగ్నిలో నన్నిక - భస్మమైపోనీ ॥

5. నీ పెదవి ముద్దాడలేకున్న నా పెదవి
నీ విరహ శిఖలలో - కమిలి మాడిపోనీ
నీ దర్శనంబింక నాకు లేకున్నచో
నీకొండ నుండి దూకి ముక్కలై పోనీ ॥

6. సప్త శైలన్యస్త - పాద పద్మాయతే
వామహస్తాలోల - కేళి పద్మాయతే
పద్మ నేత్రాయ తే  పద్మవక్త్రాయ తే
పద్మావతీ ప్రాణనాథాయ వందనమ్ ॥


సుమతి


సుందరి


పద్మజ


సుజాత


మాలతి


కామేశ్వరమ్మ


వీరాంజమ్మ


అనసూయ


కోటేశ్వరమ్మ


విమలమ్మ


రాజ్యలక్ష్మి

స్వామిచేయు నిత్య సత్సంగంలో భజనలను పాడు దత్త భక్త బృందము

## 12. గోవింద గోవింద నామమేచాలు
## అన్నపానములేల? సంసారమేల? (పల్లవి)

ఏడుకొండలనెక్కి ఈక్షించియుంటినే । ఏడేడు లోకాల అందగాడే వాడు ।
బ్రహ్మర్షులైనట్టి పురుషులే మోహించి । కౌగిలింతల వాని ముద్దాడ మనసాయె ॥

ఆ కన్నులాకర్ణ సువిశాలములు జూడ । మెరిసేటి మీనముల తలపింపచేసెనే ।
కనురెప్పలాతామ్ర పద్మముల మురిపించు । పద్మలోచనుడన్న నిజముగా వాడేనె॥

ఆ ముద్దు పెదవులను చుంబించ పిచ్చెక్కె । తియ్యమామిడి లేత చిగురులే కనిపించె ।
ఆ బుగ్గలరుణాలు కొరకంగ వెర్రెక్కె । పన్నీర పుష్పాల తళుకులను చిందించు ॥

ముత్యాల పలువరస సన్న నవ్వుల వెలుగు ।హిమబిందువుల చిందుసూర్యాంశువులబోలు।
అందాలమెక్కినది ముచ్చటైనది ముక్కు । సంపెంగ తలవంచె నూగుపూవును మించె ॥

ఆజానుబాహువులు అరవింద చరణాలు । సువిశాల వక్షమున వైజయంతీ మాల ।
శంఖచక్రములొప్ప వరదాభయకరాల । వాసుదేవుడె వాడు శ్రీ వెంకటేశ్వరుడు ॥

వజ్రవైడూర్యాది కనకాభరణములను । అంగాంగముల కప్పి ముంచివేశారె ।
పెద్దపెద్దవి పట్టె నామాల నుదుటిపై । అందాల దాచారె దిష్టి తగ్గించగా ॥

ధీరుడే శృంగార సార్వభౌముడె వాడు । లోకాల నేలేటి ఠీవితో నిలిచాడె ।
లావణ్య చందిరుడు తారుణ్య భాస్కరుడు ।కారుణ్య సాగరుడు వాడొక్కడేనే ॥

పాదాల వేదాలు కుక్కలై పడియుండు । పరమ పావనుడతడు పరమాత్మ దత్తుండు ।
విశ్వకర్తయు భర్త హర్తయును వాడేను । అడుగడుగు దండాల మ్రొక్కేరు సురమునులె ॥

---------

## 13. అదిగో శేషాద్రి ! మందిరమదిగో చూడండీ ।
## అరవిందాక్షుడు పద్మా లోలుడు అతడే నండీ ॥ (పల్లవి)



1. మానవ జన్మము నెత్తినందులకు సార్థకమయ్యెను వెంకన్నా ।
నీ పై పాటల వ్రాసితినందురు – వ్రాసిన వాడవు నీవన్నా ।
పద్మగ నీవే పుట్టితివిచ్చట తియ్యగ పాడితి ఓరన్నా ।
పద్మారమణా! ఆనందముతో కీర్తినిచ్చితివి నాకన్నా ॥

2. మేడలు రూకలు బంధము లేవియు నా వెంట రావు వెంకన్నా ।
ఈ పాటలనెడి దివ్య సంపదయె మము రక్షించును కొండన్నా ।
నర జన్మమునిటు నీ గానమునిటు దయసేయుమెపుడు దత్తన్నా ।
ఇంతకన్న వరమేమియు అడుగను కాదన బోకుము హరియన్నా ॥

3. స్వర్గాధిపతియు వీటిని వినగా పరుగెత్తు చుందు నోరన్నా ।
వీటిని పాడెడి నారదుడయ్యెను త్రిభువన పూజ్యుడు ఓ కన్నా ।
గీతామృతమును త్రాగెడివానికి బ్రహ్మానందము చాలన్నా ।
యమకింకరులను పొమ్మని వత్తురు విష్ణుదూతలు చివరోయన్నా ॥

4. నీ పాట పాడ బాష్పలోచనము లొప్పగ విందురు వారన్నా ।
భక్తి లేక వృథ పూజలు జపములు ప్రేమయె మార్గము ఓరన్నా ।
అహంకారమున పాపాత్ముడనై పతితుడనైతిని వెంకన్నా ।
పండిత వేషము పామరాధముడ ఉద్ధరించుమిక దత్తన్నా ॥

5. వేద శాస్త్రముల చదివితి నేనని గర్వమెక్కెనిల నాకన్నా ।
పద్మను గురువుగ చూపితి విచ్చట భక్తి మార్గమున హరియన్నా!
జ్ఞానమె దీపము భక్తియె మార్గము నీ దయ నడవగ ఊపన్నా ।
దీప హీనుడును మార్గమునందున లక్ష్యము చేరును వెంకన్నా ॥

6. నీ అందాలను పొందు పరచినవి పాటల విందులు చాలన్నా।
ఆకలి దప్పిక నిద్రయు లేవిట అమరుడ నైతిని వెంకన్నా।
అన్నమయ్య ఇటు పద్మయు అన్నా చెల్లెళ్ళ కివియె నతులన్నా।
నీ కర ఖడ్గము నీ కర పద్మము వారిరువురు గద వెంకన్నా॥

- - - - - - - - - -

## 14. వెంకటేశ్వరుడు – ఎంగిలి చేసిన తిరుపతి లడ్డును – తిందాము రారె ॥ (పల్లవి)

1. భక్తియె చక్కెర – జ్ఞానమె బూందియు – శ్రద్ధయె ఏలా ఫలముల పలుకులు।
ప్రపత్తి తలపులె ఎండిన ద్రాక్షలు – శరణాగతియే పచ్చకప్పురము ॥

2. పద్మావతియే స్వయముగ చేసిన – పెద్ద పెద్దవవి లడ్డులు చూడరె।
మధ్య మధ్యలో సత్సంగములను – చర్చల వడలను నంచుక తినుచును ॥

3. భక్తి రసామృత మాధుర్యమయము – ఎన్ని తిన్ననూ రోగము కానిది।
స్వామి ప్రేమలను లడ్డుల తినవే – ఆ లడ్డులన్ని వ్యాపారములే ॥

4. జ్ఞానవహ్నితో వండిన వంటలు – ఎప్పటి కప్పుడు వేడి వేడివవి।
భక్తి గీతములె జీడిపప్పులే – రుచికరములవియె తినవే పద్మా ॥

5. అంతరార్థమును తెలియని వారలు – శాశ్వత నష్టము పొందెదరవనిని।
దిగి దిగి వచ్చిన అవతారములే – తిరుపతి లడ్డులు ప్రసాదములవియె ॥



(దత్తస్వామి)

ఇతడె దత్త గురుడు...

## 15. మూడునామాల మెరిసేటి మొనగాడా!
## మూడుమూర్తులకు మూలమైనట్టివాడా ! (పల్లవి)



1. భక్తి మద్యము త్రాగు ఉన్మత్తుడా! – ధర్మాల తన్నేటి శ్రీ దత్తుడా! ।
గోపికలతో గూడు శ్రీ కృష్ణుడా! – నీ లీలలె శ్రీ వెంకటేశుడా! ॥

2. పద్మకై ప్రతి రాత్రి దిగివచ్చేవు – భక్తి ప్రభావమిదియని చాటేవు ।
స్వార్థముల c దీర్చుకొన గిరినెక్కేరు – వారికి శిలా మూర్తి కనిపించేను ॥

3. భక్తులకు చేతనగ, మాటలాడేవు – స్వార్థులకు శిలగానె గోచరించేవు ।
పాషాణ విగ్రహమె స్వార్థ జీవులకు – కరుణా రసార్ణవము భక్త జీవులకు ॥

4. కోరికలు దీర్చుకొనవచ్చు లుబ్ధులకు – మాటలాడిన గాని మౌనమిచ్చేవు ।
మాటలాడగ నీవె స్వయముగా కొండ –దిగి వత్తువా ! స్వార్థ రహిత భక్తులకు ॥

5. పద్మావతీ ప్రేమ ఎంత గాఢమో – తెలియంగ తరమౌనె దేవతలకైన ।
కాలినడకనెవచ్చు కొండరాళ్ళలో – ప్రతి రాత్రి పాదముల బొబ్బలెక్కగా ॥

6. లుబ్ధులకు పగలంత రాతి పాదములు–కఠినంబులైయుండు మార్పులేకయె ।
అర్ధరాత్రులవియే మారు పద్మకై – చరణ పద్మములుగా కోమలంబులై ॥

---------

## 16. ఏడు కొండలనున్న ఏకైక దేవరా!
## ఏడేడు లోకాల నేలేటి రాయడా! (పల్లవి)

1. నీసాటి ఎవరు? నీరజలోచన! – నీ ధాటి ఎవరికున్నది? నిత్యుడ! ।
నీపోటి ఎవరు? పరమబ్రహ్మమ! – నీ చేటి ఎవరు ఆ పద్మ తప్ప! ।
ఐహికములమ్ము పెను దుకాణంబు – తిరుపతి యనగా తలచుచున్నారు ।
భక్తి సుధలనుచితంబుగా నిచ్చు – ధర్మ సత్రమిది తెలియకున్నారు ! ॥

2. సతుల తగవుతో శిలయగుట కల్ల - మంగ పద్మలకు కలహమే లేదు ।
మంగ పద్మయును ఒక్కరె అనఘ - మా స్వార్థముగని రాయివైనావు ।
లంచాలనిచ్చి పనుల జేసుకొను - ప్రభుత్వ కార్యాలయముగ తిరుమల ।
మారిపోయెనిల! నిశ్చేష్టుడగుచు - రాతి బొమ్మగా మారిపోతివా ॥

3. అన్నమయ్యకును పద్మావతికిని - అందాలరూప మందించినావు ।
లంచగొండులగు భక్తులకు నీవు - కొండబండగా చూపట్టినావు ।
ప్రేమయు కరుణయు బ్రహ్మానందము - గడ్డకట్టెనిట పురుషరూపమా! ।
నీఅందమెవరు చెప్పగలరిలను - పాలమ్ముకొను ఆగోపి తప్ప ॥

---------

## 17. పట్టె నామాల పరమాత్ముడా కళ్యాణ తిలక కమలాక్షిరో ! (పల్లవి)

1. తెలవారవచ్చె తెల్లనగునభము - తెల్ల కాగితము రీతిచూపట్టె ।
మీమీద కవిత నేవ్రాయ ప్రకృతి- సిద్ధముగ 'జేయు విధముగ తోచు ।
సంధ్య రేఖలవె రాగరంజితము - లక్షర పంక్తులు వ్రాయబడె వరుస ।
అనురాగ కలిత గీతల కవితల - పాడవలె వీటినే రాగముతో ॥

2. నానా పక్షులు నానారాగము -లందున పాడగ కలకలమదియే ।
సంగీత విదుషి పద్మావతిసతి - లేవనిమ్ము హరి! రాగాల దిద్ద ।
గోవిందనామ నిత్య జప పద్మ - పద్మాయని హరి నిత్యము జపించు ।
విడువదు పద్మయు విడువదు హరియును - పైన దర్శనము గోవింద నేడు ।
ఎత్తుక పోవగ వచ్చియున్నారు - హనుమయు గరుడుడు బయటకు వచ్చిన ।
బయటకె రానీయదు పద్మ నేడు - బాహు బంధమున బంధించెహరిని ॥

---------

## 18. వెంకట రమణా! నీ సొమ్ములెంత నీ కళ్యాణ గుణ విలువల ముందు (పల్లవి)

1. నీ కారుణ్యమునకు కనకాభరణాలు - ఎన్నియైన తుల తూగునా! దేవదేవ!
నీ వాత్సల్యమునకు వరహాల పతకాలు - లక్షలైనను సరియౌనె? వాసుదేవ !

2. నీ అందమునకు ముందు రూకలును - బిందెలైనను బిందు మాత్రమెస్వామి!
నీ త్యాగమునకెదురు తక్కెడలో నిలుచునె-ధనమెంత యైనను పద్మా హృదయకామి!

3. నీ జ్ఞానమునకు ముందు నిలువగలవా ? - వజ్ర కిరీటాలు వజ్రాభరణాలు!
నీ సౌందర్యకళకు సరివచ్చునె దేవ! - నీ భూషణ ఖచిత రత్నాల కాంతులు!

4. నీ ప్రేమసుధకు సమ ఉజ్జియగునే - పంచామృత చందన గంధరసధారలు!
నీ ఔదార్యమునకు తలవంచును - హేమాభరణములు మణి మాణిక్యములు!

5. నీ సౌజన్యము ముందు వెలవెల పోయెడి-బంగారు హారాలు బంగారు కడియాలు!
నీ శాంతికి ముందు ఓడి చింతించుచున్నవి - చింతాకు పతకాలు చిత్తు చిత్తయినవిట!

6. నీ కళ్యాణ గుణములు నిత్యములైయుండు- ఈ సొమ్ములన్నియు నాశమొందునుదేవ!
షోడశ కళలైన షోడశ గుణపూర్ణ !- పూర్ణ చంద్ర ప్రకటిత శ్రీ దత్తా త్రేయ దేవ!

---------

## 19. బ్రహ్మోత్సవాల ఊరేగు పరబ్రహ్మమును చూడగ రారండి చతుర్దశ భువన వాసులారా ! (పల్లవి)

1. ఏడు కొండలవె ఎంతో ఎత్తుగ – నీల గగనమును చుంబించునెపుడు ।
నీలమేఘరుచి సంభ్రమ మతులై - నీలవర్ణుడగు స్వామియని ఎదలచి ॥

2. కనక తోరణములుజ్జ్వల దీపము - ఉత్తుంగ రథము భక్తార్ణవమదె ।
అదుగో రథమున గరుడుడు మూపున - అదుగో అదుగో అరవిందాక్షుడు ॥

3. రాజాధిరాజ పదవులనున్నను - కోట్ల కోట్లకును పడగ లెత్తినను ।
పగ్గముల బట్టి రథమును లాగుచు-స్వామి బండి పశు పదవికి పరుగులు ॥

4. అదృశ్య రూపులు ఇంద్రాది సురలె - రథమును లాగుచు స్వామి సేవలకు ।
తోసుకతోసుక పరుగులెత్తుదురు - ఈ నర చీమలు స్వామి ముందెంత? ॥

5. సప్తమహర్షులు కనక కమలముల - పదములనుంచుచు అర్చించుచుండ ।
అర్చకులారా! ఓ నరులారా ! - మీరెంత తెలిసి వినయమునుండుడు ॥

6. కసరబోకుడీ భక్తుల నెవరో - ప్రహ్లాదుడో మరి తిన్నడో ఉండును ।
స్వామి మనమునకు ఖేదము కలుగును - తనకన్న భక్తులెక్కువ స్వామికి ॥

- - - - - - - - -

## 20. సర్వ జీవులకు మొగుడైన మొనగాడా! పదనారు వేల రాజ కన్యలకు ప్రియుడైన వాడా ! (పల్లవి)

శ్రీ వెంకటేశుడా! నీ అందాలు ఎన్నెన్నో-చిందులేసెడి స్మరశత సుందరాంగుడా! ।
నీ కమలనయనాల సొగసులవె నర్తించు-పద్మావతీ హృదయ రంగమున యువతులవలె!

బ్రహ్మోత్సవంబుల గరుడ వాహన! నీవు-తిరుమల వీధులలో ఊరేగింపులలో ।
లలితంబుగా నూగుచు వయ్యారమొప్పుగ-అలరారు చుండేవు అరవిందలోచన ! ॥

నీ అందమె అందమురా నీ కులుకె కులుకురా-నీ పలుకె పలుకురా నీ తళుకె తళుకురా ।
మోహినీ రూపధరుడ! నవమోహనాకారా-నీ కమల కన్నులు చాలురా నాచూపునిలుపంగ।

అలివేలు మంగయును అలుక బెట్టును వీడి-అంత:పురమున నిలిచి ఆలోకించునదిగో ।
గరుడ హనుమదాదుల నధిరోహించి నీవు - ఊరేగింపులలో వెడలు వయ్యారమును ॥

బ్రహ్మరథము పైన బ్రహ్మోత్సవాలలో - బ్రహ్మండవాసులగు బ్రహ్మాదులె నిరీక్షించ ।
నీ శయ్యయగు శేషుని నేరుగ ఁజూచేవు - వాలు చూపుల పద్మను కన్నుగీటేవుగా ! ॥

పట్టెనామాలతో పట్టు పీతాంబరమ్ముతో- మెరయు వజ్రాభరణాల జనసాగరమ్ములో ।
గాంభీర్యముగ నూరేగింపుచుండ-నిను జూచు భక్తులే నిత్యముక్తులు బహ్మానందమదియె ॥

- - - - - - - - -

## 21. జయ జయ సప్త గిరీశ్వర! వేంకటనాయక! దత్తాత్రేయ విభో! ॥

1. ఫాలమునందున పట్టెపు నామములుజ్జ్వలమైన త్రిశూలముగా ।
నామమునందున ఈశ్వర శబ్దము నాభి కమలమున బ్రహ్మయదే ।
వెరసి త్రిమూర్తులుగా నెలకొంటివి దేదీప్యమాన వైభవమై ।
జయ జయ సప్త గిరీశ్వర! వేంకటనాయక! దత్తాత్రేయ విభో! ॥

2. తమ తమ పనులకు లంచములిచ్చెడి భక్త వేశ్యలకు మౌనముతో ।
వజ్ర కిరీటము కనకాభరణములే కనిపించును నీ శిలలో ।
స్వార్థ విముక్తులు భక్తులు చూతురు నీ కరుణారస బాష్పములన్ ।
జయ జయ సప్త గిరీశ్వర! వేంకటనాయక! దత్తాత్రేయ విభో! ॥

3. అన్నమయ్య యిట పాడుచు నెక్కుచు మెట్టు మెట్టునకు చూచెనుగా ।
నవనవ సుందర రూపములెత్తుచు నెదురుగ కులికెడి నీ కళలన్ ।
స్వార్థ పూరితులు భక్తులు చూతురు కొండల బండల వృక్షములన్ ।
జయ జయ సప్త గిరీశ్వర! వేంకటనాయక! దత్తాత్రేయ విభో! ॥

4. దిగి దిగి వత్తువు పద్మావతికై కొండరాళ్ళబడి గాయములై ।
పదములు నిజముగ కమలములయ్యెను రక్త సిక్తములు ఎర్రనివై ।
పద్మా ప్రణయము స్వార్థ రహితమది నిర్మల గంగా వాహినియే ।
జయ జయ సప్త గిరీశ్వర! వేంకటనాయక! దత్తాత్రేయ విభో! ॥

5. హే మధుసూదన! హేమురమర్దన! హేకంసాంతక! దాశరథే! ।
హే పీతాంబర! హేతులసీసర! హే మురళీధర! శాంతినిధే! ।
మంగా వల్లభ! గోదా మోహన! నాంచారీప్రియ! వెంకపతే! ।
హే శ్రుతి శాస్త్ర పురాణ సమన్వయ తత్త్వ సుబోధక దత్త గురో! ॥

- - - - - - - - - -



## 22. శ్రీ నరసింహ స్తుతి.

1. అహో ! పింగళాక్షాగ్ని జాజ్వల్యమానా । స్ఫురన్నాసనిశ్వాస సంహారరంహో ।
జటాపావకజ్వాలికా దీప్యమానా । నమో నారసింహో విధూతాస్మదంహో ॥

2. మహాక్రోధ వహ్నిచ్ఛటా విస్ఫులింగా । నఖైర్దంష్ట్రికాభి ర్మహాఘోరరూపా ।
మహాగర్జనోగ్ర ధ్వనిధ్వస్తలోకా । నమో నారసింహో విధూతాస్మదంహో ॥

3. హిరణ్యాసుర ప్రాణ నైవేద్యలోలా । రమాదైవత ప్రార్థనా క్షేప కోపా ।
మహాభక్త బాలస్తుతి ప్రీయమాణా । నమో నారసింహో విధూతాస్మదంహో ॥

4. పురోమంగళాద్రీశమధ్యోజ్జ్వలాస్యా । ప్రపన్నార్తి సద్యోవిమోక్ష ప్రదాతా ।
పరాభక్తి మార్గైకసంసేవ్యమానా । నమోనార సింహో విధూతాస్మదంహో ! ॥

- - - - - - - - -

(శ్రీ దత్త భగవానుని ధైర్యగుణమే హనుమంతులవారు. హనుమంతులవారు అనేక సాహసోపేతమైన కృత్యములు చేయటం – ఎన్నెన్నో సంకటాల నుండి భక్తులను రక్షించటం – జగత్తులో అందరికి తెలిసిన సత్యమే కదా ! శ్రీ దత్త హనుమానులను స్వామి ఈ విధంగా కీర్తించారు).

## 23. శ్రీదత్త హనుమదీశ్వరం । ధ్యాయామి రఘుపతి ప్రియమ్ ।
ప్రజ్ఞాని భక్త యోగినం । పావనిం పరమ పావనమ్ ॥
(పల్లవి)

1. అన్నా ! అన్నా ! ఓ హనుమన్నా ! । పాపములెన్నో చేసితినన్నా ! ।
దయతో నీవే క్షమించకున్న । దిక్కులేదు నా సాధన సున్న ! ॥

2. ఇంద్రియ నిగ్రహమసలే లేదు । నీకు తమ్ముడని చెప్పుట సిగ్గు ! ।
నిష్కామ సేవ కలలో మాట । అదియే గద నిత్యము నీబాట ॥

3. పరమపావనా ! పవన కుమారా ! । రుద్రావతారా! నిర్జిత మారా ! ।
వీరాధివీర ! వేదార్థసారా ! । ఖల సంహారా! గిరి సంచారా ! ॥

- - - - - - - -



# 24. సంకట మోచన హనుమత్ స్తోత్రము

సాగర లంఘన సంకుల వానర కులమవలోక్య నిజస్తుతి లోలం ।
జలధర చుంబి మహాకృతి రేక పద క్రమలంఘిత జల నిధి రేవమ్ ।
రఘుపతి మానందయసిచ సీతా కుశల నివేదన హృతఘన శోకం ।
కోనహివేత్తి కపీశ జగత్యతి సంకట మోచన నామ తవేదమ్ ॥

(సముద్రమును దాటు విషయములో వ్యాకులమై తనను స్తుతించుటలో మునిగి యున్న వానర కులమును చూచి జలధరములను చుంబించు మహాకారముతో కేవలము ఒక అడుగుతో జలధిని లంఘించి, సీత క్షేమముగా ఉన్నదను వార్తను నివేదించి ఘనమైన శోకమును పోగొట్టి రఘుపతిని ఆనందింపచేయుచున్నావు ఓ కపీశ్వరా! మహాసంకట మోచనుడవను పేరు నీకున్నదని ఈ జగత్తులో ఎవరికి తెలియదు).

అహికులబంధన మోహిత దాశరథి ద్వయ మాలోక్య మనో వికలం ।
ఖగపతి మానయసిస్మ వికుంఠా పురగతమస్త్ర విమోచన దక్షమ్ ।
పునరాయోధన బలినం వహసిచ భుజయుగరూఢం సోదర యుగ్మం ।...
కోనహివేత్తి కపీశ జగత్యతి సంకటమోచన నామ తవేదమ్ ॥

(నాగముల పాశములతో మూర్ఛిల్లి నిశ్చేష్టులైన రామలక్ష్మణులను చూచి ఆ నాగాస్త్రమునుండి మోచనము కలిగించుటలో సమర్థుడైన గరుత్మంతుని వైకుంఠమునుండి తీసుకువచ్చి నాగపాశ విమోచనము గావించి మరల యుద్ధమునకు సన్నద్ధులైన రామలక్ష్మణుల సోదరుల జంటను, నీ భుజస్కందములపై మోయుచున్నావు ఓ కపీశ్వరా!.......)

మూర్ఛిత లక్ష్మణ బోధ సమర్థ మహౌషధి సంజీవిలతాం నేతుం ।
ఉత్పతసి క్షణ మద్రిముపానయసిస్మ కరేణ తమివ సుమ గుచ్ఛమ్ ।
ఉత్థిత లక్ష్మణ కరయుగ వందన మాలింగసి విహసంశ్చ సరాగం ।
కోనహివేత్తి కపీశ ! జగత్యతి సంకట మోచన నామ తవేదమ్ ॥

(యుద్ధములో మూర్ఛిల్లిన లక్ష్మణుని మూర్ఛను పోగొట్టుటకు సమర్థమైన మహౌషధి యగు సంజీవి లతను తీసుకొని వచ్చుటకు ఒక్క క్షణకాలములో ఎగిరి ఆ సంజీవి పర్వతమునే పూలగుత్తివలె చేతిలో ధరించి తీసుకొని వచ్చినావు. సంజీవి లతతో మూర్ఛ నుండి లేచిన లక్ష్మణుడు రెండు చేతులెత్తి చేసిన నమస్కారమును పెద్దగా నవ్వుచూ ప్రేమతో గ్రహించినావు ఓ కపీశ్వరా !........)

శతముఖ రావణ హృత రఘునాయక మంబా బలిపశుముపగత మోహం ।
పునరానయసిచ తమసురమపగత జీవం విధాయ పాతాళేశమ్ ।
రాఘవశరమూర్ధ్వ ముఖంకృత్వా సభ్రమం హరసిచ యుధి దశకంఠం ।
కోనహివేత్తి కపీశ ! జగత్యతి సంకటమోచన నామ తవేదమ్ ॥

(కాళికాదేవికి బలినిచ్చుటకై శతముఖ రావణుడు మాయచే మోహింపచేసి రఘునాయకుని పాతాళమునకు తీసుకొనిపోగా, ఆ పాతాళ రాజగు శతముఖ రావణుడగు రాక్షసుని విగతజీవుని చేసి శ్రీరాముని మరల కొనితెచ్చినావు. రావణునితో రాముడు యుద్ధము చేయునప్పుడు యుద్ధనీతి ననుసరించి ఊర్ధ్వముఖముగా బాణమును వేయుగా నీతండ్రియగు వాయుదేవుని అర్థించి ఆ బాణమును అధోముఖముగా చేసి రావణుని నాభిలోయున్న అమృత కలశమును ఛేదించి సంహరించినావు ఓ కపీశ్వరా !..........)

శృంఖలయానియత శనైశ్చరమపి మోచయసిస్మ శుచ స్సహసాతం ।
కోమే సంకట ఇహ హనుమన్గురు సోదర మామవ దయయా దీనమ్ ।
కథమపి యోగ్యో నాహమకారణ కరుణైవ తవహి కారణమేకం ।
కోనహి వేత్తి కపీశ ! జగత్యతి సంకట మోచన నామ తవేదమ్ ॥

(సర్వసంకట కారకుడగు శనైశ్చరుడే లంకానగరమున ఇనుప సంకెళ్ళతో బంధించబడి దుఃఖసంకటములో పడగా వెంటనే ఆ శనైశ్చరుని బంధవిముక్తుని గావించితివి. అట్టి నీకు ఇచ్చట నా సంకటమొక లెక్కయా ? ఓ హనుమంతా ! అన్నా ! గురుదేవా ! దయతో దీనుడైన నన్ను రక్షించుము. ఏ విధముగా చూచిననూ నాకు యోగ్యత లేదు. కాని అకారణమైన నీకు గల కరుణయే ఒకే ఒక కారణముగా నన్ను రక్షించుము ఓ కపీశ్వరా !.........)

వానరసింహ ఖగేశ వరాహ హయానన పంచానన శివరూపం ।
వైష్ణవ తిలకం భవిష్య జగతాం ధాతారంత్వాం నమామి దేవమ్ ।
త్రిమూర్తి తత్త్వం సాక్షాద్దత్తం పరమబ్రహ్మాహి లీలాదాసం ।
కోనహివేత్తి కపీశ ! జగత్యతి సంకటమోచన నామ తవేదమ్ ॥

(వానర-సింహ-గరుడ-వరాహ-హయ-ముఖములతో పంచానన శివరూపుడును విష్ణు తిలకము గలవాడును ఈ జగత్తుకు భవిష్యద్బ్రహ్మయు త్రిమూర్తి తత్త్వముతో సాక్షాద్దత్తుడవయ్యును లీలా వినోదమునకు దాసుడుగా గోచరించు ఓ హనుమద్దేవా! నిన్ను నమస్కరించుచున్నాను ఓ కపీశ్వరా !..........)

హే కనకాంశుక ! కాంచన కుండల వందేత్వాం హనుమంతమనంతం ।
హే పింగళాక్ష ! సద్గుణ సాగర ! మామవ సతతం మాయామూఢమ్ ।
హే మేరుగిరి సముజ్జ్వల విగ్రహ ! పాలయమాం తవ పదయుగలోలం ।
కోనహివేత్తి కపీశ ! జగత్యతి సంకటమోచన నామ తవేదమ్ ॥

(బంగారు వస్త్రములు ధరించినవాడా! బంగారు కుండలములు కలవాడా!అనంతా! హనుమంతా! నీకు వందనములు. ఓ పింగళాక్షా! ఓ సద్గుణ సాగరా! మాయచే మూఢుడైన నన్ను సదా రక్షించుము. మేరు పర్వతమువలె ప్రకాశించు శరీరము కలవాడా! నీ చరణ ద్వయమునందు ఆసక్తుడైన నన్ను పాలించుము ఓ కపీశ్వరా !........)

సంకటమోచన హనుమద్దేవ మహాస్తుతి మేతాం గాయతి నిత్యం ।
యో మనుజస్స సమేతి శతాయు ర్బల మారోగ్యం తేజో ధైర్యమ్ ।
శతశత సంకట జాల మపిక్షణ మేవ వినశ్యతి యాతి సతోషం ।
కోనహివేత్తి కపీశ ! జగత్యతి సంకటమోచన నామ తవేదమ్ ॥

(ఈ సంకటమోచన హనుమద్దేవతా మహాస్తోత్రమును ఏ మానవులు నిత్యము పాడుదురో వారికి శతాయుర్దాయము, బలము, ఆరోగ్యము, తేజస్సు, ధైర్యము లభించును. వందల కొలది సంకటములు వలగా చుట్టినను ఒక్క క్షణ కాలములో నశించి ఆ మానవులు ఆనందమును పొందుదురు ఓ కపీశ్వరా !)

- - - - - - - - - -



# 25. శ్రీ రామ కీర్తన

స్వామి వెంటనే శ్రీరామచంద్రుని ఇలా కీర్తించారు.

భజ భజ భాస్కరకుల సంజాతం
రామం శార్ఙ్గ ధనుర్ధర మేతమ్ (పల్లవి)

నిష్కామ భక్తి తపస్క్రీతం । జ్ఞానాగ్ని వచన తేజశ్శాతమ్ ।
ధర్మస్థాపనలోక విభాతం । సాక్షాన్నారాయణ మాయాతమ్ ॥

వాల్మీకి సుకవి కవితాగీతం । స్వాదర్శ కథా గంగాపూతమ్ ।
హనుమద్భుజ పీఠాసననీతం । కేవలసాయక దశముఖ పాతమ్ ॥

పట్టాభిషేక సుర సమవేతం । వామాంకాసన సీతాప్రీతమ్ ।
స్వచరిత గాయక కుశలవతాతం । సకల చరాచర సూత్ర ప్రోతమ్ ॥

----------



# 26. కృష్ణ కీర్తన.

శ్రీ దత్త భగవానుని షోడశ కళలతో అవతరించిన పరబ్రహ్మమే శ్రీ కృష్ణ పరబ్రహ్మము. అందులకే శ్రీ కృష్ణ భగవానుల అవతారమును పరిపూర్ణ తమావతారముగా వర్ణించుట జరిగినది.

1. ఋషివరాణాం మానసాలోలహంసాయ-మకుటాన్తమాయూర పింఛావతంసాయ।
ఏకప్రహారేణ విధ్వస్తకంసాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

2. వ్యత్యస్త విన్యస్త పాదారవిన్దాయ - మధురామృతాసార మురళీనినాదాయ ।
జాజ్వల్యమానాంశు పీతామ్బరాఢ్యాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

3. ఆకర్ణ తేజస్వి మీనాయతాక్షాయ - ప్రత్యూష పద్మాంశు నేత్రచ్ఛద యుగాయ।
కమల లోచన కాంతి సమ్మోహనాస్త్రాయ-శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

4. ఆముక్త ముక్తావళీ జాల హారాయ - గోపీ దధి క్షీర నవనీతచోరాయ ।
బృందావనే వల్లవీ బృంద జారాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

5. సాయంతనే ధేను బృన్దాను గమనాయ - మార్గమధ్యే వల్లవీ కుంచితాక్షాయ ।
రాధాజగన్మోహినీ మోహనాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

6. కాళీయ ఫణి ఫణా సంక్షోభ నటనాయ - కాంచీక్వణ త్కింకిణీ నిస్వనాయ ।
గోవర్ధనోద్ధరణ లీలాస్మితాస్యాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

7. కస్తూరికాతిలక రేఖాలలాటాయ - తులసీ స్రగామోద వక్షః కవాటాయ ।
పార్థాయ విశ్వరూపాలోలఖేటాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

8. శ్రీ రుక్మిణీ సత్యభామా సమేతాయ - గోపీ సహస్రేణ సంవేష్టితాజ్ఞాయ ।
రాసే రసే సర్వదా సద్వినోదాయ - శ్రీ వేణుగోపాలకృష్ణాయ వన్దనమ్ ॥

- - - - - - - -

## శివ దత్త కీర్తనలు.

(దక్ష ప్రజాపతి కుమార్తె శ్రీ శివ దేవుని రాణి సతీదేవి. తండ్రియగు దక్ష ప్రజాపతి శివుని ఆహ్వానించక శివ రహితమైన యజ్ఞము తలపెట్టి కుమార్తె సతిని అల్లుడు శివుని ఆహ్వానించ లేదు. తన చెల్లెళ్ళు ' ఆ యజ్ఞమునకు వెళ్ళుచుండగా చూచిన సతి, భర్తను బ్రతిమాలి శివుడు వద్దన్ననూ వినక స్వామీ అనుజ్ఞ ఇవ్వండి' అని బ్రతిమాలి ఆ యజ్ఞమునకు వెళ్ళింది. అక్కడ తండ్రి దక్షుడు శివనిందచేసి ఆమెను అవమానించాడు. భగవంతుడైన శివుని అవమానమును భరించలేక సతీదేవి సతీత్వమును చెందు ఘట్టము)

# 27. సతీ దేవి కీర్తన

1. దక్షాయనుచును ఏకవచనమున - సంబోధించెను తండ్రిని శివసతి ।
దాక్షాయణియె మొట్టమొదటగా - స్వామి దూషణము నోర్వగలేకయె ॥

2. ఓరీ ! దక్షా! నోరుమూయుమిక - నా తండ్రిగాన బ్రతికి పోతివిట ।
వేరొకరైతే నా శాపాగ్నికి - భస్మమయ్యెదరు శివదూషణకై ॥

3. నీకు పుత్రికగ జన్మించుటయే - నేను చేసినది మహాపాపమే ।
తత్ఫలమిప్పుడు శివదూషణమును - వినగావలసెను నేనేల బ్రతుక? ॥

4. స్వామి దూషణము నాకర్ణించియు - బ్రతికి యుంటినే పాపిష్ఠిదాన ।
కావున పాపికి నీకు పుట్టితిని - మరణించుటయే ప్రాయశ్చిత్తము ॥

5. శివుడన నెవరని తలచుచుంటివో - మూఢాగ్రేసర రాజాధిరాజ ! ।
శివుడే దత్తుడు పరమబ్రహ్మము - త్రిమూర్తులాయన వేషములేగద ॥

6. జగదుత్పత్తిని జగత్పాలనను - జగదంతమునే చేసెడి వాడే ।
పరమేష్ఠియనగ పురుషోత్తముడన - పరమేశ్వరుడన నతడే దత్తుడు ॥

7. ఓరీ దక్షా! జ్ఞానాంధుండవు - నీ కేమి తెలియు శివమాహాత్మ్యము ।
కరుణరూపుడా పరమేశ్వరుడే - కావున తిట్టియు బ్రతికి యున్నావు ॥

8. శివదూషణమే మహాపాపము - దానినిమించిన పాపము లేదట ।
దానికి ప్రాయశ్చిత్తము లేదుర - సర్వ పాపహరమగు శివనామము ॥

9. అర్థము తెలియునె? సర్వమంగళుడు - అని శివశబ్దము తాత్పర్యంబని ।
శివరహితంబగు కర్మయేదైన - అమంగళంబగు నశుభము తుచ్ఛము ॥

10. శ్మశానవాసిని శివునర్చించిన – శ్మశానగమనము తప్పును దక్షా! ।
అపమృత్యుహరము మృత్యుంజయుడని–తలచుటయని మునిగణములు చెప్పవె॥

11. దిగంబరుండే కృత్తివాసుడే – పట్టు వస్త్రముల దాల్చనివాడే ।
కానీతత్పద నతుడు ప్రతిదినము – స్వర్గసంపదల రక్షకునింద్రుడు ॥

12. శివపద ధూళిని శిరమునఁదాల్చును – ప్రతి సూర్యోదయమందున సురపతి ।
ఆరోజు వరకు అతడికి స్వర్గము – సురక్షితంబగు దక్షా! వినరా! ॥

13. సర్వసంపదల నతడే యిచ్చును – సృష్టి యంతయును అతడి సొత్తే ।
బిడ్డలు దీనిని భోగించచూచి – సంతుష్టుండగు ఆ మహేశ్వరుడు ॥

14. ఓ పిచ్చి వెధవ! దరిద్రుడనగా – అమంగళుండన నోరెట్లు వచ్చె ।
నేత్ర పద్మమును అతడికర్పించి – సర్వ లోకపతి పదవి ఁబొందె హరి ॥

15. శిశుపాలుతిట్లు విని గోపాలుడు – సభలో వక్కల లెక్కించినట్లు ।
నీ దూషణములు లెక్క పెట్టబడు – మహాకాలుడగు పరమేశునిచే ॥

16. బ్రహ్మయు హరియును యత్నింపలేదె? కనుగొననీశ్వరు మొదలును తుదినట ।
హంసవరాహము రూపము లెత్తియు – చేతగాక శివ శరణము ఁజొచ్చిరి ॥

17. వారికె తెలియనసాధ్యుడు శివుడు – నీకేమి తెలియు వాగబోకురా ।
హరివిధులముందు నీవొక చీమవు – ఆతత్త్వ మెరుగ నీతరమగునే ! ॥

18. నీ బోడి యజ్ఞమెంతర దక్షా! – యజ్ఞపురుషుడగు నారాయణుడే ।
మేరు శైలమున ప్రతి దినమాయనను – పూజించె కమల సహస్రార్చనల ॥

19. నారాయణునే పరీక్ష ఁజేసెను – మాయజేసెనొక కమలము నొకపరి ।
నేత్ర కమలమును పెరికి అర్పించె – ప్రసన్నుడై శివుడెదురుగ నిలచెను ॥

20.కౌగలించె శివుడబ్జలోచనుని - మోహిని భావము నందుచు హరియును ।
పతిగా తలచెను పరమేశ్వరునే - పురుషోత్తముడే స్త్రీ భావమందె ॥

21.నాటినుండియును సర్వ జగత్పతి - పదవిని మురారి కిచ్చెను భార్యకు ।
మోహినిరూపము దాల్చి భార్యగా - పురుషోత్తముడే మారెను దక్షా ! ॥

22.నీవొక పురుషుడ వైతివీనాడు - పురుషోత్తమునకు పురుషుడగువాని ।
అల్పుడిగ ౘదలచి నాడవు మూర్ఖా ! - నీ అజ్ఞానపు జలధి అపారము ॥

23. శివ నామమును ఉచ్చరింపగనె - శాంతించుమనము పవిత్రత ౘగలుగు ।
ఒక్కసారి శివ నామము పలుకుచు - అనుభవమందుము మూర్ఖత్వమేల?॥

24. మహాప్రళయమున సర్వ జగత్తును - భస్మము ౘజేయును కాలాంతకుడై ।
సర్వమీశ్వరుని వశముననుండును - విభూతికర్థము ఇదె భస్మమునకు ॥

25. తాండవగళితము భస్మమును సురలు-సంగ్రహించి తిలకంబు ధరింతురు ।
శివతనువునుండి రాలినదానిని - చూచి దరిౘజేర భీతుడగు యముడు ॥

26. హాలహలమట జగములదహింప - మగవాడెవడు ముందుకు వచ్చెను? ।
పురుషుడొక్కడే పరమేశ్వరుడే - దానిని మింగెను నీలకంఠుడై ॥

27. భస్మమైతిరే నీకు తెలియదా - అట్టహాసమున త్రిపురాసురులే ।
శరభావతారమెత్తి రుద్రుడే - నరసింహుని శాంతింప చేసెనే ॥

28. ఆదిదేవుడా! దేవ దేవుడా! - మహాదేవుడా ! నా ప్రాణనాథ! ।
నా ప్రాణ దీపమారిపోనిమ్ము - నీ నిందవిన్న బ్రతుకు నాకేల? ॥

29. నా ప్రాణనాథ ! నీ చరణమందు - నాప్రాణ దీప మారిపోవగా ।
నాకాభాగ్యము లేదాయెనాథ ! - వీడి కడుపునకు పుట్టినందులకు ॥

30. నీ ప్రేమలోన జీవించియున్న - నిజమైన భక్తురాలనైనచో ।
నాపాదాంగుళి నిదిగోరుద్దితి - భూమిపై అగ్ని పుట్టిననుగాల్చు ॥

31. అపుడు యోగాగ్ని పుట్టెను దహించె - సతీదేవినే హాహారవములు ।
మిన్నుముట్టెనే మునిసుర కృతములు - ఎంత భక్తియని అచ్చెరువొందిరి ॥

32. స్వామి దూషణము విన్నమాత్రమున - ప్రాణత్యాగము చేసిన సతినే ।
మూడుచూపులను ఏకముకాగా - చూచెవిస్మితుడు పరమేశ్వరుడును ॥

33. మూడు నేత్రముల బాష్పధారలే - త్రిమార్గగంగా వాహిని ꠲బోలుచు ।
కురియగ పల్కెను స్వామి 'ఓ ప్రియా-నీ ప్రేమ నెరుగ నాకునసాధ్యము' ॥

34. భగవద్దూషణ శ్రవణమాత్రమున - ప్రాణము విడచిన సతీమాతరో ।
సాష్టాంగమిదియె ప్రణతులు తల్లీ! - మాకిమ్ము నీదు భక్తి లేశమును ॥

---------

(సతీదేవి అగ్నికి ఆహుతి ఐన వార్త తెలుసుకొని శివుడు తనకిక సతి లేదని అల్లాడిన కీర్తన) .

## 28. అల్లాడెనమ్మా శివుడు - ఇకసతి లేదని
## అల్లాడెనమ్మా శివుడు (పల్లవి)
## అల్లాడి తాండవమాడెను శివుడు

1. త్రిపథగామిని శిరసుగంగయు - మూడు నేత్రములశ్రుధారలు ।
చిందించుచుండ చిందులేసెను - హృదయతాపము నోర్వగలేక ॥

2. శాంతి దేవరా! శాంతి దేవరా! - అనుచునందియు ప్రమథులు చెప్ప ।
ఆలకించడు ఆదిదేవుడు - అలమటించుచు అరచి ఏడ్చెను ॥

3. అంగములన్ని అదురుచుండగ - కైలాసమున కాలకంఠుడు ।
ఏది నా సతి నాసతియనుచు - అందరినడిగి ఎగిరి ఏడ్చెను ॥

4. రాక్షసులైన అడిగిన వెంట - నిచ్చెవరముల కరుణార్ణవుడు ।
సతినిమ్మనుచు యాచించునదె - కింకరులనట నాట్యమాడుచు ॥

5. నా నిందవిని ప్రాణము విడచె - కలరేయిట్టి భక్తులు జగతి? ।
నాప్రాణములు పోవవేలనో - అని విలపించె తాండవమందున ॥

6. తూలును ఎగురు మెలికలు దిరుగు - గంతులు వేయు చేతులు ద్రిప్పు ।
హాహాయనును హాలాహలమె - మింగినవాడె విలవిలలాడె ॥

7. వర్తమానము భావిభూతము - కాలమునందు నిట్టి ప్రేయసి ।
ఉండబోదని ఘోషించెనట - వేదనాగ్నికి వేగి పోయెను ॥

8. ప్రళయమందున సర్వదహనుడు - ఫాలనేత్రుడే వలవలయేడ్చె ।
సతీ విరహము తాపమునందు - తాళజాలక తాండవించెను ॥

9. నా నిందకే దహనమైతివి - నేనింకనూ బ్రతికి యుంటిని ।
నన్నుమించిన కఠినుడుండునె - అనుచు శంకరు దరచియాడెను ॥

10. పింగళ జటల విదిలించునదె - విపరీతముగ గంగ చిందగ ।
సతీ దహనము నూహించగ - వక్కలై తలపడుట తోచెను ॥

11 నాసతియనుచు కౌగిలించును - శూన్యమందున సతి భావమున ।
కంపముతోడ నృత్యము జేసె - మంటలబడిన నాగుపాముగ ॥

12. భక్తుల పైన భగవత్ప్రేమ - అపారమగును అందున సతియు ।
భక్తరత్నము స్వామి హృదయము - తల్లడిల్లెను కల్లోలమై ॥

13. ఉమగా సతియె అవతరించియు - మరల చేరినగాని ముఖమున ।
మందహాసము పుట్టలేదుగ - శివునికప్పుడె శాంతి వచ్చెను ॥

\- - - - - - - - -

(సతీదేవి అగ్నికి ఆహుతి కాగా శివ భగవానుడు తాండవము చేసి క్రోధాగ్ని ఉట్టిపడ వీరభద్రుని సృజించి యజ్ఞమును ధ్వంసము చేయనియోగించగా శ్రీ వీరభద్రుని విజృంభణ).



## 29. జయ జయ రుద్రావతార హే వీరభద్ర నీ కెదురెవ్వరిలన్ ॥ (పల్లవి)



1. ఉగ్రుని ఉగ్రమె వీరభద్రునిగ ఆకృతి దాల్చగ నృత్యములో ।
రంకెలు వేయుచు గంతుల నెగురుచు ఖడ్గము త్రిప్పుచు హస్తముతో ।
బయటకు వచ్చెను పింగళజటలవె ప్రళయాగ్ని శిఖలు తోచెడిగా ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

2. ప్రళయపయోధర కులములు నొకపరిచేరుచు నురిమిన శబ్దముతో ।
పటుతర గర్జనలొప్పగ 'దక్ష పిపీలికమా! ఎటనుంటివిరా' ? ।
అనుచును కేకల వేయుచు గగన పథంబున ప్రస్థితుడైతివిగా ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

3. పదపద ఘాతమునందున మేఘము లెగురగ నక్షత్రంబులవే ।
ధూళి కణంబులుగా పైకెగురుచు తారాధూమములుప్పతిలన్ ।
భగ భగ మండెడి విస్ఫులింగములు కన్నుల వర్షముగా కురియన్ ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

4. నిను తిలకించిన దేవగణంబులు మునులును పరుగులు తీసిరిగా ।
అదియె మహా ప్రళయంబదె వచ్చె నటంచును కేకలతో దిశలన్ ।
మెలిదిరిగిన మీసములే కత్తులుగా ముఖమందున భీకరముల్ ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

5. ఋషులను సురలను పాదఘాతముల (దన్నుచు వచ్చిన పాపముకై ।
శివరహితంబగు క్రతువును చేయగ ఎంత పొగరనుచు గర్జనతో ।
క్రతువున వెలిగెడి అగ్ని గుండమున ఉమ్మి వేసియట నార్పితివే ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

6. దక్షుని శిరమును తెంచితివచ్చట ఖడ్గముతో నావేశముతో ।
ఛీ ఛీ తుచ్ఛాయని గాండ్రించుచు వ్యాఘ్రమురీతిగ దూకులతో ।
ఉగ్ర విహారము చేయగ బ్రహ్మయు, హరియు నుతింప నిలచితివే ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

7. హే! కరుణార్ణవ! దక్షుని జీవము నిచ్చితివప్పుడు శాంతుడవై ।
విధి హరి యాచన మన్నించితివే దయతో నీ పదమందు పడన్ ।
మేషముఖుండగు దక్షుడు నిన్ను నుతించగ వీరేశ్వర శరభా! ।
జయ జయ రుద్రావతార హే వీరభద్ర ! నీ కెదురెవ్వరిలన్ ॥

8. హే! కరిమర్దన! హే క్రతుఖండన! హే విషకంధర! నందిపతే ।
హే! శశిశేఖర! హే ఫణిభూషణ! హే కాలాంతక! స్కందగురో! ।
హే! వీరేశ్వర! హే పరమేశ్వర! హే లయ తాండవ! ప్రమథపతే! ।
త్వాం ప్రణమామి మహేశ్వర! శంకర! పాలయ కింకర మీశ్వరమామ్! ॥

**వీరంభజే – వీరభద్రంభజే – రౌద్ర వికటాట్టహాసంభజే**
**కాళీపతే – భద్రకాళీపతే – రౌద్ర వికటాట్టహాసంభజే**

శ్రీ భద్రకాళీ సహితం వీరభద్రం నమామ్యహమ్ ।
కుల దేవం ప్రసూతాత రూపాన్తర మివస్థితమ్ ॥

- - - - - - - - -

(సతీదేవి హిమవంతునకు పార్వతి నామధేయముతో జన్మించి, శివుని వరించి తపము చేయుచున్నప్పుడు శివదేవుడు కుహనావటువు రూపంలో వచ్చి ఆమె దీక్షను పరీక్షించుట).

## 30. గౌరి పరీక్షకు బ్రహ్మచారిగా వచ్చుచున్నాడు వామదేవుడు



(పల్లవి)

1. సుందర తాపస తరుణ వేషమున - బ్రహ్మతేజమే ప్రజ్వరిల్లగా ।
కరముల దండ కమండలు ధారిగ - పండితోత్తముడు హుటాహుటి నడచి ॥

2. చరణ పాదుకలు ధ్వనులను చేయగ - బ్రహ్మ వర్చస్సు ముఖమున చిందగ ।
తేజోమయ నయనంబుల చూచుచు - సన్న నవ్వు అధరంబున వెలయగ ॥

3. విభూతి రేఖలు మధ్య కుంకుమము - ఎఱ్ర కాశ్మీర శాలువ భుజముల ।
వేదమంత్రముల తియ్యగ పలుకుచు - బ్రాహ్మణ నైష్ఠిక గాంభీర్యముతో ॥

---------

( శివదత్తుడు పార్వతీ దేవి దీక్షను పరీక్షించి, అనుగ్రహించి పార్వతీ కళ్యాణమునకు వెడలిన ఘట్టము).



## 31. కదలి వచ్చినాడె కళ్యాణమునకు
## సుందరేశ్వరుడు సొగసుల రాయుడు కదలి వచ్చినాడె

(పల్లవి)

1. జటాజూటమే కనక కిరీటము - చంద్రరేఖయే ముత్యాలసరము ।
ఫాలనేత్రమే అరుణతిలకమై - సంకల్పించగ వేషము మారెను.॥

2. ఉరగములయ్యెను స్వర్ణహారములు - పడగల మణులవి మార్పును చెందక ।
తనువున తెల్లని భస్మము మారెను - సుగంధ కరమౌ అంగరాగముగ ॥

3. గజాజినమయ్యె పట్టు వస్త్రముగ - గంగాధారయె మల్లెలమాలగ ।
చరణోరగములు మణినూపురములు - కంఠ నైల్యమే కలువపూవుగ ॥

4. ప్రమధగణంబులు రాజవేషముల - మేళములూదుచు వాద్యనాదముల ।
బయలుదేరగా బయలుదేరెనే - పెండ్లి కొడుకై పరమేశ్వరుడు ॥

5. మదవృషభంబదె నందీశ్వరుడు - సాలంకృతుడై చిరుమువ్వలతో ।
స్వామిని మోయుచు సుందరగతితో-ఝులఝుల ఝులఝుల రవముల నడచెను॥

6. వేదమంత్రముల చదువుచుముందుగ - వాణితో నడచె బ్రహ్మ దేవుడట ।
పద్మ గోవిందులిరుపక్కలలో - నడచిరి నవ్వుల కళకళలాడుచు ॥

7. వాణి రచించిన మంగళ గీతుల - మధుర కంఠమున పద్మ పాడినది ।
మురహరుడంతట మురళినూదెను - తలనాడించెను స్మితముఖుడీశుడు ॥

8. ముక్కోటి సురలు ముందుగ పక్కల - వెనుకను నడచిరి శంఖములూదుచు ।
స్వస్తి వాచనము లొప్పుగ చెప్పుచు - సప్తమహర్షులు సరసనె నడచిరి ॥

9. గంధర్వగణము గళమెత్తిపాడె - జయజయ శంభో జయశంభో!యని ।
కిన్నరు లందరు వీణల మీటిరి - అప్సరసలంత నృత్యమునాడిరి. ॥

---------

( త్రిపుర సుందరి యైన పార్వతిని వాణి, పద్మలు దేవకాంతలే సువాసినులుగా అలంకరించిన ఘట్టము).

## 32. గౌరీ కళ్యాణ వైభవమే । దేవ కాంతలే సువాసినులే ॥
(పల్లవి)

1. ఉత్తర తారను చంద్రుడుండగ - సింహలగ్నమున పార్వతి పెండ్లి ।
బంగారు బొమ్మ గౌరిని వధువుగ - చేయుచుండిరదె సువాసినులార! ॥

2. గంగయె స్వయముగ తరలివచ్చెనే - మంగళస్నాన విధినొనరించగ ।
ఆస్నాన నెపముతోడ గంగక్క - కౌగలించెనే ముద్దుల చెల్లిని ॥

3. పసుపును కలిపిన సున్నిపిండినే - నలుగును పెట్టగ వచ్చిరి స్వయముగ ।
వాణియు లక్ష్మియు విసిరివేసిరే - దానిని గౌరీ తను కాంతిఁజూచి ॥

4. పన్నీరుఁజల్ల పరుగున వచ్చిరి - దేవకాంతలట పార్వతి మీదను ।
గౌరితనువున పద్మగంధమదె - సహజముగరాగ విరమించిరదియు ॥

5. బంగారురంగు ఎఱ్ఱని అంచుల - పట్టు చీరెనే శివుని కిష్టమని ।
ధరింపఁజేసిరి బంగారు కాంతి - దేహమందునది కలిసిపోయెనే ॥

6. బంగారు సొమ్ములన్నియు పెట్టిరి - గౌరికితనువున వెలవెల బోయెను ।
అగ్నిలో కాలి మరింత మెరుపున - వచ్చిన తనువది పూర్వజన్మఁ బడి ॥

7. పూలహారములు నంగములందున - శోభిల్లు చుండ వనదేవతలా ।
పద్మవేసినది పద్మహారమును - కొత్త శోభతో వెలుగుచుండెనది ॥

8. మొగలి పూవులే రేకుల ముడిచి - గులాబిపూవుల తురుముచు కట్టిన ।
పూలమాలతో మేళవించిరే - పెండ్లి కూతురికి జడనువేసిరే ॥

9. కళ్యాణతిలకమప్పుడు దిద్దిరి - గౌరి ఫాలమున పద్మయు వాణియు ।
అరుంధతి పెట్టె కన్నులకాటుక - కాటుక చుక్కను బుగ్గపై చివర ॥

10. హంసయానమున బయలుదేరెనే - మేళతాళములు మిన్నుముట్టగా ।
బంగారు గాజులవె కదులుచుండ - పదములనందెలు ఘల్లు ఘల్లుమన ॥

11. పారాణి పాద పద్మములవియే - జగదంబవియట కదులుచున్నవే।
అడుగు అడుగునకు కొత్త అందములు - అప్సరసలెమరి మురిసిపోయిరే ॥

12. వాణియు పద్మయు కౌగిలించిరే - మోహభావమున తాళజాలకే।
త్రిపురసుందరియె పెండ్లి కూతురై - సొగసుల దేవత నడుచుచున్నదే ॥

13. కండ్లుమూసుకొని తపమును చేయుసు - శివుడెందులకో ఇపుడర్థమాయె।
అందాలరాశి నీ గౌరమ్మను - పొందుటకేలే అన హరి నవ్విరి ॥

14. తత్తరలాడెను శివుని నేత్రములు - గౌరిని cజూడగ బ్రహ్మ మంత్రముల।
నాలుగు ముఖముల నొకసారిచదువ - వేరువేరుగా బాగుండుననుకొనె ॥

15. ముక్కోటి దేవత లొక్క దృష్టితో - చూచుచుండిరే కన్నులు చెమరింప।
మంగళ సూత్రము కట్టునమ్మా - గౌరికి మెడలో శంకరుడు ॥

16. భగవంతుండే వరుండనగా - భక్త జీవుడే పెండ్లి కూతురు।
మంగళసూత్రమె భక్తి బంధము - అంతరార్థమును తెలియండీ ॥

17. భరించువాడే భర్తయగును - సర్వ భర్తయె పరమాత్మ।
భరింపబడే జీవుడు భార్య - సహస్రార బంధమె కళ్యాణము ॥

శివాయ మంగళం - సర్వ మంగళం - సర్వ మంగళా ధవాయ మంగళం।
భవాయ మంగళం - దత్త మంగళం - అనఘా ప్రియాయ నిత్య మంగళం ॥



చంద్రశేఖరా! దయాసాగరా! ... (దత్తస్వామి)

## (మార్కండేయ రక్షణ కీర్తన)

**33. మార్కండేయుని కాపాడుటకై - ఒకే ఒకే ఒక్క కాలితన్నుతో**
**కాలునే కూలదోసినాడె - కాలకాలాయ నమో హరహర!**
**(పల్లవి)**

1. శివ శివ భవ భవ హర హర శంభో - పాహిపాహియని శిశువాక్రందించ ।
పటపట లింగము పగిలిపోవగా - ఎర్రని అగ్నుల మెరుపులు ఎగిరెను ॥

2. పటపట కొరికెను దంతములుగ్రుడు - కన్నుల నిప్పుల వర్షము కురియగ ।
ఎంత పొగరురా నీకని అరచెను - గదిమి గర్జించె గుడ్లనురిమెనే ॥

3. సావిత్రి పొగడ నిన్ను నిచ్చితివె - పతియసువులను విధి యేమాయెను ।
నన్ను పొగడు శిశువందు విధినిష్ఠ? - ధర్మరాజు' వని ఆక్షేపించెను ॥

4. కాలి చుట్టుకొను కాలసర్పమదె - బుసలను కొట్టుచు ముందుకు వంగగ ।
యముని వక్షమున పదఘాతమాయె-పాహి పాహియని సురలు మొరపెట్ట ॥

---------

**34. కింకరోఽ స్మి తవ శంకర! నూనం**
**భక్తవశంకర! పాహి పాహి శివ! (పల్లవి)**

1. హిమాంశురేఖా ముక్తావళీవ - జూటజూట మకుటోపరి భాతి ।
ఉష్ణీషవస్త్ర శేషవదేషా - ధవళా తరళా గంగాధారా ॥

2. మణి దీధితి మత్కాల సర్పకుల - మిశ్ర నీలమణి హారచయ:కిమ్ ? ।
లలాటనయనం వహ్నిభిరరుణం - విభూతి రేఖా కుంకుమబింబమ్ ॥

3. పినాక పాణే! పాశుపతాస్త్రం - పార్థాయ దిశసి పరమోదార! ।
మునిశిశవేత్వం క్షీరాబ్ధిమేవ - గౌరీమేవచ దశకణ్ఠాయ ॥

---------

35.అన్నపూర్ణతో ఆసీనుడైన - ఆదిదేవుడా! ఆలకించవా
నన్నేలుమింక నారాయణ ప్రియ!-నాకెవరు దిక్కు నాగేంద్ర హార!
(పల్లవి)

1.వారణాసిలో విశాలాక్షితో - వేదపీఠమున వెలిగేటి దేవ! ।
జీవ భక్తులకు మాయలముడులను - తల్లి విప్పగా మోక్షమిచ్చేవు ॥

2.గంగలో మునుగ ముక్తులయ్యేరు - బ్రహ్మ జ్ఞానమె గంగానది యన ।
జలములమునిగెడి పశువులఁజూచెడి - మందస్మితముఖ ! పశుపతినాథ! ॥

3.జ్ఞానమె తేజము కాశి అర్థమదె - జ్ఞానప్రాప్తియె కాశీ గమనము ।
భక్త్యావేశమె గంగా స్నానము - పరమార్ధ దత్త! పరమేశ వేష! ॥

4.సర్వపాపహర ఈ భక్తి గంగ - నీ కరుణ హిమమె ప్రవహించెనదిగ ।
అంతరార్థమున పశుపతిని పొందు - బాహ్యార్థమైన పశుజన్మ పొందు ॥

---------

(ఉపమన్యువను పసిబాలుని అనుగ్రహించి పాల సముద్రమును ఒసంగిన కీర్తన)

## 36. చంద్రశేఖరా దయాసాగరా
## వామదేవా! నిను వర్ణించగలనా ?

(పల్లవి)

1. ఉపమన్యువనెడి తాపసబాలుడు - పాలు లేక విలపించె నాశ్రమమున ।
దిక్కుతోచని తల్లి పలికెను - సర్వేశ్వరునే అడుగు పొమ్మని ॥

2. అంతట బాలుడు బయలుదేరెను - దుర్గమారణ్య మార్గమందున ।
నాన్నా! శంకర! పాలనీయవా! - అన్న వాక్యమే మంత్రమాయెను ॥

3. ప్రళయ భయంకరుడైనను నీవు - కరిగిపోతివి కరుణార్ణవమా ।
యుగయుగ తపముల కందనివాడవు - క్షణమున ఎదురుగ నిలిచినావు ॥

4. ఫాలనేత్రము నుండియు కురిసెను - వేడి వేడి కన్నీటి ధారలు ।
పాలబుగ్గల పసివాని cజూచి - నాన్నా రమ్మని కౌగలించితివి ॥

5. తొడను కూర్చుండ పెట్టుకొంటివి - చేతిలోనికే పరుగున వచ్చెను ।
పాలసముద్రమె బాలున కీయగ - నీ కరుణ cజూచి అసురులె ఏడ్చిరి ॥

---------

(పార్థునికి పాశుపతాస్త్రము అనుగ్రహించిన కీర్తన.)

37. బయలుదేరినాడే - బోయవేషముల
పార్థునితోడ యుద్ధముచేయగా
పార్వతితో పరమేశ్వరుడు (పల్లవి)

1. కైలాసము వీడి కదలివచ్చినాడే - కలకలనవ్వేడి కలికి వెంటరాగ ।
మందాకిని తట మందగమనమున-మందహాసమున భక్త మందారుడు ॥

2. అడుగులు వేయుచు గంభీరముగా - ఎర్రని జటలవె ఎగురుచుండగా ।
చేతుల నూపుచు వీరాధి వీరుడు - మృగములరాజగు సింహము రీతిగ ॥

3. శిరసు చంద్రకళ పక్షి యీకెగను - ఫాలనయనమె కుంకుమ బొట్టుగ ।
ఉరగ భూషణములు పూసలదండలు - మారిపోవ శివ కోయరాజతడు ॥

4. ఆదిదేవుని అడుగుల బాటను - హిమగిరి వనమదె అప్పటికప్పుడె ।
పుష్పములరాల్చి పూలబాటగా - అర్చించెనట అనఘా ప్రియుని ॥

5. అతిధీరముగా అతి విలాసముగా - వామదేవుని నడకల సొగసులు ।
తనివితీరగా ఆలోకించిరి - ఆకాశమందు అప్సరసలట ॥

6. అనవసరముగా రెచ్చగొట్టియు - ఓడించిమరల గెలిపించి నరుని ।
అనుగ్రహించెనదె పాశుపతమిచ్చి - అపార కరుణా సాగరుడతడే ॥

---------

(శివ పంచాక్షరీ మహిమ వర్ణనము.)

38. ఓం నమః శివాయ ఓం నమః శివాయ ।
పంచాక్షరి యిది పరమ పావనము ॥ (పల్లవి)

1. పంచభూతములపై ఆధిపత్యమును – ప్రసాదించగల మహామంత్రము ।
సుందర కవితా చాతుర్యరీతి – ననుగ్రహించెడి మహా మంత్రము ॥

2. వేదాంత జలధి మధనామృతమగు – జ్ఞానమునిచ్చెడి మహామంత్రము ।
సర్వ విక్షోభ ప్రశమన కరమై – మనశ్శాంతినిడు మహామంత్రము ॥

3. అష్టసిద్ధులను అవలీలగాజేయు – శక్తినిచ్చెడి మహామంత్రము ।
చక్రాలదాటి సహస్రారమున – శివుని c జేర్చెడి మహామంత్రము ॥

4. ఆదిదేవుని అంఘ్రి పద్మముల – భక్తి నొసగెడి మహామంత్రము ।
నిష్ఠానిశ్చల యమనియమాసన – ధ్యాన యోగకర మహామంత్రము ॥

5. సంసారవాసనా విషయధ్వంసక – కామదహనమీ మహామంత్రము ।
అనన్యమద్భుత వైరాగ్యమిచ్చు – సర్వ పాపహర మహామంత్రము ॥

(శ్రీ వాసుదేవుడు తన వేణువుపై ఈ గీతమున శంకరుని స్తుతించినాడట.)



39. శఙ్కరాయతే – లోక – శఙ్కరాయతే
వన్దనానిమే – దేవ – వాసుదేవస్య (పల్లవి)


1. ఫాలలోచనం – తవహి – మే సుదర్శనం ।
శూలమేవ తే – తిలక – మూర్ధ్వ పుండ్రకం ।

నీల కంఠ ! తే - భాతి - కంఠ నీలిమ ।
విస్తరాన్మహో - మమహి - దేహ నీలిమ ॥

2. ఫాల చక్షుషా - దగ్ధ - పద్మసాయకం ।
సాదరాక్షిణా దృష్ట - పద్మ సంభవం ।
ప్రేమ వీక్షణా - లోల - పద్మలోచనం ।
త్వాం త్రిలోచనం - దేవ - సంస్మరామ్యహమ్ ॥

3. నటన పణ్డిత ! - స్ఫురతి రమ్యతాణ్డవమ్ ।
చిత్రమణ్డలం - భ్రమణ లోల కుణ్డలమ్ ।
ఉరగ మణ్డన! - స్ఖలిత ధర్మదణ్డనమ్ ।
దనుజ ఖణ్డనం - విజిత భారతీ భణ్డనమ్ ॥

(శివుని ఆత్మలింగ ప్రభావ కీర్తన).



40. శివుని లింగము-భవుని లింగము ।
హరుని లింగము-ఆత్మలింగము
అదిగొ చూడుడు-అనుభవించుడు।
అమర దుర్లభా-నంద ముక్తిని । (పల్లవి)

1. సృష్టిపాలన ప్రళయమూలము - ఆదిదేవుని ఆత్మలింగము ।
అద్భుతంబగు శుద్ధతేజము - దేవదేవుని ఆత్మలింగము ॥

2. ఆ మృకండుజ ప్రాణదానము - అమరనాధుని ఆత్మలింగము ।
మృత్యుదేవుని ప్రాణఘాతము - కాలకాలుని ఆత్మలింగము ॥

3. చంద్రరేఖను కల్గినట్టిది - పార్వతీపతి ఆత్మలింగము ।
మూడు అడ్డపు భస్మరేఖల - నీలకంఠుని ఆత్మలింగము ॥

4. గంగ జలముల సదభిషిక్తము - గరళ కంఠుని ఆత్మలింగము ।
మధ్య కుంకుమ భ్రాజమానము - వామదేవుని ఆత్మలింగము ॥

5. సృష్టి చేయగ ప్రథమకామము - సుందరేశ్వరు ఆత్మలింగము ।
శక్తి రూపము సత్తరంగము - సంగమేశ్వరు ఆత్మలింగము ॥

6. వేద జలధుల మధన దక్షము - కాశికాపతి ఆత్మలింగము ।
ఖలుల ద్రుంచును సురల బ్రోచును - కాల భైరవు ఆత్మలింగము ॥

7. కామదేవుని కాల్చివేసిన - సోమనాధుని ఆత్మలింగము ।
ఆ గజాసురు కుక్షిజీల్చిన - భీమశంకరు ఆత్మలింగము ॥

8. కాలపాశము నడ్డుపెట్టిన - మహాకాలుని ఆత్మలింగము ।
సాయమందున నాట్యమాడెడి - నాగేశ్వరుని ఆత్మలింగము ॥

9. అర్ధరాత్రిని ఉద్భవించెడి - శ్రీ గిరీశ్వరు ఆత్మలింగము ।
అన్ని అఘముల కాల్చివేసెడి - రామేశ్వరుని ఆత్మలింగము ॥

10. భ్రాంతినంతయు రూపుమాపెడి - వైద్యనాధుని ఆత్మలింగము ।
త్రికరణార్పణ సేవ్యమానము - త్రియంబకేశు ఆత్మలింగము ॥

11. కేళితాండవా నంద లోలము - కేదారపతి ఆత్మలింగము ।
కృష్ణుడెప్పుడు పూజ జేసెడి - ఘృష్ణీశ్వరుని ఆత్మలింగము ॥

12. పాశుపతమును పార్ధునకొసగు - పరమేశ్వరుని ఆత్మలింగము ।
తిన్నడొసగిన కన్ను గలిగిన - వ్యోమకేశుని ఆత్మలింగము ॥

13. పాలధారల స్నానమాడెడి - పశుపతీశుని ఆత్మలింగము ।
పెరుగు ముద్దలు జాలువారెడి - శర్వదేవుని ఆత్మలింగము ॥

14. గోఘృతంబుల తడిసినట్టిది - గోకర్ణపతి ఆత్మలింగము ।
ఫలరసంబుల తీర్థమాడిన - చంద్రశేఖరు ఆత్మలింగము ॥

15. మహిషవాహుని మట్టుఁబెట్టిన - కాళికాపతి ఆత్మలింగము ।
నారసింహుని నిలువరించిన - శరభేశ్వరుని ఆత్మలింగము ॥

16. దక్షశిరమును తుంచివేసిన - వీరేశ్వరుని ఆత్మలింగము ।
త్రిపురాసురుల మట్టి కలిపిన - త్రిలోక శాసి ఆత్మలింగము ॥

17. ఆంజనేయుడు మోసితెచ్చిన - కైలాసపతి ఆత్మలింగము ।
గణేశుడెత్తి జార విడిచిన - నందివాహుని ఆత్మలింగము ॥

18. క్షీరజలధిని శిశువుకొసగిన - స్కందజనకుని ఆత్మలింగము ।
హాలహలమునె ఆరగించిన - కాలకంఠుని ఆత్మలింగము ॥

19. గౌరితపమును పరీక్షఁజేయు - హాటకేశ్వరు ఆత్మలింగము ।
ప్రమధ గణముల నృత్యలోలము - వృషభేశ్వరుని ఆత్మలింగము ॥

20. నాదసాగర గాన మోదము - వేదవేద్యుని ఆత్మలింగము ।
తాండవంబున చిందులేసెడి -చిన్మయేశుని ఆత్మలింగము ॥

21. స్వప్రకాశము స్ఫటిక విమలము - తారకేశుని ఆత్మలింగము ।
మెరుపుచుక్కల రసోజ్వలమగు - పావకాక్షుని ఆత్మలింగము ॥

22. జ్ఞాన నేత్రపు కంటి పాపయె - పరాత్పరుని ఆత్మలింగము ।
పంచాక్షరిని పలుకఁజేసెడి - పంచాననుని ఆత్మలింగము ॥

23. గొల్లభామకు వెనుక నడిచిన – కోటీశ్వరుని ఆత్మలింగము ।
భక్తుల కర్మ ముడులు విప్పెడి – విశ్వేశ్వరుని ఆత్మలింగము ॥

24. విశ్వమంతయు నాక్రమించిన – స్వయంభు విభుని ఆత్మలింగము ।
అష్టసిద్ధుల నతిశయించెడి – ఓంకార శివు 'ఆత్మలింగము' ॥

25. అష్టదరిద్ర మంతము జేయు – అగ్నిలోచను ఆత్మలింగము ।
అష్టసిరులను అందించెడిది – హిరణ్యేశ్వరుని ఆత్మలింగము ॥

26. ఆరోగ్యకర మాయుష్కరము – అమరేశ్వరుని ఆత్మలింగము ।
భయమును బాపి ధైర్యమునిచ్చు – వజ్రేశ్వరుని ఆత్మలింగము ॥

27. పాండిత్యమును ప్రసాదించెడి – నాసికేశ్వరు ఆత్మలింగము ।
కవితాశక్తి ధారనిచ్చెడి – కాలాంతకుని ఆత్మలింగము ॥

28. సంతానమును సుఖమునిచ్చెడి – గణేశ గురుని ఆత్మలింగము ।
అపమృత్యువును ఆపివేసెడి – కాలాంతకుని ఆత్మలింగము ॥

29. అర్జున రథము ముందు నడచెడి – విజయేశ్వరుని ఆత్మలింగము ।
శిబి పరీక్షను చేసినట్టిది – కపోతేశ్వరు ఆత్మలింగము ॥

30. వ్యాఘ్రమునెక్కి మహిషిఁజంపిన – మణికంఠ గురు ఆత్మలింగము ।
విషయవిషమును విరుగుడుఁజేయు – శేషహారుని ఆత్మలింగము ॥

31. అద్వైతమత భాష్య వాదము – ఆది శంకరు ఆత్మలింగము ।
మండనమిశ్రు నోడించినది – వృషకేశుని ఆత్మలింగము ॥

32. సర్వజ్ఞ పీఠమెక్కి వెలిగిన – శృంగ గిరీశు ఆత్మలింగము ।
దత్తగురువే కౌగలించిన – కేరళ శివుని ఆత్మలింగము ॥

33. దత్త శివునికి హృదయమందున – సృష్టి చేయగ మొదట పుట్టిన ।
సంకల్పమగు శక్తి వీచియె – అనఘాకృతియే ఆత్మలింగము ॥

41. కాలకంధరా ! ఇదె కార్తీక దీపం
నాగాభరణా! ఇది నా ప్రాణదీపం
భక్తి తైలమై జ్ఞానమె వత్తిగ
వెలిగింది దేవ! నీ కోసమేను (పల్లవి)

నా బాష్పధార - గంగా జలమై । గద్గద గళమే - డమరు నాదమై ।
తనువున కంపమె - శివతాండవమై । (నను) నీ పాదధూళి - కణమై పోనీ ! ॥

అహంకారినై - పాపాత్ముడినై । పతితుడనైతిని - పరమేశా ।
నీవె కాదన్న - నేనేమి చేతు । నీ పదముల పడి ఏడ్చెదను ॥

నాథ! నీవుండ - అనాథుడనైతి । కరుణార్ణవమా - కదలి రావేల ?
(నీ) జ్ఞానాగ్ని నేత్ర - శిఖలో కాలెద । (నను) నీ దయా గంగలో-కలిసిపోనీ ! ॥

ఏనాటికైన - నీవాడ నేను । నిను వీడి బ్రతుక - లేనీ కలిని ।
నా ప్రాణనాథ - నీ చరణమందు । నా ప్రాణదీపం - ఆరిపోనీ ॥

---

42. కాశీ వాసా! కాలభైరవా!
కరుణించవేల? కాలకంధరా (పల్లవి)

1. విషయవాసనలు విషసర్పములై - కాటువేయగా నేనేమి చేతు ।
హాలాహలమునె మధురామృతముగ - త్రాగిన దేవా! కాపాడరావా? ॥

2. కామాది గుణములు కలి రాక్షసులు - క్రమ్ముకొనిరి నను నేనేమి చేతు ।
కాముని త్రిపురుల చూచి బూడిదగ - చేసిన దేవా! చేదుకొనరావా ॥

3. చింతల పలుగుల పోటుల చిత్తము - చూర్ణమయ్యెనుగ నేనేమి చేతు ।
అట్టహాసమున జగముల చూర్ణము - కావించుదేవా! కరుణించలేవా ॥

4. ఏకాగ్రతతో ఏక దృష్టితో - నినుఁ జూడలేను నేనేమి సేతు ।
ఏకాద్వితీయ హేదత్త దేవ! - మదన దాహక! మాంపాహి పాహి ॥



## 43. శివ తాండవ కీర్తన

1. కైలాసమందు - కలవర మాయెను । చూడవె పద్మా నా కొండనెక్కి ।
శివదత్తుని సుందర నృత్యమదే । మధ్య మధ్య నదె రుద్ర తాండవము ॥

2. విష్ణుదత్తుడగు నాతో నృత్యము - చూడ వచ్చెనదె బ్రహ్మ దత్తుడును ।
ప్రళయ కాలమున ఇరువురమగుదుము - శివదత్తునిలో ఐక్యము చివరకు ॥

3. ఒకడే దత్తుడు పరమబ్రహ్మము - త్రిమూర్తులాయన త్రిగుణ వేషములు ।
ఊహవిశ్వ రచనా వ్యూహమీవు - ఊహసుందరివి అనఘవు పద్మా ! ॥

4. మధుమతి! లలితవు! దుర్గవు! కాళివి - రాజరాజేశ్వరివి ప్రధమోహవు ।
వాణియు లక్ష్మియు గౌరియు నీదగు - ముచ్చట గొలిపెడి ముద్దువేషములు

5. అనసూయాత్రులు ఆనందముతో - ఆలోకింపగ ఆసీనులైరి ।
ఋక్ష పర్వతము నందున వారికి - దత్త పుత్రునిగ దత్తుడు నిలచెను ॥

6. తకధిమి తకధిమి నంది మృదంగము-ప్రమధ గణంబుల వాద్యనాదములు ।
నర్తనలోలుడు నటరాజు శివుడు - తాండవమాడెను దత్తాత్రేయుడు ॥

7. పదములకదనము వడివడిగాబడి-బహువిధ భంగిమ లంగములొప్పగ ।
అటునిటు నెత్ర[illegible] చూపుల ద్రిప్పుచు - పాణి పద్మముల ముద్రల చూపుచు ।

8. గంతులువేయగ కాలికి చుట్టిన-కాల సర్పమదె కస్సుబుస్సుమన ।
గజ్జెల సవ్వడి ననుసరించెగా - కాలకంఠుని విచిత్ర నాట్యమున ॥

9. శ్రీశైలరాయుని శివతాండవమున - చిందుల అందము లేమందునె చెలి!
అప్సరసలె తమ నాట్యమేలయని - సిగ్గుతో తలల వంచిరి చూచుచు ॥

10. కాశీపురపతి కాలిగంతులవె - కంపించె శేషుడల్లాడెను ధర ।
అదిరి దిక్కరులు కుంభస్థలముల - తొండములెత్తుచు ఘీంకరించినవి ॥

11. కాలభైరవుని కరాళ వక్త్రము - ఫాలాక్షి వహ్ని దీధితి మెరుపుల ।
అట్టహాసముల చేయగ ప్రాణులు - గడ గడ వణుకుచు పరుగులెత్తిరే ॥

12.శివశివ భవ భవ శంభో! హరహర! - అనుచు మహర్షుల ఆర్తనాదములు।
మిన్నుముట్టినవి శరణాగతితో - శాంతింప జేయ ఆ తాండవమును ॥

13. కాలకంఠుడదె రుద్రతాండవము - చేసెను త్రిప్పుచు ఢమఢమ ఢక్కను ।
కైలాసాచల శిలా స్ఫటికములు - విస్ఫోటనముల బీటలు వారెను ॥

14.విశ్వేశ్వరతను విభూతి చిందెను - వెచ్చ వెచ్చనిది పరమపావనము ।
నుదుట ధరింపగ ఇంద్రాదులంత - నక్కి నక్కి అట సంగ్రహించిరే ॥

15.నందీశ్వరుడదె రంకెలు వేయును - గర్జింతురదిగో! ప్రమథగణంబులు ।
చిందులు తొక్కెను చిరుత గణేశుడు - మయూర వాహనుడాడె మైమరచి ॥

16.ద్వాదశ లింగము లుజ్జ్వలమయ్యెను - గంగ పరవళ్ళు తొక్కుచు పారెను ।
నాగాభరణములాడె నాట్యమును - కంపించె చంద్ర కళయును సొగసుగ ॥

17.గంగాధారల చినుకుల జల్లుల - చంద్ర రేఖ హిమ బిందువులెగురగ ।
రెండు కన్నులను చల్లని చూపుల -ఆనంద మొకసారి వెలయు ॥

18.ఫాలాగ్ని చక్షు రుద్రాగ్ని శిఖలు - ఎర్రని కాంతులు చిమ్ముచుండగను ।
అహి భూషల పుత్కారములందున - రుద్ర తాండవము చెలగునొకసారి ॥

19. ఎర్రని జటలెగురగ పంచాస్యుడు – అట్టహాసముల తాండవమందున ।
ఎర్రజూలు ఎగురగ పంచాస్యుడు – దూకి గర్జించు రీతిగ ఁదోచెను ॥

20. శేషుని సహస్ర ఫణముల దొర్లుచు – భూగోళమాడె బంతిని పోలుచు ।
దానిని నిలుపగ వేయి పడగలను – రొప్పుచు తిరిగెను పాదఘాతముల ॥

21. భంభం నాదము లంబరమంటగ – శంఖ ధ్వనులను ప్రమథులు చేసిరి ।
అప్సరసలాడిరీక్షించి నాట్య – నవ్య భంగిమల నేర్చుకొనగ దివి ॥

22. చుక్కలు రాలెను ముక్కంటి చూపు – వర్షించు విస్ఫులింగములంటగ ।
సూర్యదేవుడును చిటపట లాడెను – ఏడు గుర్రములు సకిలించి నిలచె ॥

23. శాంత నృత్యముల వీణలు మీటుచు – నారదతుంబురు లెగురుచు పాడిరి ।
రుద్రతాండవము లందున భయపడి – కల్ప వృక్షముల చాటున దాగిరి ॥

24. అదురుచు బెదురుచు పరుగులెత్తుచును – ఆక్రందించిరి అసురేశ్వరులే ।
హరహర శంభో పాహి పాహియని – ప్రణతుల ఁజేయుచు సాష్టాంగముగా॥

25. నటనములందున పదముల మృదుమృదు –నూపుర ఝలఝల రవములు చిందగ ।
సుందరేశ్వరుని శిరసున గంగా – లహరీ ధ్వనులవె తాళములాయెను ॥

26. ఎగురుచు దూకుచు వంగుచు లేచుచు – మెలికలు దిరుగుచు వక్రభంగిమల।
చంద్రశేఖరుడు తాండవమాడెను – తళ తళ మెరిసెడి తెల్ల నాగు వలె ॥

27. హిమాలయాచల మందున దూకెడి – తెల్ల మంచుపులి విద్యుద్రయముగ ।
వామదేవుడదె తాండవ ధాటిని – అంగ భంగిమల చకచక మార్చెను ॥

28.ఒకసారి మంద మధుర స్మితుడగు - ఒకసారి అట్టహాస గర్జనుడు ।
మాధుర్యమొకచో రౌద్రంబొకచో - అమృత హాలహల పారవారముగ ॥

29.గౌరిముఖ పూర్ణేందు బింబమును - చూచిన వెంటనె హరుడుప్పొంగెను ।
అంగములాడగ నృత్యము చేసెను - పున్నమి రాతిరి పొంగిన జలధిగ ॥

30.గౌరమ్మ కూడ నృత్యము చేసెను - కొంతకాలమట శివునితో గూడి ।
తాండవధాటికి అలసి కూర్చుండె - స్విన్నావయవము లదురుచు నుండగ ॥

31.నీలలోహితుని నిరుపమ తాండవ - మానందార్ణవ మవధులు లేనిది ।
నా విశ్వరూప దర్శన సమమది - చూచువారలకు జన్మ ధన్యమగు ॥

32.రుద్రాక్ష హార వలయము లురమున - గలగల రవములు చేయుచునుండగ॥
వాసుకి గళమున నర్తించె పడగ - మణిదీధితులవె నృత్యము చేయును ॥

33.ఒకచో ఢక్కను కొట్టును తిప్పుచు - ఒకచో శూలము తిప్పుచు తిరుగును ।
ఒకచో చూపును రిక్త హస్తముల - నాట్య ముద్రలను నటరాజు శివుడు ॥

34.నారాయణ ప్రియుడతడే పద్మా ! - నంది వాహనము గంతులు వేయగ ।
మెడలో పదముల గల గజ్జెలతో - గల గల శబ్దము కర్ణ ప్రియమదె ॥

35.నటన మనోహరుడెంత సుందరుడు - దిష్టి తగులునని పుర్రెల మాలల ।
సర్ప భూషలను ధరించునీశుడు - కాముని కీర్ష్యను పరిహరింపగా ॥

36.కాముని దగ్ధము చేసెనందురిల - వట్టి మాటయది సుందరేశ్వరుని ।
అందము చూసిన స్మరుడె చేసుకొనె - ఆత్మ హత్యనే తగుల బెట్టుకుని ॥

37. అతడే కనకా భరణముల దాల్చ - పురుష మోహనుడ నేనె మోహినిగ ।
మారిమోహమును పొందితి కలిసితి - మణికంఠునికే జన్మ నిచ్చితిని ॥

38. నన్నుజూచి మునులెత్తిరి జన్మల - గోపికలుగ పురుషులకె మోహము ।
నా అందము కలిగించె నాకె అది - శివుని జూడగా కలిగెను పద్మా ॥

39. ఋషుల హృదయముల వికార హేతువు - నేనైతిని గద నా పాపమునకు ।
శిక్షగ నాకే ఆ వికారమే - కలిగెను కర్మ ఫలంబులు తప్పవు ॥

40. ఆది దేవునిది అద్భుత తాండవ - మవలోకించిన భరత మహర్షియు ।
నాట్య శాస్త్రమును వ్రాసె శంకరుడు - నాట్యాధి దేవుడనగ దత్తుడే ॥

41. హావ భావముల నభినయించుచును - ఆడుచున్నాడు ఆది దేవుడదె ।
చూడుము పద్మా! ఎంతో పుణ్యము - చేసిన వారికె లభ్య మీ ఫలము ॥

42. నీలకంఠుడదె నిర్మల హృదయుడు - నిష్కానియతుడు నిశ్చల చిత్తుడు ।
కరుణా సాగరు డత్యుదారమతి - ఆత్మ సౌందర్య మపారమతడిది ॥

43. రావణుడడిగిన పార్వతి నిచ్చెను - ఉపమన్యువడుగ క్షీరాబ్ధినిచ్చె ।
భస్మాసురునకు తననే భస్మము - చేయు వరమిచ్చె ప్రేమ సముద్రుడు ॥

44. శివుని కళ్యాణ గుణ రూపములను - ఆదిశేషుడును వర్ణించలేడు ।
అతడి పొందుకై ఎంత తపించెను - పార్వతి దానిని బట్టియె తెలియును ॥

45. నీ మొగుడు నేను నిజమే పద్మా - నా మొగుడు శివుడు మోహిని నైతిని ।
శివుడు తండ్రిగా నేను తల్లిగా - నా సుతుడు బ్రహ్మ గురువుగ నగుదుము ॥

46.ఒక్కడె దత్తుడు వాని భావములె - గుణత్రయముగా త్రిమూర్తు లైతిరి ।
భావమె రూపము దాల్చె నూహయది - గుణమన భావమె గుణమే రూపము॥

47.ఒక్కడె మనుజుడు మూడు భావముల - నున్న రీతిగా ముగ్గుర ముందుము ।
సృష్టి స్థితి లయ కర్మ భావముల - త్రిమూర్తులనగా త్రిగుణ భావములె ॥

48.ఊహించునపుడు బ్రహ్మ దేవుడన - ఊహను నిల్పగ విష్ణుదేవుడన ।
ఊహనాపగ రుద్ర దేవుడన - ఒక్కడె దత్తుడు మూడు నామముల ॥

49.ఒకచో నొక్కొక మూర్తి గొప్పయగు - మిగిలిన యిరువురు తగ్గియుందురిట ।
ఈ భేదమంత క్రీడా వినోదము - పరమార్థములో ముగ్గురు ఒక్కడె ॥

50.ఆడేదినేను చూచేది నేను - నా ఆట నేనే ఆనందింతును ।
ఆనందించుట కొరకై భేదము - మాయా బలమున కల్పించెదనిట ॥

51.మూడు భావముల త్రిమూర్తులైతిని - నానా భావము లయ్యెను జగతిగ ।
దత్తైక్యముతో త్రిమూర్తులుందురు - దత్త భిన్నముగ జగములు వెలుగును ॥

52.దత్తాధారము జగత్తు భిన్నము - నేతి నేతియని శ్రుతియిదె చెప్పును ।
పీటపైన ఘటమున్నది కానీ - ఘటమందు పీట లేదని తెలియుము ॥

53.త్రిమూర్తులందున వ్యాపించియుండు - దత్తుడు తీగెలో విద్యుత్తు బోలి ।
విద్యుత్తు తీగె తీగె విద్యుత్తు - మేమే దత్తుడు దత్తుడే మేము ॥

54.తాదాత్మ్యమున్న భావమె త్రిమూర్తి - తాదాత్మ్య హీన భావమె జగత్తు ।
భావరహితుడె నిర్గుణ దత్తుడు - భావము చీమగ నున్నను లేనిదే ॥

55.జగత్తులున్నను లేకున్న నొకటె – అద్వితీయుడే దత్తుడు బ్రహ్మము ।
గుణమన చీమయె నిర్గుణుడెప్పుడు – నిర్గుణ సగుణము లద్వితీయములె ॥

56.ఆహా ! తాండవమెంత రమ్యమది – బాహ్యాత్మలలో సుందరుడు శివుడు ।
సుందరేశ్వరుడు వాని తాండవము – కాకుండనెట్లు సుందర మయముగ ॥

57.పంచ చామరము ఛందస్సు నందు – ఏవిధి పదముల గంతులు వినబడు ।
ఆ విధి పదముల గంతులు వినబడు – నూపుర రవములు కర్ణ పేయములు॥

58.కాళియ మర్దన మందున నేనును – శివ తాండవమును చేసి చూపితిని ।
శివతాండవమును చూసిన పిమ్మట – అట్లు చేయమది కోరిక కల్గెను ॥



(లలితా దేవి కీర్తన)

44. అమ్మా అమ్మా ఓ లలితమ్మా । అమ్మా అమ్మా ఓ లలితమ్మా ।
శక్తివయ్యు నిరహంకారిణివే । వాణివి లక్ష్మివి గౌరివి అనఘువు ॥
(పల్లవి)
దత్తాంకపీఠా విరాజమానా !

నీ కనుబొమలవి కదలగచేయును । సృష్టి స్థితిలయములనే దత్తుడు ।
పరబ్రహ్మమును సింహాసనమున । ఓ అధిష్టాన దేవతా!ప్రణతి ॥

కాపాడు తల్లి! కరుణించవమ్మ । నీ ఆజ్ఞ లేక దత్త మౌనమే ।
శివుడు దాగుకొనె తరంగరూపిణి! । లింగాకృతి నిను నర్చించమనుచు ॥

లలిత నాడులను ఆవేశించిన । చైతన్య శక్తి లలితయందురిల ।
ఆదిజీవుడవు ప్రథమోహవుగా । తపించు ఊహకు దాసుడు దత్తుడు ॥

( మహిషుని చంపిన కనకదుర్గా కీర్తన.)



## 45. విజయపురాచల కాంచన దుర్గా
## తాండవ మండలి చిందులవే ॥ (పల్లవి)

1. మహిషునిఁ జంపిన రోషము శాంతించని కారణమున గంతులతో ।
కరముల శూలము ( దిప్పుచు చుట్టును విద్యుద్దీధితులుప్పతిలన్ ।
కనకాభరణములెగురగ, గాజుల గలగల మోతల వెల్లువలో ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మండలి చిందులవే ॥

2. గిరగిర ఁదిరుగుచు, ముందుకు దూకుచు, పక్కలకెగురుచు నృత్యములో ।
భగభగ మండెడి నిప్పుల కణికెలు రాలగ త్రిణయన దృష్టులతో ।
వైశాఖ దివస మధ్యాహ్నపు వడగాలులవడి ఉచ్ఛ్వాసములన్ ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మండలి చిందులవే ॥

3. క్రోధ విలజ్జన తాడిత నాగ కులంబుల మెలికల దూకులతో ।
అవయవ వీచికలాడగ రక్తము పొంగగ ఎఱ్ఱని వెలుగులతో ।
కుంకుమ తిలకము స్వేదజలంబుల రేఖలుగానగు ఫాలముతో ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మండలి చిందులవే ॥

4. ముడి విదిలింపులు సడలగ, విరబోసిన కేశములవె పాయలుగా ।
ఎగిరెడి నల్లని త్రాచులు, మహిషుని అసు పవనంబుల మ్రింగెడిగా ।
ముఖమున రొప్పుల శ్వాసలు కస్సుమటంచును బుసబుసలైచెలగన్ ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మండలి చిందులవే ॥

5. పదములనందెలు వెండివి మెండుగ ఘల్లు ఘల్లుమని శబ్దములన్ ।
పదపదమందున చేయగ నసురుల బండల గుండెలు ఖండములై ।
దితిసుత రక్తము ఎగురుచు చిందుచు బిందువులై ముఖమందు పడన్ ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మండలి చిందులవే ॥

6. కులుకుచు శూలము నాడించుచు, కుచపర్వత కంపము లింపులుగా ।
పరవశమొందిన దత్తుడు చూడగ ప్రణయము పొంగగ సన్నిధిలో ।
నిలువగ చూచెను మధురస్మితయై శాంతించెను శాంతించెనుగా ।
విజయపురాచల కాంచన దుర్గా తాండవ మందలి చిందులవే ॥

---

(సుబ్రహ్మణ్య స్వామి వారు శ్రీ దత్త భగవానుని శిష్యులే కాదు సాక్షాత్తు దత్త స్వామి యొక్క బాహ్య వేషధారియే. నాగులచవితి నాడు స్వామి 'పున్నాగవరాళి' రాగంలో ' ఉరగేశ వందనం' అని కీర్తించారు.)

46. శ్రీహరి శయ్యా! శివుని హారమా! - వాసుకి నామా! ఓ ఆదిశేషా !
పుట్టలో నున్నట్టి పుణ్యాల మూర్తీ! -నాట్యమాడుమా నాగేంద్ర స్వామి!



ఉరగేశ వందనం - భుజగేశ వందనం ।
ఫణిరాజ వందనం - నాగేంద్ర వందనం ॥ (పల్లవి)

1. తరనానవానవం తరనానవానవం - అనురాగనాదమే నిను లేపునయ్యరో ! ।
బుసకొట్టి దూకగా పరుగెత్తు పాపమే-ఇక పాలు త్రాగుమా శ్రిత రక్ష సేయుమా ॥

2. బహువక్ర యానమా! మెరిసేటి నాగమా! - శిరమందు రత్నమే వెలిగేను దైవమా! ।
ననుబ్రోవలేవవా తలవిప్పి ఆడవా-అభయమ్ము నీయవా అహిరాజ ! వందనమ్ ॥

3. మహినెపుడు మోతువే శ్రమనంతసైతువే - హరిశయ్య వైతివే శివకంఠ హారమా ।
నినుపూజ సేయుచో స్థిరయోగ లబ్ధియౌ-ఫణినాథ! పాహిమాం అహిదేవ! రక్షమామ్ ॥

4. కరుణా సముద్రమా! వినుమయ్య నా మొరన్-బహు పాప రూపినై ఇలనుంటినాదొరా!।
బుసచిమ్ము జ్వాలతో అఘమెల్ల భస్మమౌ - నను పావనాత్మగా నాగేశ! మార్చుమా! ॥

5. బలరామ దేవుడా! బలమంత నీదెగా - హరి నీకు తమ్ముడై పదమందు మ్రొక్కెనే ।
రఘురామ సేవలో - నినుమించి లేరుగా-నిదురించలేదుగా నిలుచుండి లక్ష్మణా ! ॥

6. భువిలో పతంజలీ ! నవయోగ శాస్త్రమే-నీ ముఖమునుండియే వెలువడెను దేవరా ! ।
వ్యాకరణ భాష్యమే పలికితివి పండితా! - గురుదత్త దేవుడా! ఫణి బాహ్య వేషుడా ! ॥

7. గురులక్ష్మణాకృతీ ! రచియించినావుగా - హరిభక్తి భాష్యముల్ కలిలోన నాయనా ! ।
కరుణించవేలరా కమనీయ రూపుడా - కలమైతి పాటకున్ కవి నీవె దైవమా ! ॥

8. నీవాడు నేనెరా నావాడు నీవెరా - గతి నీవు మాత్రమే గతి వేరు లేదురా ।
దయఁజూపరానిచో దయ చేసి నాకికన్ - విషమైన నిమ్మురా నా తండ్రి శేషుడా ॥

9. హరిదేహమంతయున్ నీ మీదనుండగా - ఆనందవార్ధిలో మనమందు తేలుచున్ ।
వేవేల పడగలే కంపించుచుండగా - క్షీరాబ్ధినుంటివే క్షీర ప్రియుండవై ॥

10. జగమంత స్వామి!నీ బుసమాత్రమే కదా-తలనుంచి మోయుచున్ పాలించుచుంటివే ।
బుసలోని జ్వాలతో జగదంత మౌనుగా - ఫణిరాజ! నీవెగా శ్రీ దత్త బ్రహ్మమే ॥

11. ఒకసారి దూకుతో ఒకసారి మెలికతో - ఒకసారి వంపుతో ఆడేవు సొంపుగా ।
నీ నాట్యమందునె అందాలు చిందునే - తల మీది రత్నమే కిరణాలు చిమ్మునే ॥

12. పాతాళ నాయకా! నే తాళ జాలరా - రక్షింప రమ్మురా నిను విశ్వసింతురా ।
నీవె కాదన్నచో నేనేమి చేతురా - నా బాష్పవృష్టిలో నీ పుట్ట కరుగురా! ॥

13. పాలారగించరా పాపాల కాల్చరా - పరమేశ్వరా! హరా ! ఫణిలోక నాయకా! ।
రోగమ్ము ఁబాపరా యోగమ్ము నీయరా - నారాయణాశ్రయా నాగేశ్వరా దొరా ! ॥

14. చైతన్య శక్తియౌ కుండలిని నీవెగా - అనఘయను పేరుతో పరమాత్మ దేవిగా ।
చక్రాల దాటెదవు వంకరగా పోవుచున్-గెలిచెదవు మాయతో మాయలను సర్పమా! ॥

15. చంపెదవు కచ్చతో పగబట్టి దుష్టులన్ - కాచెదవు దీక్షతో శ్రితులైన శిష్టులన్ ।
ఓ నాగ నాయకా! ఒకసారి చూడుమా - శరణార్థి నేలుమా మణిదీప భోగమా! ॥

16. అలవోలె దొర్లుమా తల విప్పి పొర్లుమా - తళ తళ మెరుపులా నాట్యమాడేవుగా ।
హిమశైల గంగలా దూకేవు నాగమా - అలలయ్యె మెలికలే ముత్యాల సరముగా ॥


17. జగదాది సృష్టికై ప్రధమోహ నీవెగా - శివలింగ రూపివై చైతన్య శక్తివై ।
ప్రచలత్తరంగమై జగదాద్యరంగమై - జ్ఞానులకు బుద్ధిలో భాసింతు వెప్పుడున్ ॥

18. నిను నాగ దేవతా బిగి కౌగిలింతలో - పెనవేసి ఆడెనే సొరబూరనూదగా ।
నటరాజ పార్వతీ నవనాట్యమాయెనే - రససాగరంబులో అలలయ్యె మీరలే ॥

19. మెలివేసి కొంటిరే అనురాగ పాశముల్ - వలపంత చూపుచున్ పలుమార్లు ఆడిరే ।
తలలందు రత్నముల్ తళతళా వెలుగులన్-విరజిమ్ము చుండగా నవకాంతి చక్రముల్॥

20. బహునాట్య రీతులన్ శ్రమఁజెందినావుగా-ముకుళించిచుట్టగా నిదురించు పుట్టలో ।
కనురెప్ప వేయకే కాపాడుచుందువే - లోకాల ఁ జూచుచున్ నవయోగ నిద్రలో ॥

21. అగజాకుమారకా! కరశక్తి భల్లకా! - శుభ షణ్ముఖాబ్జకా! గురుదత్త శిష్యకా ।
శిఖివాహ సంచరా! హతతారకాసురా!-హిమశైలమందిరా! లఘుకోప సుందరా! ॥





## మణికంఠ భజన.

**47. భజ భజరే భగవంతం - హరిహర పుత్రమనంతమ్ ॥**
**(పల్లవి)**


1. మణికంఠహారం కేరళకుమారం - శార్దూల వాహం వర్జిత వివాహమ్ ।
శబరీ గిరీశం మహిషీ వినాశం - శాస్తార మేవం ధ్యాయామి దేవమ్ ॥

2. శివ విష్ణు తేజ స్సంయోగ భాజం - సంసారపారం శ్రుతి వాక్య సారమ్ ।
సోపానమాలా మధిరుహ్యలీలా - సంకల్ప లోకం కలయంతమేకమ్ ॥

3. ఏకైక వీరం సౌందర్య మారం - యోగీంద్ర ధీరం హృత భూమి భారమ్ ।
పంపా విహారం హృదయైక చోరం - దత్తావతారం మునిచిత్త చారమ్ ॥

4. ఆలీఢ కాంతం నిశ్రేణి కాంతం - వేదాంత శాంతం చిన్ముద్రయాంతమ్ ।
అనాద్యనంతం మకరాంశుమంతం - జోతి స్స్ఫురంతం శిఖివజ్జ్వలంతమ్ ॥

-------------



## స్వామి భజనలు

ఈ భజనలు స్వామి భక్తుల కన్నులకు మహా మాయను కప్పుచు దత్త పరీక్షలను చేయుచు పాడిన భజనలు. తనను నరాధమునిగా, షిరిడీ సాయి పాదాల వద్ద నున్న కుక్కగా వర్ణించు కొనుచు, కొన్ని సిద్ధులు లభించగనే తాను భగవంతుడనని అహంకరించరాదని, సదా వినయమే దత్త ప్రీతికరమని బోధించు భజనలు

# స్వామి భజనలు

## 48. ముంచ ముంచ కృష్ణం - వంచకం తమేకమ్ (పల్లవి)

1. దత్తాత్రేయం దయావిహీనం - కాశీ స్నానం కామవికారమ్ ।
వేదాధ్యయనం వేశ్యా వశ్యం - బ్రహ్మధ్యానం మదిరాలోలమ్ ॥

2. గీతాచార్యం గోపీ జారం - మోహాతీతం రాధా మోహమ్ ।
ధర్మాధారం పరదధి చోరం - యతితతిసేవ్యం రాసక్రీడమ్ ॥

3. దిగమ్బరాఖ్యం పీతదుకూలం - లక్ష్మీనాథం భిక్షుకవృత్తిమ్ ।
వేదాన్తానా ముపదేష్టారం - వేశ్యావాటీ పథి సంచారమ్ ॥

-----------

## 49. కిమస్తి దత్తే? కమలే ! - విముక్త శీలే, విమలే ! (పల్లవి)

1. వర్ష సహస్రం మహర్షిలోకే - సరసీకూలే నిరీక్షమాణే ।
ఆలింగితో ఽయం దిగంబరాంగ్యా - సాక్షాద్దదృశే దిగంబరాంగః ॥

(వేయి సంవత్సరములు మహర్షులు సరస్సు తీరమున వేచియుండగా దిగంబరిచే ఆలింగితుడై దిగంబరుడుగ కనిపించెను !)

2. యస్మిన్ దృష్టే విచ్ఛిద్యన్తే - సర్వే బంధా స్సుతపతిరూపాః ।
తదేకబంధా త్సర్వ విముక్తిః - స్వార్థం పశ్య ప్రభుతాహ్యేవమ్ ॥

( ఆయనపైనే బంధమునుంచి, పతిపుత్రాదుల బంధములను తెంచుకొన్ననే సర్వ విముక్తి!. ఆయనకు ఎంత స్వార్థము! అధికారము కలవారిట్లే ఉందురు)

3. ఏకాంతం న స్సాధక యోగ్యం - సముపదిశన్యో వేదాంతార్థైః ।
నృత్యతి సహి నవరాస విలాసీ - బృందావన భువి గోపీ బృందైః ॥

(మన సాధనకు ఏకాంతమును తత్త్వము ద్వారా బోధించి, తాను మాత్రము బృందావనములో రాసలోలుడై గోపీ బృందములతో కూడి గంతులు వేయుచున్నాడు!)

-------------

## 50. సాయి శిరమున – వస్త్రము నీవు ।
## సాయి పదముల – శునకమునేను ॥ (పల్లవి)

దత్తదేవుని జ్ఞానము నీవు – దత్త చరణ ధూళిని నేను ।
స్వామి కరమున కమలము నీవు – స్వామితన్నిన కుక్కను నేను ॥

సాయి మౌళిని మకుటము నీవు – సాయి తిట్టిన మృగమును నేను ।
కమలిని! సహ –స్రారము నీవు – శ్రీ చరణాబ్జ రజమును నేను ॥

కాషాయరుచి పద్మము నీవు – పాపి కృష్ణ శ్వానము నేను ।
నా సద్గురువు కమలము నీవు – నీకు జడతమ శిష్యుడ నేను ॥

భక్తి సౌరభ నళినము నీవు – గోపీ పంక గంధుడనేను ।
శాశ్వత మోక్ష కామివి నీవు – సంసారరస ముగ్ధుడనేను ॥

బంధమోక్షమె నీకు లక్ష్యము – బంధనరసమె నాకు కామ్యము ।
కాంతివి నీవు చీకటి నేను – నీవు వచ్చిన పారిపోదును ॥

ఉషఃకిరణము పద్మ వర్ణము – అంధకారము కృష్ణ వర్ణము ।
సాయినాథా! చెప్పవయ్యా – కాలి కుక్కనె గురునిఁజేతువె ?॥

-----------

## 51. ఈదగలరా? దాటగలరా?
## నన్నుపట్టిన మునిగి పోదురు (పల్లవి)

కుక్కతోక ఇది - గోదావరి అది । దొంగ గురువితడు - భవసాగరమది ॥
గడ్డి పోచను - పడవ చేసిన । ఆదిలోనే మునక సత్యము ॥

చిత్త నిగ్రహ - నిశ్చయమెచట? - చంచలుండగు - నేను ఎచ్చట?
యుగయుగంబుల తాపసులెచట ? గోపికాకుల జారుడెచ్చట? ॥

సర్వసంగ త్యాగులెచ్చట? - వెన్న ముద్దల చోరుడెచ్చట? ।
ధర్మనిష్ఠా నియమమెచ్చట? - రాధికా ఘన మోహమెచ్చట? ॥

ఉపనిషత్తుల - ఋషులు ఎచ్చట? - గీత పాడుచు కులుకులెచ్చట? ।
పక్వలక్షణ - కాషాయమెట? - పీతాంబరపు తళుకులెచ్చట? ॥

ప్రణవనాద ధ్యానమెచ్చట? - పిచ్చిపాటల వేణువెచ్చట?।
ఆదిదేవుని తాండవమెచట? - యువతులమధ్య నృత్యమెచ్చట ?॥

ఆచరణైక వేదాంతమది - నమ్మువారిని ముంచుట ఇది ।
యోగినాథుడు దత్తుడెచ్చట?- జారచోరుడు కృష్ణుడెచ్చట ? ॥

-----------

## 52. మహిమ cజూపిననె గతిలేదు!
## చిలక పలుకులకె గురువౌనా? (పల్లవి)

పండిత కులమున పుట్టితిని - శ్లోకములేవో వ్రాసితిని ।
శుకమై మునులు రచించినవే - వేదాంతములను వాగితిని ॥

బాలకృష్ణుడను సజ్జనుడే - మాయతెలియని భక్తుడిలన్ ।
దత్త స్వామిగ పిలచె నను - సర్వత్ర దత్త దర్శనుడై ॥

అదిగో పులియన ఇదిగో పులియని - పిచ్చి భక్తులిల నమ్ముదురెప్పుడు ।
నను సేవించిరి నారాయణుడని - నరకులమునసే అధముడ నిజమిది ॥

ఏవో సిద్ధుల చూపితినందురు - నిజముగ నాకే తెలియవు చిత్రము! ।
దత్తుడె వాటిని చూపియుండునని - భావించితి నే ననిశము మదిలో !॥

మహిమలఁజూపిన మహనీయులనే - క్షుద్ర మాంత్రికులఁజేర్చెదరిలలో ।
అష్ట సిద్ధులను దైత్యులు చూపిరి - అవియే గుర్తులు కాకపోయెనిట ॥

చిలుకను నేనిక ఎంత మాత్రుడను? - చెప్పిన వేమియు నాచరింపనిట ।
భక్తుల సేవల పొందుట కొరకే - మాటల గారడి చేయుచునుంటిని ॥

---------

## 53. ఏదో ఒక సమయములోనను దత్తుడు ఆవేశిస్తాడు (పల్లవి)

ఇంతమాత్రమున నేనతడా? - ఇత్తడి బంగారంబగునా ?
విద్యుత్తు ఉన్న సమయములో - తీగెయు విద్యున్మయమగును ॥

విద్యుత్తుతీయ తీగెనిట - కాలతన్నుదురు ఓకమలా!
ముద్దుగ కుక్కను ఎత్తుకొనన్ - వంకరతోకను జాడించును ॥

వెంటనె క్రిందికి తోయునులే - కాలగట్టిగనె తన్నునులే ।
అద్వైతంబది సాధకులన్ - పతితులఁజేయును జాగ్రత్త! ॥

---------

54. దత్తకుక్కనిల వట్టగనేలా?దత్తుని నేరుగ వట్టండీ ! (పల్లవి)

జీవుని దత్తుడు రక్షించగలడు – జీవుని జీవుడు రక్షిస్తాడా ।
జీవుల గురువే దత్తాత్రేయుడు – జీవుడు జీవుల గురువౌతాడా ॥

జీవుల సేవల జీవుడందుకొని – తానె దత్తుడని వంచిస్తాడు
కలియుగ మందున వంచకులుందురు – నిజమును తెలియక మునుగుచున్నారు॥

---------

55. సోఽహమ్మనవద్దు – దాసోఽహమ్మనుమా
అష్టసిద్ధుల సార్వభౌముడు–ఆంజనేయుడే దాసోఽహమ్మనె (పల్లవి)

తండు మహాముని చేతినుండియె – విభూతి గుప్పెడు పడెనొకనాడు ।
దానికె పొంగుచు గంతులువేసెను – సృష్టి అంతయు కంపించెను ॥

శంకరుడంతట ఎదురుగ నిలచెను – బొటనవ్రేలున విభూతి కొండగ ।
పడినను శాంతిగ నిలిచియుండెను – తండువంతట పదములబడెను ॥

---------

56. సిద్ధులఁజూపిన బోధలఁజేసిన
సాయి నాధుడే దత్త దేవుడు (పల్లవి)

సిద్ధులున్నవి సొమ్ములవియే – జ్ఞానయోగమను రూపమున్నది ।
జ్ఞానమెచ్చట సిద్ధులెచ్చట – రెండునున్నవో అదియే బ్రహ్మము ॥

జ్ఞాన సముద్రులు బ్రహ్మర్షులును – సిద్ధులఁజూపెడి మంత్రగాండ్రును ।
బ్రహ్మముకారని తెలియుము కమలా – జ్ఞానము సిద్ధియు బ్రహ్మ లక్షణము ॥

సిద్ధులు లేవు జ్ఞానములేదు – పలికే చిలకను దత్తుడందువా? ।

---------

### 57. సంన్యాసి దత్తుడు - సన్నాసి జీవుడు
### సంన్యాసి వాడు - సన్నాసి నేను ॥ (పల్లవి)

జీవుడు దేవుండగునా? దేవుడు జీవుండగునా? ।
సన్యాసి సన్నాసి కాడు - సన్నాసి సంన్యాసి కాడు ॥

అవతరించిన మాత్రమున - దేవుడు జీవుండగునా? ।
ఆవేశించిన మాత్రమున - జీవుడు దేవుండగునా ? ॥

చిలకపలుకుల పలికినంతనె - జీవుడు దేవుండగునా? ।
మౌనముఁదాల్చిన మాత్రమున - దేవుడు జీవుండగునా?

సిద్ధులు చూపిన మాత్రమున - జీవుడు దేవుండగునా? ।
సిద్ధుల చూపని మాత్రమున - దేవుడు జీవుండగునా? ॥

అంతరాత్మ అనుభూతియె సాక్ష్యము - సత్య ప్రమాణము అంతర్వాణియె ।
విష్ణుదత్తుడే మాటిమాటికిని - దత్తుని తెలియక తికమక పడెను ॥

దత్త పరీక్షలు బహుకఠినంబులు - కత్తి అంచుపై నడకలు ధరలో ।
వినవే కమలా! వినవే నళినీ! - దత్త మార్గమును విడిచి పెట్టుము ॥

---------

### 58. నేను దత్తుడనె? వ్రాతలతో
### నక్కయు పులియే? వాతలతో (పల్లవి)

జీవుడు జీవుడె, దేవుడు దేవుడె - శిలలు శిలలే కనకము కనకమె ।
స్వామి స్వామియే దాసుడు దాసుడె - శ్రీ హనుమంతుడు బోధించెనిదే ॥

అష్టసిద్ధులును బ్రహ్మ జ్ఞానము – యోగ నిష్ఠయు పరమ భక్తియు ।
ఐక్యము చెందిన మూర్తియె మారుతి – తానుసేవకుడ ననియె వచించెను ॥

అద్వైతంబది ప్రమాదకరము – బ్రహ్మోఽహమ్మనె శంకర గురువు ।
తప్త సీసము త్రాగెనతడు – మండన మిశ్రుడె ఓడె శాస్త్రమున ॥

పూర్ణసిద్ధిని పొందకమునుపే – తానె బ్రహ్మమని తలచుట తప్పు ।
సాధన ఆగును గర్వము పెరుగును – మధ్యలోనె పతనంబు లభించు ॥

నేనె దైవమని రాక్షసాధములు – పూర్వము తలచిరి తలలు వంచిరి ।
నిత్యము సేవక పదవియె పదిలము – హనుమంతుడిదే ఆశ్రయించెను ॥

---------

## 59. దత్త తికమక చూడండీ ।<br>పిచ్చివాడని తెలియండీ ॥ (పల్లవి)

దుర్వాసశాప హతుడై తిరుగును – ఉన్మత్తుండై మధుమత్తుండై ।
ధర్మము చెప్పు నధర్మము చేయుచు – జ్ఞానము చెప్పును జడునిగ తిరుగుచు ॥

శ్మశాన వాసియు ప్రాసాదవాసి – ధ్యాననిష్ఠుడు తరుణీరతుడు ।
యోగోపదేష్ట భోగలాలసుడు – దిగంబరుడును పీతాంబరుడు ॥

పాదదాసియై పద్మయుండగ – బిచ్చమెత్తును పిసినారివాడు ।
గంగాస్నానము సంధ్యానిష్ఠయు – వేశ్యావాటికల తిరుగుచుండును ॥

బ్రహ్మర్షివరులె పదములబట్టగ – నిత్యముకాంతా మధుసంగుండు ।
గీతను చెప్పును మద్యము త్రాగును – యతులకు గురువై గోపీ జారుడు ॥

పిచ్చివానికి చేతిరాయిగ - అష్ట సిద్ధులు అమరియున్నవి ।
పెద్దవారలె దత్తుని జోలికి - పోకయుండిరి బుద్ధితెచ్చుకొని ।
బ్రహ్మమాతడె నిస్సంశయమ్ము - ఏమి లాభము? పిచ్చివాడతడు ॥

---------

## 60. ఎంత దయ! ఎంత దయ! ఓ సాయీ!
## ఇంత దయ చూపితివె! గోసాయీ! (పల్లవి)



కాలికుక్కనే గురువుగఁజేసి - వేద గీతలను చెప్పించితివి!
ఉచ్ఛిష్టముఁదిని బ్రతుకు జీవిని - నివేదనార్హుని చేసితివిచట! ॥

అంటగరానిది పిచ్చికుక్కయె - తలపై నుంచియు ఆడించితివి! ।
ఈ పిచ్చికుక్క కరచిన క్షణమె - బ్రహ్మజ్ఞానము పిచ్చిపుట్టెనె? ॥

కుక్క వచ్చునెడ శుద్ధి మంత్రములు! - కుక్కయె నాలుగు వేదములఁజెప్పె ।
శీలుని గృహమున భోక్తగ వచ్చియు - నల్ల కుక్కనట వెంటఁదెచ్చితివి! ॥

బ్రాహ్మణులందరు నిను వెలివేయగ - కృష్ణ శ్వానము వేదముఁబలికెను ।
శ్వానము నేను కృష్ణుడు నేను - కృష్ణ శ్వానము నేనే దత్త! ॥

---------

## 61. షిరిడీ కుక్కను చూడండీ! సద్గురువుగ వచ్చాడండీ ! (పల్లవి)

దూరదూరముగ నుండండీ - పిచ్చికుక్క ఇది పోపొండీ !
కరచిన వెంటనె మీకండీ - బ్రహ్మపిచ్చి కలిగేనండీ ॥

ఆపిచ్చి నయము కాదండీ - శాశ్వత మోక్షమె గతియండీ ।
జీవికి యాతన నిస్తాను - అంత్య కాలమున వస్తాను ॥

కాశీపురమున ఉంటాను - కాలభైరవుడు అంటారు ।
అట్టహాసమును చేసేను - బ్రహ్మాండములే పగిలేను ॥

కసాయి కఠినుడనేనండీ - దాక్షిణ్యమనుట లేదండీ ।
కర్మఫలములనె ఇస్తాను - ధర్మరక్షణను చేస్తాను ॥

నాలుగు దిక్కుల నేనుంటా - ధర్మధేనువును రక్షిస్తా ।
వీరభద్రునిగ ఆనాడు - దక్ష శీర్షమును తుంచాను ॥

పాశుపతాస్త్రము నేనేను - పార్థుని రక్షణ చేశాను ।
శూలము చక్రము నేనేను - దత్తుని కరముల వెలిగేను ॥

శంఖము డమరువు నేనేను - నా ధ్వని వేదము వింటేను ॥
కుండీ మాలలు జపములు నేను - సాధన మార్గము సూచిస్తాను ।

బ్రాహ్మణోఽహమపి చండాలోఽహం - సాధుధేనురపి క్రూరశ్వాఽహమ్ ।
శ్రీదత్తోఽహం గురుదత్తోఽహం - ప్రభు దత్తోఽహం తవ దత్తోఽహమ్ ॥

---------

### 62. నళినీ! నళినీ! నాకర నళినీ!
### వేచియుండుము కొంతకాలము (పల్లవి)

నన్ను క్షమించుము కోపగించకుము - ఒక్క మాట విను చెప్పెదనీకు ।
నన్నుఁజూచిన క్షణము నందున - అంతః స్వరూప దర్శనమగును ॥

స్వామిని చేరి ఐక్యమౌదువు - పంచదారవలె జలమును చేరి ।
నీవు చేసే సేవలు కలవు - అవతరింపగ చేసితి నిన్ను ॥

కారణ జన్మము నెత్తిన దానవు - నీకు సాధన హాస్యాస్పదము! ।
అస్మదీయవు నిత్య ముక్తవు - నీకు మోక్షము సిద్ధ వస్తువు ॥

స్వామిని గుర్తు పట్టిన దానవు - పరీక్షలోన గెలిచితివీవు ।
ఈ రహస్యమును మనమున దాచుము - అయోగ్యులెపుడు పరిహసింతురు।
అన్యులకేమి తెలియును దైవము? - పద్మ గంధమును ఖరములు తెలియునె? ॥

నావెంట వచ్చు నను దూషించుచు - మేనత్త కొడుకు మాశిశుపాలుడు ।
దంత వక్త్రుడు హిరణ్యకశిపుడు - వీరలచట నా ద్వార పాలురె! ॥

ప్రతి నాయక రహిత చలన చిత్రములు - కారములేని వంటలు గావే? ।
నాకర పద్మము నీకు పీఠము! - పద్మాదేవికి నీవు పీఠము! ॥

నా హృత్కమలము సాక్షాత్తు నీవు - నీ లోన కమల కూర్చొని యున్నది ।
ఆఘ్రాణించును స్వామి నిత్యము - ఎంతో ప్రీతిగ నిన్నుఁ జూచుచు ॥

దీనిని మించిన భాగ్యము కలదే! - దేవ దేవతలు ఋషులకు నైన ।
నీపై శ్రీపతి కన్నులు రెండు - భ్రమరములెప్పుడు భ్రమించుచుండు! ॥

నందక ఖడ్గము నీ సోదరుడే - అన్నమయ్య ఇట అవతరించెగద ।
షట్చక్రములును షట్కమలములే - యోగసాధన నీ సొంత సొత్తు ।
నీ మధుర భక్తి దివ్య సుగంధము - వేణు గీతముల పాడించినది॥



శ్రీమతి కె. పద్మారామ్

స్వామి రచించిన ఈ భక్తిగంగ భజనలను తన మధుర కంఠంతో క్యాసెట్లుగా పాడి భక్తి ప్రచారముచేయుచున్న భక్తాగ్రగణ్యురాలు

63. కమలములెన్నో ఉన్నవి (కానీ)
కృష్ణ భ్రమరము ఒక్కటె (పల్లవి)

అతి సుందరము అతి సున్నితము – అతి చంచలము యీ తుమ్మెద।
వేణు నాదము చేయు చుండును – భక్తి మధువుల గ్రోలు చుండును ॥

వెంటబడినచో వెనుకను తిరుగును – పొమ్మను వారల వెంటబడును।
ఒక్క పుష్పము చేరియుండదు – క్షణమున మారే చపల తత్త్వము।
అద్వితీయము తానొకటేయని – మిడిసి పాటున ఎగురు చుండును ॥
వదనం కమలం – నయనం కమలం – పాణి: కమలం।
హృదయం కమలం – హస్తే కమలం –
కమలాధిపతే రఖిలం కమలమ్

---------

64. సద్గురు రాజును కాను – అధమ నరుండను నేను।
(పల్లవి)

సంన్యాసాశ్రమి సద్గురు రాజు – కాంతా కాంచన కామిని నేను।
ఆచరణంబున సద్గురు రాజు – కేవల వాక్కుల గారడి నేను ॥

---------

65. కనవేల కనవేల కమలమ్మా!
గోపాలు గోలలు కోట్లమ్మా ॥ (పల్లవి)

శీలరహితుడు ధర్మ బోధకుడు! – భోగ లోలుడు యోగ దర్శకుడు।
చెప్పేదొక్కటి చేసేదొక్కటి! – తలచేదొక్కటి టక్కరి దొంగ! ॥

ఇంట అన్నము తినడోయమ్మా! - పరుల ఇళ్ళలో తింటాడమ్మా ! ।
స్వార్థము వద్దని బోధిస్తాడు - స్వార్థము కొరకే పరుల సేవలు ! ॥

దత్త వేదమను వేణువు నూదును - వచ్చిన వారల సేవలనందును ! ।
దత్త గీతయను నెమలి పింఛము - ఆకర్షింపగ వలలో పడుదురు! ॥

పిచ్చి భీష్ముడు పిచ్చి పార్థుడు - పిచ్చి రాధయు వంచితులమ్మా ! ।
అన్నము పెట్టిన యశోదమాతనె - విడచివేసిన కఠిన కృతఘ్నుడు ! ॥

తననే నమ్మిన గొల్లల వనితల - మానహరుడగు పరమధూర్తుడు ।
తస్మాజ్జాగ్రత తస్మాజ్జాగ్రత - దొంగ గురువుతో ప్రమాదమమ్మా ! ॥

---------

## 66. కృష్ణుని విడుమో నళినీ! నయవంచకుడీ కలిని (పల్లవి)

మాటల గారడి మిన్న - అష్టసిద్ధులవి సున్న ।
కల్లబొల్లి కృతి వ్రాసితినీ - పిచ్చి భక్తులను పట్టితినీ ॥

సేవా సుఖముల తేలితిని - మాయమాటలను పలికితినీ ।
ఇద్దరు భార్యలు పంచుకొనన్ - మూడవ భార్యను ముంచితినీ ॥

దత్తుడెక్కడ! ఆ యోగిరాజు! - కృష్ణుడెక్కడ! ఈ భోగిరాజు! ।
మాయ మాటలె నా మురళి! - సన్న నవ్వులె నా సరళి! ॥

యోగమార్గము నా ఉపదేశము! - భోగ మార్గము నా ఆచరణము!।
సంధ్యనువార్చని విప్రుడను! - ధనమును దాచెడి లుబ్ధుడను ! ॥

బిచ్చగానికి బిచ్చము వేయను! - అన్ని గృహముల అతిధిని నేను! ।
సత్యము చెప్పిన వినవేలా! - మాయ మాటలకు పొంగెదవేలా! ॥

---------

67. సాక్షాత్తు దత్తుడు నేను
సద్గురు రాజును నేను
అధమ నరుండను నేను
ఒక్కొక్క జీవునికిట్లు త్రిరూప ధారిని నేను. (వల్లవి)

1. ఒకరోజు నేను స్వామి - మరుసటి రోజున గురువు ।
మూడవ రోజున పాపి - మారుచుందు నిటు రోజు ॥

2. అనుకొనుచుందును రోజు - పాపినటంచును నేను ।
పతనము. దు:ఖము లేదు - అధమ స్థితిలో నుందు ॥

3. స్వార్థమునిచ్చిన హరిని - ఈయకున్న కిరిని ।
కిరిరూపమునెత్తితిని - నాకిక పతనము లేదు ॥

4. మహిమల జూపిన దత్త - చూపకున్ను ఒక దుత్త ।
చూపిన గానీ క్షుద్ర - ఇదియే జీవుల ముద్ర ॥

5. అసురులు సిద్ధుల (జూపె - నటుడు వేషమును (దాల్చు ।
అసురుడ నటుడను కాను - జ్ఞానము ప్రేమయె గుర్తు ॥

6. మొండితనములకు విత్తు - సిద్ధుల నసుర సుతులకు ।
అవి నా గుర్తులు కావు - జ్ఞానముచే తెలియండీ ॥

- - - - - - - - - -

## 68. అనఘా! వచ్చితి నెన్నో సార్లు ।
## ఈ మధ్య కాలమందున నేను ॥ (పల్లవి)

1. శ్రీపాద వల్లభ నామమున - వచ్చి పరిస్థితి చూచితిని ।
శ్రీనరసింహ సరస్వతిగా - అవతరించితిని మహిమల జూపితి ॥

2. ధర్మ బోధలను చేసితినీ - గురు తత్త్వమును బోధించితిని ।
సంప్రదాయమును పలికితినీ - విశ్వాసము రక్షించితిని ॥

3. మాణిక్యపురిని ప్రభువుగ వచ్చితి - గద్దె నెక్కి శాసించితినీ ।
స్వామి సమర్థుడనై మరలను వచ్చి - తత్త్వమును నుడివితినీ ॥

4. షిరిడీ గ్రామమ నందునను - సాయిగ వచ్చితి చెప్పితినీ ।
దైవ వాక్యములన్నిటినీ - సోదాహరణము పలుకులతో ॥

5. పర్తియందు విలసిల్లుదును - శ్రీ సత్య సాయి నామముతో ।
భజనల పాడుచు తత్త్వమును - వివరించుచు సర్వ జనులకు ॥

6. ఎన్నో రూపములందు భువిన్ - గురు రూపములను దాల్చితినీ ।
దత్త వేదమును పలికితినీ - దత్త గీతలను వ్రాసితినీ ॥

7. గోపీ గీతల పాడితినీ - కృష్ణ దత్తునిగ రసఝరులన్ ।
జ్ఞాన భక్తులను చూపితినీ - కంఠ శోషయే మిగిలినది ॥


శ్రీపాద శ్రీ వల్లభులు


శ్రీ మాణిక్య ప్రభువులు


శ్రీ అక్కలకోట మహారాజ్

## దీపావళి నాడు స్వామి చెప్పిన కీర్తన

69. దీపావళీ జ్ఞాన దీపావళీ - దీపావళీ భక్తి దీపావళీ
నేడే కృష్ణుని స్మరణం - రేపటి నుండియె కార్తీకం
చంద్రశేఖరునికి అభిషేకం ॥ (పల్లవి)

1. హృదయమనే మట్టి పాత్రలో - జ్ఞానమను వత్తినుంచుమా
భక్తియను తైలము పోయుము - గురుదత్త బోధ జ్వాలతో
వెలిగించుమా స్వామికై - నీ జీవితమె ఈ దీపం ॥

2. సంసారమె నరకాసురుడు - స్వామిపై ప్రేమయె సత్యభామ
సంసారరతియె అమావాస్య - అజ్ఞానమె గాఢాంధకారము
భక్తి పాటలె మతాబులు - కాల్చుటయన భజన యోగము ॥

3. రేరే జీవా! మూఢమానవా! - అంతరార్థము నాలకించుమా
విషయతృణములనె భక్షించి - నిత్యము పశువైనావు
పశుపతినే మరిచినావు - పశువుగ జన్మించేవు ॥

4. అభిషేకమన ప్రేమించుట - గంగాజలమన శుద్ధ ప్రణయము
లింగమనగా సగుణరూపము - త్రిదళ బిల్వమన త్రిమూర్తి భావము
విభూతియన బ్రహ్మజ్ఞానము - విశ్వేశ్వరుడన గురుదత్తుడే ॥

5. సాత్త్విక భావమె క్షీరాభిషేకం - సత్సంగమె దధ్యభిషేకం
తపించు తనువే ఘృతాభిషేకం - ప్రేమయె మధువుల అభిషేకం
స్వామి పలుకులె చక్కెరల అభిషేకం ॥

6. కొబ్బరికాయె నీ తలకాయ - పగులకొట్టుటయె వేదాంత చర్చ
కొబ్బరి నీళ్ళే నీ తియ్యని తలపులు - అభిషేకంబన అర్పణము
ద్రవ్య యజ్ఞమున సారాంశమే - జ్ఞాన యజ్ఞమని తెలియుమురా ॥

7. నానా ఫలరస అభిషేకంబన - సర్వ ఫల సంగత్యాగము
కర్పూర నీరాజనమే - నీ మనసును స్వామికిచ్చుట
శివరతియే అగరువత్తి గంధం - నైవేద్యమే నీ ఆత్మార్పణము ॥

8. దేవ దేవునికె నీ దేహం - వామ దేవునికె నీ వాక్కు
ఆదిదేవునికె నీ అంతరంగం - అర్పించుటయె ఆరాధన
ప్రతి క్షణము కార్తీకమాసం - ఆనందమె అమృతాభిషేకం ॥

------------

## (శంకరాచార్యునకు శ్రీ దత్త గురువు చేసిన బోధ.)

### 70. వారిజాతమా! నా గీతమును ఆలకించుమా సావధానవై । (పల్లవి)



1. కాశీ పథిని చండాలునిగ - నాలుగు కుక్కలు వెంబడి పడగ ।
నన్ను జూచెను శంకర గురువు - తొలగమని నన్నాదేశించె ।
అపుడు పలికితి "ఆచార్యేంద్రా! - పంచభూతములన్ని తనువులు ।
చిదాత్మ ఒకటే పలికితి వీవె - ఏది పక్కకు పోవలె?" ననుచు ।
బిత్తర పోయెను శంకరుడపుడు - సాష్టాంగముగ పదముల బడియె ।
నీవె గురువని నన్ను నుతించె - గురులకు గురుని నన్ను తెలియుము ।
జగద్గురువుకే - జ్ఞాన నేత్రము - తెరిపించితిని - తెరc దీసితిని ।
శంకరునికే - మాయcగప్పితి - నన్నెవ్వరిల - తెలియగలేరు ॥

2. జీవుడైనా దేవుడైనా కనుల గంతలు కట్టవలెను ।
విశ్వనాటక వేదికాస్థలి నియమమిదియే ప్రథమ సూత్రము ।
అవతరించును దేవుడెపుడు ప్రతి తరంబున అన్ని చోటుల।
బీదవారలు ఒక్క చోటికి తన్ను చూడగ రాలేరనుచు।
అన్ని గృహముల ఒక్క రూపమె కృష్ణుడుండెను వేరు వేరుగ।
భిన్న రూపములుండ కష్టమే? ఏక కాలమునందు స్వామికి ॥

---

## మహా సిద్ధిని స్తుతించు కీర్తన

**71. ఏమున్నదే చెలీ! ఏమున్నదే**
**అష్ట సిద్ధులనిల దర్శించగా ।**
**ప్రభు సృష్టియే యీ విశ్వమంతా**
**మహా సిద్ధియె ఇది చూడవేలా ॥ (పల్లవి)**

1. అదిగో చూడు సూర్యగోళము – తేజోమయము చాల పెద్దది ।
దాని ముందర చిన్న వస్తువు – సృష్టించుటయు ఆశ్చర్యమా ॥

2. ఆద్యంతమును లేని విశ్వము – చూచిన చాలు స్వామి గొప్పను ।
ఊహించుటకు మహాసిద్ధియె – దాని ముందర సిద్ధులు ఎంత ॥

3. పామరులకే అష్టసిద్ధుల – ప్రదర్శనంబు చేయుచుందును ।
అస్తిత్వమున విశ్వాసమును – కలిగించుటకె నీకేలనవి? ॥

4. బ్రహ్మతేజమును విష్ణు చక్రమును – శివలింగమును చూపి యుంటిని ।
పసి పాపలకె ఆ వింతలుగ – నీ కేలనే? పొలబొప్పివె? ॥

5. జ్ఞానమార్గము నందున నడచి – అందుకోవె అందని ఫలము ।
భక్తి రస సుధ మధురంబదియే – నా తత్త్వమని తెలియుము అనఘా ॥

---

# దత్త కీర్తన

72. సహ్యాద్రి వాసిని నేను
సాక్షాత్తు దత్తుడు నేను ।
సాధన మార్గము గురువుగ చెప్పెద
స్వామిగ నమ్మిన నడిపిస్తాను ॥ (పల్లవి)

1. జ్ఞానమే నా సహజ సత్య స్వరూపం - ప్రేమయే నా సహజ సత్య సౌందర్యం ।
ఈ రెండె నను బట్టగా గుర్తులిచ్చుట - నా అలంకారాలె ఈ అష్ట సిద్ధులు ॥

2. దైత్య పుత్రులు గూడ మొండి తపములు ఁజేసి-నానుండి పొందుదురు అష్టసిద్ధులనిచట।
అవె గుర్తులని తలచు వారలజ్ఞానులే - వాటిచే కోర్కెలను తీర్చుకొను లుబ్ధులే ॥

3. నను నాస్తి యనువాడు నరకమేగేను - నిరాకారమర్చింప దుఃఖమును పొందు ।
సాకారమర్చించి సంతృప్తి చెందు - నరాకారు నర్చింప ఆనంద సిద్ధి ॥

4. పెనుమాయ నన్నెపుడు ఆవరించియెయుండు-పెను పరీక్షల బెట్టు నెట్టు జీవులనెపుడు ।
కోటానుకోట్లలో ఏ ఒక్క జీవియో - మొండిగా నను బట్టి బ్రహ్మత్వమును బొందు ॥

5. వాక్కాయమనములను పరువు ధర్మముల - నా కొరకు త్యాగంబు చేయ సంన్యాసి ।
కాషాయ వస్త్రములు చందాలు కీర్తి - పెద్ద సంసారములు హేమ పాశములు ॥

6. ఆధ్యాత్మ మార్గమును బోధించలేరెవరు - యోగి రాజును నేను బోధించినట్లుగా ।
సర్వార్పణ త్యాగ కర్మ సేవయు లేక - జ్ఞాన భావము భక్తి వాక్కులును వంచనలె ॥

- - - - - - - - - -

# దత్త గురు తత్త్వ బోధ కీర్తనలు

73. వినరా ఓ జీవా! దత్తుని కనరా ఓ జీవా! ।
నరాకారుడు నరుల కోసమె పాడుచున్నాడు ॥ (పల్లవి)

చింతల బురదల మునుగుచునుందురు జీవవరాహము లోయన్నా
నీప్రేమసుధల తెలియగలేరిల వీరలగతి యింతేనన్నా ।
దారాతనయుల, ధనముల తపనలు చిట్టచివరివరకోయన్నా
కాలకింకరులు ఎదురుగ నిలువగ మొత్తుకొందురపుడోయన్నా ।
ప్రయాణమగునెడ ధనములు సుతులును రక్షించలేరు రామన్నా
నీప్రేమామృత నామగానమే రక్షించగలదు రంగన్నా ।
ఆశాపాశము మొదలును చివరను లేనిది చుట్టును కృష్ణన్నా
కంఠమునందున కాలుదులాగగ ఉచ్చుబిగియునో దత్తన్నా ।
చెప్పలేదనుచు చెప్పకుండుటకు చెప్పితినిప్పుడు కొండన్నా
చెప్పిన చెప్పక యున్ననుఒక్కటి బాధ్యతతీరెను హరియన్నా ॥

నేనను భావమె బ్రహ్మరాక్షసుడు మూలబీజమదె బ్రహ్మన్నా
నాకనుకోరిక బ్రహ్మరాక్షసియె వానిభార్యయగు విధి అన్నా ।
నావారు నావి అనుభావంబులు వారల సంతతి వెంకన్నా
ఈ కుటుంబమే, నరులను గృహముల నివసించుచుండు హరియన్నా ।
భగవద్ధానమె వారల నెపుడు పారద్రోలునిల మల్లన్నా
గానమునాపిన మరల చేరుదురు వారలయిళ్ళను రుద్రన్నా ॥

కర్తవ్యంబుల మానుకొమ్మనవు వేదాంతంబులు వెంకన్నా
విశ్రాంతి విడిచి భజన చేయమని బోధించవవియు హరియన్నా ।
కర్తవ్యంబులు విశ్రాంతి పోను మిగిలిన సమయమె బ్రహ్మన్నా
చాలు చాలు నీకరుణను పొందగ నరుడు తరించగ మల్లన్నా ।
వ్యసనము లందున కాలశక్తులవి వ్యర్థము లయ్యెడి రామన్నా
ఆ కాలశక్తి నీకర్పించిన చాలు చాలు గద కృష్ణన్నా ।
వ్యర్థ భాషణము చలనచిత్రములు నవలల చదువుట దత్తన్నా
వ్యసనము లివియే ఇహపర దూరము లివె పిశాచములు మూడన్నా ।
రంభయు మేనక ఊర్వశి యనగా అప్సరలివియె కొండన్నా
నిను చేరు తపము నంతము జేసెడి మారు రూపములు ఇవెయన్నా ॥

పాఠము చెప్పుచునుండగ గురువిట సాయము చేయును వెంకన్నా
పరీక్ష వ్రాయగ సాయము చేయదు కఠినతనుండును హరియన్నా ।
మర్త్యలోకమున అవతారమెత్తి బోధించు నెపుడు మల్లన్నా
పరలోకములో విచారణ సేయ పరుషుడు పలకడు రుద్రన్నా ।
ఇచ్చట ఇప్పుడె వాని వాడుకొన యుక్తము నరులకు కొండన్నా
కాలము దేశము మారిపోవునెడ తారుమారగును దత్తన్నా ॥

హంస లేవగనె అచటకు వత్తువు పదిదినములుండ ఓరన్నా
సింహాసనమున ఆసీనుడైన నన్ను చూచెదవు ఓరన్నా ।
మనస్వామి యనుచు సంతోషింతువు పరిస్థితి వేరు ఓరన్నా
కాలభైరవుని నొప్పించలేను పక్షపాతమున ఓరన్నా ।
నిష్పక్షపాతముగనే తీర్పును జీవులకిచ్చెద ఓరన్నా
న్యాయాధిపతిగ నన్ను చూచెదరు నిర్నిమేషులే ఓరన్నా ।
నేను చెప్పినది ఇచ్చట చేయక అచ్చట నిలచిన ఓరన్నా
నేనేమి సేతు నానియమునకు నేనె - బద్ధుడను ఓరన్నా ।
సేవల నందిన కృతఘ్నుడనుచు నన్ను దూరకుము ఓరన్నా
నీ సేవ ఫలమె బోధించుచుంటి నీవెంటబడుచు ఓరన్నా ।
ఇంత విపులముగ చెప్పలేదు ఏ అవతారమునను ఓరన్నా
తెలిసియు తెలియనివానిగ నీవిట నటించబోకుము ఓరన్నా ॥

సృష్టి స్థితి లయ కారణ మొక్కటె బ్రహ్మమని చెప్పు బ్రహ్మన్నా
వేదములన్నియు, వేరు వేరుగనె త్రిమూర్తులుండగ హరియన్నా ।
సృష్టికి బ్రహ్మము స్థితికిని విష్ణువు లయమునకు హరుడు వెంకన్నా
వేరువేరుగనె కనపడుచుండగ బ్రహ్మము ఒకటె ఎట్లన్నా ।
అని ఆలోచించిరి తపముల చేసిరి ఋక్ష శైలమున రుద్రన్నా
ఋషులు మహర్షియు అత్రియు తపించ త్రిమూర్తులు వచ్చిరోయన్నా ।
బ్రహ్మము ఒక్కటి మీరు కాదనుచు వాదించెనత్రి దత్తన్నా
త్రిమూర్తి ముఖముల దత్తుడు బ్రహ్మమె గోచెరించెనట హనుమన్నా ।
ఒక్కవ్యక్తియగు దత్తుడు ఒక్కటె బ్రహ్మమె శ్రుతి సరియేనన్నా
మూడు ముఖములవి మూడుపనులిట చేయును ఒక్కడె గరుడన్నా ।

వేద సమన్వయమయ్యెను దత్తము దత్తమనె అత్రి శేషన్నా
దత్తము బ్రహ్మము చిక్కెననియెగద దత్తపదార్థము గణపన్నా ।
వేదప్రమాణ సిద్ధ బ్రహ్మము దత్తుడొక్కడే లలితమ్మా
అన్యరూపముల వేద సమన్వయ మెట్లు కుదురునో దుర్గమ్మా ॥

దారా పుత్రుల సహజముగ నెట్లుప్రేమించెదవో ఓరన్నా
అట్లే నాపై సహజ సత్య ప్రేమనుంచుమిల ఓరన్నా ।
కాల దేశములు విధానములేదు సత్యప్రేమల ఓరన్నా
ఎప్పుడు ఎచ్చట ఏవిధినైనను ప్రేమవ్యక్తమగు ఓరన్నా ।
తమ సుఖసాధనమగు నిను తమకై ప్రేమింతురిలను ఓరన్నా
దారా పుత్రులు సైతము స్వార్థమె లోక బంధములు ఓరన్నా ।
నీ నుండి పొందవలసిన దేమియు స్వామికి లేదిల ఓరన్నా
నీకొరకే నిను ప్రేమించు స్వామి నిస్వార్థుడతడు ఓరన్నా ।
చలన చిత్రనటు దంతమునొందగ వీరాభిమాని ఓరన్నా
ఆత్మదహనమును చేసుకొనెనొకడు భక్తిమార్గమదె ఓరన్నా ।
నటుని నుండి నొక పైసయు పొందక స్వధనమె వ్యయించె ఓరన్నా
నటుని ఆర్జితము నంతయు మింగిరి వాని భార్య సుతులోరన్నా ।
నటునే దహనము చేసిరి చావగ సిద్ధము కారిల ఓరన్నా
వీరలె స్వామికి వేశ్యాభక్తులు స్వార్థపూజలివి ఓరన్నా ।
వీరాభిమాని మార్గమె గ్రాహ్యము లక్ష్యము తప్పక ఓరన్నా
లక్ష్యము స్వామిని చేయుము మార్గమువానిదె ఉత్తమ మోరన్నా ॥

- - - - - - - - - - -

74. '' ఎంతో దూరం బ్రహ్మపదం - ఓ జీవా! ఇంకా
ఎంతో దూరం బ్రహ్మపదం ॥పల్లవి॥
కన్నుల చంపుము - చంపుము చెవులను జిహ్వను చంపుము .. వారే శత్రులు-
విషయాకర్షిత మింద్రియసంతతి నాపై మనమును నిలువగ నీయదు -
॥ఎంతో దూరం॥

నన్ను చేరెడి లక్ష్యము నీకూ, చేసే సాధన దాని విరుద్ధము, మంట జేసెడి
లక్ష్య సాధనకు, నిప్పుల జలము పోసిన రీతిగా ॥ఎంతో దూరం॥

ఏది విందువో, ఏది చూతువో ఏది పల్కుదువో, అదియే నీలో
జీర్ణమగును, నీదగు తత్త్వము ఆలోచింపుము, దీనిని చాలును ॥ఎంతో దూరం॥
మోహమాటంబను మాటను వదలుము కఠిన మనముతో దీక్షను బట్టుము
చూడకు దేనిని, వినకుము నెవ్వరి పలుకకుమందరి పరిహరించుము॥ఎంతో దూరం॥

పిచ్చివాడవని పలికెడు వారల పిచ్చివారలని తెలియుము మదిలో
వారలె యమపురి కేకలు పెట్టగ, ఇంద్రియనిగ్రహ నిశ్చలబుద్ధిని
నాపైనుంచుము నిమిషనిమిషమును నన్నే చూడుము నన్నే వినుమూ
నన్నే పలుకుము ఇదియే మార్గము ॥ఎంతో దూరం॥

జగతిని వదలుట మోక్షము సుమ్మీ నన్నే తలచుట సాధన సుమ్మీ
నన్నే చేరుట కైవల్యంబని పండితులందురు, సత్యంబిదియే'' ॥ఎంతో దూరం॥

## 75. ఏమిసేతురా జీవా! నేనేమిసేతుర?

ముక్తినొసగమని కాళ్ళుపడేరు బంధము తెంచిన ఏడ్చేరు ! ॥ఏమి॥
మహిమలు చూపిన గారడియందురు చూపకున్న నామాట వినరు. ॥ఏమి॥
ఇహమూ కావలె మోక్షము కావలె భోగము కావలె యోగము కావలె ॥ఏమి॥
మనిషిగ వచ్చిన పొమ్మంటారు సొమ్ములు పెట్టిన నవ్వెదరు!। ।ఏమి॥

76. ఎక్కడినుండి వచ్చావో! మరల ఎక్కడికిపోతావో నీకేమి తెలియదురా. జీవా!

ఈ మధ్య క్షణకాలము లోపల మిడిసిపడి ఎగిరెదవేలా? ॥ఎక్కడి॥
మిద్దెలు మేడలు పుత్రులు బంధులు క్షణమున పటపట తెగిపోతారు. ॥ఎక్కడి॥
జన్మము నరకము! మరణము నరకము తదుపరి నరకము చెప్పగనేలా?॥ఎక్కడి॥
నీ సంగతి తలచిన నాకే జలదరించును మొద్దువలె వుంటావేల? ॥ఎక్కడి॥
కరుణాసాగర దత్తుని పాదము గట్టిగ పట్టిన భయపడనేలా? ॥ఎక్కడి॥

77. ఉన్నాడయా దత్తుడున్నాడయా
అవతారముల నెత్తుచున్నాడయా
కన్నులకు కనిపించుచున్నాడయా
మనతోడ మాట్లాడు చున్నాడయా (పల్లవి)

1 వాణియు లక్ష్మియు గౌరియు అనఘయే । అనఘా పతిగ వెలుగుచున్నాడయా।
కీర్తించి సేవించి ధ్యానించు భార్యలను । వేరు పేరుల పిలుచుచున్నాడయా ॥

2. బాహ్య స్వరూపాన కనిపించుచున్నను । అంత: స్వరూపాన దాగేనయా ।
అంత: స్వరూపంబు ప్రకటితము చేసిన । ఆనందమున నరులు రాలేరయా ॥

3. జ్ఞాన ప్రచారంబు సేయంగ స్వయముగ । దత్త గురుదే వచ్చుచున్నాడయా ।
జీవ రూపాంతరుండు జీవ దేహములందు । వ్యాపించ ఆ రెండు తానేనయా ॥

4. మాయతో గట్టిగ కళ్ళ గంతలు గట్టి । మన మధ్యనే మసలుచున్నాడయా ।
మాయ మాటలు జెప్పి భ్రాంతిని కలిగించి । మనతోడ మాట్లాడుచున్నాడయా ॥

5. అనుమాన విశ్వాస డోలికల నెక్కించి । నిజ భక్తులను ఊపుచున్నాడయా ।
అష్టసిద్ధుల జూపి విశ్వాసమేర్పరిచి । జ్ఞాన బోధల చేయుచున్నాడయా ॥

---

78. ఇంద్రాది దేవతలకైన – నా మాయ దాటంగ తరమె?
(పల్లవి)

1. అవతరించెద ధరణి నెపుడు – భిన్న పాత్రల రసము కొరకు ।
మీతోడ దొంగాటలోన – క్రీడించుచున్నాను నేను ॥

2. పాత్రలో దాగినను నన్ను – నా రూపమును చూచి పట్టు ।
మీతోడ క్రీడించుచున్న – దొంగాట ఇదె పట్టుకొనుడు ॥

3. పాత్ర వేషములోన జగతి – నా సత్యరూపంబు దాగు ।
నా రూపమే జ్ఞాన ప్రేమ – నా సొమ్ము లష్ట సిద్ధులిల ॥

4. నను పట్టగలవాడు లేడు – నను గట్టు పాశమ్ము ప్రేమ ।
ప్రతిఫలాపేక్ష లేకున్న – వానికే దాసుండ నగుదు ॥

5. మోక్ష కామము గూడలేక – నన్నెపుడు సేవించు వాడు ।
అద్వైత కైవల్యమునకు – మిన్నయౌ నా స్వామి యతడు ॥

6. నా మహా మాయచే తిరుగు – ఏడేడు లోకాలు ఎపుడు ।
ఓ జీవ! నీవెంత తెలిసి – వినయమ్ముతో బ్రతుకు మిలను ॥

---

## 79. దత్తులోరమండీ – భిక్షాదానము చేయండీ । (పల్లవి)

1. బాలునిలో వికలాంగునిలో – వృద్ధునిలో రోగగ్రస్తునిలో ।
ఆవేశించి అడిగెదమండీ – మీ త్యాగ పరీక్షను చేస్తామండీ ॥

2. సోమరి పోతులు కొందరు – మా పేరు చెప్పి అడిగెదరండీ ।
వారికి భిక్షలు వద్దండీ – పని చేసే పథమును చూపండీ ॥

3. జ్ఞాన విచక్షణతో – పాత్ర దానమును చేయండీ ।
యోగ్యునకిచ్చుట పుణ్యంబండీ – అయోగ్య దానము పాపంబండీ ॥

---

## 80. సాక్షాద్దత్తాత్రేయులము - గురువులదిద్దగ వచ్చితిమి (వల్లవి)

1. సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ - రసోవైస ఇతి శ్రుతి వాక్యాత్ ।
జ్ఞానమె బ్రహ్మము ప్రేమయె బ్రహ్మము-అష్ట సిద్ధులివి మా సొమ్ములేను ॥

2. జ్ఞాన భాస్కరుడు దత్తాత్రేయుడు - తత్త్వాంబరమున గోచరించగా ।
మాయగురువులిల అంధకారములు - పటాపంచలై పారిపోవగా ॥

3. క్షుద్ర మాంత్రికులు దానవాధములు - మొండి బిడ్డలిల మొండి తపస్సుల ।
తంత్రి సొమ్ములను పొంది ధరించిన - జ్ఞాన ప్రేమల పొందగ సాధ్యమె ॥

4. సొమ్ముల చూపిన బ్రహ్మమగుదురె - జ్ఞాన ప్రేమలు మా స్వరూపములిల ।
స్వరూపము చేత గుర్తించు రాణి - రాజును కిరీటము చేత కాదుగ ॥

5. ఇంద్ర పదవిలో నహుషుడు నిలచిన - వానిని శచి' పతిగా నొప్పుకొనెనె ।
పద్మ నాళమున దాగిన ఇంద్రుని - స్వరూపము చేత గుర్తించె సతియు ॥

6. స్వార్థముల దీర్చు సిద్ధుల ᳚జూపియు - జీవులనాకర్షించిన మాత్రము ।
సొమ్ముల కోసమె వేశ్యలు వత్తురు - భగవద్గుణాభిమానము నటనయె ॥

7. సత్య భక్తుడిల సీతమ్మ బోలి - సొమ్ములు లేకున్నను పతిరూపమే ।
హృదయాకర్షణమై వని కేగెను - జ్ఞాన ప్రేమలె బ్రహ్మ రూపమగు ॥

8. స్వార్థము᳚దీర్చెడి సిద్ధుల జూపిన - వచ్చెడి భక్తులు నాకేల కోట్లు? ।
స్వార్థరహితుడై నా కొరకె వచ్చు - ఒక్క భక్తుడిల దొరికిన చాలును ॥

9. లారీలు ఏల? గులకరాళ్ళు ఇవి - కొహినూరు వజ్రమొక్కటి చాలును ।
ఎండమావులీ భక్తుల ప్రేమలు - గంగా జల కణమే సద్భక్తుడు ॥

---

## 81. దత్త స్వామిని నేనేరా - నాకే దాసోఽహమ్మనరా ॥ (వల్లవి)

1. ఉద్ధరించెదను నిన్నిపుడే - కండ్ల గంతలను విప్పెదను ।
జ్ఞాన యోగమను దీపముతో - భక్తి మార్గమున కదులుమురా ॥

2. ఏ జీవునికై మురిసితివో - వర్జించి నాడు నిను వాడే ।
గుడ్డి మోహమును వదులుమురా - ఇప్పటి కైనా తెలియుమురా ॥

3. నిత్యము నిను కని పెట్టెదను - నీ శ్రేయస్సునె కోరెదను ।
జన్మ జన్మలను తోడగుచున్ - నీ వెంట నుంటి నీడవలెన్ ॥

4. చేతి నూపి నైవేద్యములన్ - నా కర్పింతువు మాయావీ! ।
నా నుండి వరము కోరెదవు - సత్యమైన సిరి సంపదలన్ ॥

5. దొంగాటలాడ మనసాయె - నర రూపములో దాగితిని ।
గుర్తించినారు, నిమిషములో - అరటి తొక్కపై కాలిడిరి ॥

---

## 82. దత్తాత్రేయ మునీంద్రులము-అనసూయాత్రి సుపుత్రులము

(వల్లవి)

1. నిర్వికారులము! నిత్యులము - నిరంజనులమై నిలచితిమి ।
మానావమానములు రెండు - సంతోషదములె మాకెపుడు ।
భక్త రక్షణమె మా వ్రతము ॥

2. నిరంతరము సంచారులము - జ్ఞాన భిక్షలను పంచెదము ।
యోగులము మరియు భోగులము - భక్త కర్మ ఫల రోగులము ।
అపార దయా సాగరులము ॥

3. విశ్వ కర్తలు, భర్తలును- విశ్వ హర్తలు త్రిమూర్తులము ।
అద్వితీయ - అవధూతలము - ఆద్యంత మధ్య రహితులము ।
ఆనందార్ణవ రూపులము ॥

4. గుర్తించలేరు మమ్మెవరు - మాయలె చేష్టలు వేషములన్ ।
మా దయ గలిగిన చిక్కుదుము - భక్తి సన్నగిల జారుదుము ।
జారిన చిక్కము ఎన్నటికిన్ ॥

----------

**83. మూడు తలలోణ్ణిరా నేను - మూడు లోకాల ఏలికనురా ।**
**చూచి చూడలేని జనులారా - చూచి పోదామని వచ్చానురా ॥**
**(పల్లవి)**

1. మీ బుద్ధులన్నిటిని చూశానురా - ఆనందమానందమాయెనురా ।
ఒకరి నొకరు దోచుకుంటూనే - ఎంత ముచ్చటగ ఉన్నారురా ॥

2. కాల కర్మలను చక్రముల - క్రిందపడి నలిగేటి చీమలారా! ।
దేవుడెచ్చటయనుచు అడిగేరు - మాతెలివి చూడమని మురిసేరు ॥

3. మా ప్రతిభ చూడమని పలికేరు - యంత్రముల కనిపెట్టినారు ।
అవి జీవ నాశమై నిలువ - నా సృష్టియే మంచిదనిరి! ॥

----------

**84. అత్రిజం శంకరం బ్రహ్మ నారాయణం ।**
**సర్వ దేవాత్మకం దత్త దేవం గురుమ్ ॥ (పల్లవి)**

1. ఇందిరా మందిరం పార్వతీ నాయకం-భారతీ వల్లభం ధర్మధేన్వాశ్రయమ్ ।
శంఖచక్రాన్వితం శూలఢక్కాధరం - పాత్రమాలాకరం ప్రాణనాథం భజే ॥

2. పావనై రాగమై స్సారమేయాయితై: - పాదపద్మావృతై ర్మంత్ర మంద్ర స్వరై: ।
సంచలద్భిశ్శునై: సంచలంతం ప్రభుం - త్ర్యాననం షట్కరం యోగిరాజం భజే ॥

3. కేవలం నిర్గుణం మూర్తి భూతం జగత్ - సృష్టి రక్షాలయా ధారహేతోస్త్రిధా ।
అత్రిణా ప్రార్థితం యుక్త మూర్తి త్రయం-దృష్ట మేకం పున స్తం త్రిమూర్త్యాననమ్

4. మాతృభావానసూయాకృతే గర్భజర-దృష్ట బాల త్రయం యుక్త మేకం సకృత్ ।
బ్రహ్మ చర్య వ్రతం దండ పాణిం వటుం - తాపసై: ప్రస్థితం వృద్ధ శిష్యైర్భజే ॥

5. హంస వాహం క్వచిత్ పక్షిరాడ్వాహనం-నందినావా క్వచిత్ సంచరంతం విభుమ్
నాస్తికానాం మతం నాశయంతం సదా-పండితా ఖండలం స్తౌమి యోగీశ్వరమ్॥

----------

## 85. వందేఽతి రమ్యం । విశ్వైకగమ్యం ।
## ఉన్మత్త దత్తం । గురుదేవమ్ ॥ (పల్లవి)

1. వేదాంత సారం । నానావతారం । - భక్తోపకారం । భజ దత్తమ్

2. సంసార పారం । రుద్రాక్షహారం । - నీహార గౌరం । భజ దత్తమ్

3. కాషాయ చేలం । పాత్రాక్షమాలం । - ఆమ్నాయ మూలం । భజ దత్తమ్

4. జ్వాలాక్షి ఫాలం । ఢక్కా త్రిశూలం । - కంఠాహి నీలం । భజ దత్తమ్

5. పాదాంత శక్రం । విచ్ఛిన్న నక్రం । - శ్రీ శంఖ చక్రం । భజ దత్తమ్

6. కందర్ప రూపం । సౌందర్య దీపం । - యోగీంద్ర భూపం । భజ దత్తమ్

7. మంత్రాత్మ బీజం । తంత్రార్థ భాజం । - శ్రీ యంత్రరాజం । భజ దత్తమ్

----------

86. దత్తాత్రేయా । దత్తాత్రేయా ।
దత్తాత్రేయా । త్రిమూర్తి రూపా ॥ (పల్లవి)

1. నీవే బ్రహ్మవు - నీవే విష్ణువు - నీవే శివుడవు - దత్తాత్రేయా ॥
వాణీ లక్ష్మీ గౌరీ నాథా! దత్తాత్రేయా త్రిలోక పూజ్యా !
శంఖీ చక్రీ ఢక్కా శూలీ । కుండీ మాలీ దత్తాత్రేయా !
కాశీ స్నానము-మాహురి భిక్షయు-సహ్యము శయ్యా-దత్తాత్రేయా !

2. ఒకచో యోగిగ - ఒకచో భోగిగ । దర్శన మిచ్చే - దత్తాత్రేయా!
ధర్మమె ధేనువు - శ్రుతులే కుక్కలు । వెంటబడిన ఓ దత్తాత్రేయా!
దేవదేవతలు - ఋషులును సిద్ధులు । గ్రహములు నీవే దత్తాత్రేయా!
యోగ భ్రష్టుని - నను కాపాడుము । దయతో దేవా! దత్తాత్రేయా!

---

84. దత్తం భావయామి । శ్రీ దత్తం భావయామి ।
గురు దత్తం భావయామి । ప్రభు దత్తం భావయామి ।
ధర్మో ధేను రాగా - దామ్నాయా స్సారమేయా: ।
శంఖీ చక్ర శూలీ । ఢక్కావాన్ దామ కుండీ ।

---

87. దత్తా! నా దత్తా! శ్రీ దత్తా!
నీ వాడనయ్యా నా కింక వేరే దిక్కు లేదయ్యా ॥ (పల్లవి)

అయ్యా! అయ్యా! అయ్యా! దత్తా! ఓ దత్తా! దత్తా! నా దత్తా !
నా తల్లి తండ్రీ! నా సర్వస్వము, నీవేనయా
దత్తా దత్తా ఓ దత్తా దత్తా ! నా దత్తా!
ఏలనయ్యా! నీ కేలనయ్యా, ఈ మౌన భావం?
దత్తా! ఓ దత్తా! దత్తా ! నా దత్తా!
ఏమైన కానీ! నీ పాద పద్మం విడజాలనయ్యా ॥

---

సదా చిత్త చోరా! సహ్యాచల సంచారా! శ్రీ దత్త - శ్రీ దత్త - హే దత్త శ్రీ దత్త!
హే భార్గవోద్ధార! ప్రభుదత్త దత్తా! శ్రీ షణ్ముఖాచార్య! గురు దత్త దత్తా!

----------

88. దత్త రాజా! ఓ దత్త రాజా!
నీ కుక్కనయ్యా! నా దత్త రాజా! (పల్లవి)

నీ పాదాంబుజ మధువులనే గ్రోలెదనయ్యా!
దత్త రాజా ఓ దత్త రాజా ॥
నీ ఉచ్ఛిష్టములనే సదా భుజింతునయ్యా! దత్త రాజా! ఓ దత్త రాజా
నీ వెంత కొట్టినా నిను విడజాలనయ్యా దత్త రాజా....
నీ పగ వారిని పీకెద కరచెదనయ్యా దత్త రాజా...
నీ కొరకై నా ప్రాణములనే అర్పింతునయ్యా ॥

----------

89. కనిపించు దత్తా! కనిపించు దత్తా! కనిపించు దత్తా! నా కండ్లకు
నీ కొరకె దత్తా! నీ కొరకె దత్తా! నీ కొరకె దత్తా నా బ్రతుకు॥
(పల్లవి)

నీ యెడబాటు నే నోర్వలేను - ఎన్నాళ్ళు స్వామీ! ఈ ద్వైత భావం?
నా గుండె చీల్చితి నీ కోసమేను - నీ కింక ఈ లోక సంచారమేలా?

----------

90. దత్తుని తలచెదము - దత్తుని పిలచెదము
దత్తుని కొలిచెదము - దత్తుని వలచెదము॥ (పల్లవి)

కోరిక ఏమియు లేకయె - దత్తుని తలచెదము - దత్తుని పిలచెదము
దత్తుని కొలచెదము - దత్తుని వలచెదము
ఏమీ కోరిక లేని మా తలపుకు పిలుపుకు కొలుపుకు వలపుకు కారణం?
దత్తుని పై గల - మా అనురాగం దత్తుని పై గల మా మమకారం ॥

----------

91. దత్తం భజే గురు దత్తం భజే అత్రి అనసూయ ముని పుత్రం భజే ॥
వాణీపతే బ్రహ్మ వాణీ పతే ! అత్రి అనసూయ ముని పుత్రం భజే
లక్ష్మీ పతే విష్ణు లక్ష్మీ పతే ! అత్రి అనసూయ ముని పుత్రం భజే
గౌరీ పతే శంభు గౌరీ పతే ! అత్రి అనసూయ ముని పుత్రం భజే ॥

---

## 92. శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా!
## ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా! (పల్లవి)

దత్త ముత్తెము చూచితివా? బ్రహ్మానందము పొందితివా?
దత్త దీపము వెలిగినదా? మాయ చీకటి తొలగినదా?
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

1. దత్త నామము వింటివా? దత్త పాదము కంటివా?
దత్త దర్శన మైనదా? దత్త బోధలు ఎక్కెనా?
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

2. దత్త పూజను సల్పితివా? దత్తావేశము వచ్చినదా ?
దత్త గానము చేసితివా? దత్తోద్రేకము కల్గినదా?
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

3. దత్త గద్దెను చేరితివా? దత్త ప్రభువుల మ్రొక్కితివా?
దత్త సేవలు చేసితివా? దత్త కరుణను పొందితివా?
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

4. బ్రహ్మ విష్ణు శివ రూపం బండీ! ముగ్గురమ్మల తత్త్వం బండీ!
ముక్కోటి సురల మూలం బండీ! అదియే దత్తాత్రేయం బండీ !
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

5. గణపతి షణ్ముఖ వీరుండండీ ! రామకృష్ణ హనుమానే నండీ !
సర్వ దేవతా సారం బండీ – సర్వ సిద్ధ అవతారం బండీ !
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

6. శ్రీ పాద శ్రీ వల్లభు డండీ! నరసింహ సరస్వతి యేనండీ !
నారాయణ మాణిక్య ప్రభువండీ! అక్కల్ కోట మహరాజేనండీ!
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

7. సద్గురు షిరిడీ బాబా యండీ! పుట్టపర్తి గల సాయే నండీ!
మూల విరాట్టును గుర్తించండీ! అందరి పూజలు అదియేనండీ!
అందరి శక్తులు అందరి మహిమలు అందరి సిద్ధులు అతడే నండీ!
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

8. ఋషులకు సురలకె జారేడండీ! మనుజుల కెట్టుల దొరికేనండీ!
నిర్మల భక్తికి మెచ్చేనండీ! భోగ మోక్షముల నిచ్చేనండీ!
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

9. దత్తయ్య కెదురే లేదండీ! దత్తయ్య ఇస్తే నిలిచేనండీ!
సర్వ తపస్సుల ఫలమతడండీ! చివరి జన్మలో చిక్కేనండీ!
శ్రీ దత్త దత్తా! గురుదత్త దత్తా! ప్రభుదత్త దత్తా! నా దత్త దత్తా!

---

**93.** గురు దేవా! గురుదేవా! శ్రీ దత్త దేవా! గురు దేవా!
నీట ముంచినా గురుదేవా! పాలముంచినా గురు దేవా!
నిన్నే నమ్మితి గురుదేవా! నీవే నా గతి గురు దేవా!
తాళజాలనో గురుదేవా! వేగమె రమ్మో గురు దేవా!

శ్రీ దత్త సాయీ! గురు దేవా! శ్రీ దత్త హనుమా! గురు దేవా!
శ్రీ దత్త రామా! గురు దేవా! శ్రీ దత్త కృష్ణా! గురు దేవా!
శ్రీ దత్త బ్రహ్మా ! గురు దేవా! శ్రీ దత్త విష్ణూ! గురు దేవా!
శ్రీ దత్త రుద్రా! గురు దేవా! గురు దేవ గురు దేవ గురు దేవా!
దత్తాత్రేయా! గురు దేవా!

---

94. ఉద్ధర ప్రభో! ఉద్ధర ప్రభో! ఉద్ధర ప్రభో! మా ముద్ధర ప్రభో!
దత్త సద్గురో ! దత్త సద్గురో ! దత్త సద్గురో ! హే దత్త సద్గురో!

శ్రీ దత్త గురో! శ్రీ దత్త గురో! శ్రీ దత్త గురో!
మా ముద్ధర, మా ముద్ధర, మాముద్ధర, పతితమ్ శ్రీ దత్త గురో!

---

95.శ్రీ దత్త దేవం - యోగాధినాథం -కోటి సుగుణ సుందరాయ సుందరాయ ।
మాయా లోలం - విశ్వపాలం - భువన సంచారి సుందరాయ ॥

---

**96. అనసూయ పుత్ర గురు దత్తా!**
**అభయంబు నిమ్ము ప్రభుదత్తా!** **(పల్లవి)**

కమలాయతాక్ష! శ్రీ దత్తా! కరుణాంతరంగ! హే దత్తా!
కమనీయ రూప! శ్రీ దత్తా! కలివాద భంగ! హేదత్తా!
హృదయాంతరాన ధ్యానిస్తే - వెను వెంట దత్త విభుడొస్తే -
నను బ్రోవమంచు ఏడిస్తే - గురు సేవ చేయమంటాడు ॥

---

97. అదుగో అల్లదుగో శ్రీ గురు దత్తుడు - మూడు ముఖముల నారు కరముల।
వెలుగుచున్నాడు వేద విదితుడు - ధర్మ దేవతయె ధేను రూపమున
కుక్కలై వేదాలు కూడి నడువగ - అదుగో పరమ పావనుడు
విచ్చేయుచున్నాడు - అదుగో అల్లదుగో॥

---

**98. కనుగొంటి నయా నిను గురు దైవమా**
**వేద వాక్య నిశ్చితార్థమైన మంత్రమా**
**సృష్టి భరణ ప్రళయ కారణ పరబ్రహ్మమా ॥ (పల్లవి)**

ధర్మ ధేనువును నడిపించు దివ్య పాశమా ।
మూడు ముఖముల నారు చేతుల దత్త రూపమా ।
బ్రహ్మ విష్ణు రుద్ర మూర్తి ఘూల వేషమా ।

99.కంటి – సత్యమును గంటి! నే పరమ సత్యమును గంటి!
ఎల్ల దేవతల వేషాల నటుడగు ! శ్రీ దత్త బ్రహ్మమును గంటి!
(పల్లవి)

1. మూడు ముఖముల నారు చేతుల వెలయు దేవుని
ముద్దులొలికెడి మూడు మూర్తుల వేషధారిని కంటి
సూత్రమాలలను గంటి! ఢమరు శూలముల గంటి!
శంఖ చక్రముల గంటి! కాల జటలను గంటి!
కమల లోచనుని గంటి! కాషాయ ధారిని గంటి!
జ్ఞాన బోధకుని గంటి! జీవ తారకుని గంటి!
విధి గంటి! హరి గంటి! హరు గంటి! గురు గంటి!
కామధేనువును గంటి! కాల భైరవుల గంటి!

2. నాల్గు వేదములైన కుక్కలు మొరిగి తెలుపగ వింటి!
సత్యమును వింటి – నే పరమ సత్యమును వింటి!
సృష్టి పాలన విలయ కారకుడొక్కడేయని వింటి!
నా కన్నులను నలుపు కొంటి!
మాయ గాదిది మరల మరలను కంటి!
శ్రీ దత్త గురు పాదముల నంటి, శ్రీ దత్త గురుదేవులను గంటి!
కంటి, సత్యమును గంటి! నే పరమ సత్యమును గంటి!

100. అంతర్యామీ! దత్తాత్రేయా! అరచితినీ! మొరిగితినీ!
ఎప్పటికప్పుడే నీ వలుకులను ॥
అరచి అరచి మొరిగి మొరిగి–నీ పద కములములనిదే
వ్రాలితినీ అంతర్యామీ ॥ దత్తాత్రేయా ॥ (పల్లవి)

1.మారరు జీవులు మారరు జీవులు – నా వాలము వలె వంకరలు ।
క్షణికపు మార్పులు మరల పాతవె పద్ధతులు – అంతర్యామీ! దత్తాత్రేయా ॥

2.పాపక్షయ సులభ మార్గమును వినరు ఎంత చెప్పిననూ ।
వ్యర్థములగు కష్ట మార్గములనే శ్రమపడి చచ్చెదరు–అంతర్యామీ! దత్తాత్రేయా ॥

3. కృత యుగమంతయు అత్రి తపించిన క్షణ దర్శన మిచ్చితివి ।
పిలువకయె వచ్చి నాతోనెప్పుడు ముచ్చటింతువు నా ప్రాణ సఖా ।
అంతర్యామీ! దత్తాత్రేయా ॥

4. నా తోడ నడచి నాతో నిత్యము ఐక్యము చెందితివి! ।
దేవతలకును ఋషులకును అబ్బని భాగ్యము నాకిచ్చితివి ।
అంతర్యామీ! దత్తాత్రేయా ॥

5.హంసను పంపుము గరుడుని పంపుము నందిని పంపుము ఈ లోకమునకు ।
నారద గణపతి హనుమదాదులు పరమ పావనులు కలరు గదా నీ సేవలకు ।
అంతర్యామీ! దత్తాత్రేయా ॥

6.చాలు చాలునిక కొంత విశ్రాంతి నొసగుము స్వామీ ।
నీ రూపములో ఇక ఐక్యముగానీ నా రూపము । అంతర్యామీ! దత్తాత్రేయా ॥

- - - - - - - - - -

## 101. దత్త గురువుకు దండాలు
దత్త ప్రభువుకు జేజేలు ॥ (పల్లవి)

1. సృష్టి కర్తకు – సృష్టి భర్తకు – సృష్టి హర్తకు – పరబ్రహ్మకు ॥
2. వాణి భర్తయు – లక్ష్మీధవుడును – గౌరీ పతియగు – మూలవిరాట్టుకు ॥
3. ఆ త్రిమూర్తులే – తన వేషములై – విశ్వమంతయును – తానొకడేయగు ॥
4. శంక చక్రముల ఢమరు శూలముల కుండీ మాలల పట్టిన వటువుకు ॥
5. అత్రిపుత్రునకు – అనసూయ పట్టికి – అనఘా ప్రియునకు – ఆనందాత్మకు ॥
6. వేదపురుషులే – శునకాకృతులతో – పదముల, వ్రాలిన – పావన మూర్తికి ॥
7. ధర్మదేవతయె – పాహిపాహియని – గోవుగ చేరిన – విశ్వపాలునకు ॥
8. అష్ట సిద్ధులను – వేయి చేతులను – కార్త వీర్యునకు – ఇచ్చిన స్వామికి ॥

9. విష్ణు దత్త పితృ-శ్రార్ధము నందున - భోక్తగ వచ్చిన -మంత్ర బ్రాహ్మణునకు ॥
10. వేదశాస్త్రముల- సారము నంతయు - పిండియిచ్చిన - జ్ఞాన సాగరునకు ॥
11. కనుసైగలతో- భోగ మోక్షముల - భక్తుల కిచ్చెడి - భగవంతునకు ॥
12. షోడశ కళలతొ- పూర్ణిమ వెలుగుల - పదునారేడుల- ముగ్ధ బాలునకు ॥
13. చిలిపి చేష్టలతో - విశ్వనాటకమును - రక్తికిచేర్చెడి- జగన్మోహనునకు ॥
14. పరశు రామునకె-పరమాచార్యుడు-స్కంద గురువుకె-ఆధ్యాత్మిక గురువగు ॥
15. సృష్టి స్థితి లయ - కారణ బ్రహ్మము - మూడు ముఖముల- తానని తెల్పిన ॥
16. వేదము చెప్పిన- నిర్వచనమునకు - పూర్ణసమన్వయ- మగు బ్రహ్మమునకు ॥

---

## 102. అంతా దత్త మయం - ఈ జగమంతా దత్త మయం
## దత్త మయం - శ్రీ దత్త మయం
## గురు దత్తమయం-ప్రభు దత్తమయం (పల్లవి)

1. పంచభూతము లంతటనుండు - బ్రహ్మమంతట దత్తుడె కలడు ।
నేను లేనిది నేను కానిది - ఏమున్నదిట ఎచ్చటనైన ।
విశ్వ కర్తను విశ్వ భర్తను - విశ్వ హర్తను దత్తుడు నేను ।
సృష్టి నాటక సూత్రధారిని - పాత్ర ధారిగా అవతరింతును ॥

2. నీకై నీవుగ నను గుర్తించవు - నేను తలచిననె నను గుర్తింతువు ।
నా క్రీడ ఇదె నవరస భరితము - నను సేవించుము నా దాసుడవై ।
ప్రతి ఫలమేమియు కోరకనన్నే - ప్రేమించుమిదే ముక్తికి మార్గము ।
నా సద్గుణముల నభిమానించుము - కారణ మిదియే కావలె పూజకు ॥

3. అష్ట సిద్ధుల అవసరమేల - సుందరాకృతికి సొమ్ములు ఏల ।
జ్ఞాన యోగమే నా సౌందర్యము - జ్ఞానులు వ్యక్తిని గుర్తించెదరు ।
ఎన్నో పాత్రల ఏక కాలమున - అభినయింతునీ చలనచిత్రమున ।
ఏ వేషమైన పతిని పతివ్రత - దత్తుని భక్తులు తెలుసుకొందురు ॥

దత్తుడు నేనే - భక్తుడు నేనే - ఒక్కడె మీమీ భావ సిద్ధుడు ।
సత్యం నేనే - సర్వం నేనే - నిత్యం నేనే - నీవూ నేనే ॥

103. కొండల రాజా! ఈ బండ మనసుల
భక్తి ఝరులిక పుట్టవు పుట్టవు
కుందేటి తలపై కొమ్ము పుట్టినను
ఎండ మావుల నీరు చిక్కినను ॥ (పల్లవి)

1. రాధ ఎచ్చట! మీర ఎచ్చట! – గోదా ఎచట! నాంచారి ఎట! ।
శంకరుడెచట! రామానుజుడెట! – రామకృష్ణ పరమహంస ఎచ్చట! ॥

2. పతులను సతులను ధనముల గృహముల – కాలదన్నిరే నీ కొరకై ।
ఒక్క గంటయును నీ ముచ్చటలో – స్థిరముగ నుండరు చంచలచిత్తులు ॥

3. చలన చిత్రముల వ్యర్థ భాషణముల – గంటలు గంటలు ఆసీనులగుచు ।
పిడుగులు బడ్డను వినపడవవియే – బురద గుంటయే వీరికి బ్రహ్మము ॥

- - - - - - - - - -

104. దిగి దిగి వస్తున్నాడు ।
దత్తుడు దిగి దిగి వస్తున్నాడు ॥ (పల్లవి)

1. మునులను వదలి గొల్లల వద్దకు – ఆశ్రమము వీడి రేపల్లె లోకి ।
కాషాయము వీడి జిలుగు గుడ్డలతో – దండము విడచి వేణువు బట్టి ॥

2. వేదము వదలి పాటల పాడుచు – రుద్రాక్షల వీడి ముత్యాల సరముల ।
త్యాగము విడచి భోగముతోడ – యోగి రాజయిన ప్రణయలోలుడిగా ॥

3. పామరులనైన ఉద్ధరించుటకు – పామర వేషము పామర భాషతో ।
శాస్త్రాల వదలి శ్రుతి పండితుడు – కొంటె వాడగు గొల్ల వానిగ ॥

4. బ్రహ్మర్షులకును అందనట్టిది – బ్రహ్మానందము నీయ పామరులకు ।
జ్ఞాన సారమే భక్తి యోగమని – తెలియ చెప్పుటకు గోప వేషమున ॥

- - - - - - - - - -


## 105. బ్రహ్మన్న నేనె, వెంకన్న నేనె, రుద్రన్న నేనె ఓరన్నా (పల్లవి)

హనుమన్న నేనె గరుడన్న నేనె - శేషన్న నేనె ఓరన్నా।
రామన్న నేనె కృష్ణన్న నేనె - రంగన్ననేనె ఓరన్నా।
గణపన్న నేనె లలితమ్మనేనె - నావేషములివి ఓరన్నా।
సర్వవేషముల దత్తుడొక్కడే - పరబ్రహ్మమన ఓరన్నా।
మతకలహమేల? వేషధారియగు - దత్తన్న ఒకడె ఓరన్నా।

భిన్న మార్గములు భిన్నదేవతలు - భిన్న జీవులకు ఓరన్నా।
నానానదులును నానా పథముల - నాలుగు జలధుల పడునన్నా।
నాలుగు జలధులు పేరుకు వేరగు - జలధి ఒక్కటే ఓరన్నా।
సర్వమతస్థులు విశ్వజీవులిల - నన్నె చేరుదురు ఓరన్నా।

సర్వ శక్తులును కలవాడనుచు - సర్వ సమ్మతము ఓరన్నా।

నిరాకారముగ సాకారముగను - ఉండగలడతడు ఓరన్నా।
నిరాకారమును ధ్యానించ కష్ట - మాకారమె సులభంబన్నా।
ఆకారములందున పూర్ణంబగు - నరాకారమే ఓరన్నా।
దర్శన స్పర్శ సంభాషణ - సహవాస లాభమది ఓరన్నా।
నరగుణములుండు బాహ్యరూపమున - లోపలతత్త్వము వేరన్నా।
విద్యుత్తీగెనుచూడగ బయటకు - మామూలుతీగెయేనన్నా।
మనుష్యతనువున పరమాత్మ వచ్చు - గుర్తించలేరు ఓరన్నా।
శరీరగుణముల నాలోకించుచు - నరుడని భ్రమింతురోరన్నా॥



(దత్తస్వామి)

దత్తులోరమండీ - మేమే దిగివచ్చితిమండీ...

106. బ్రహ్మము నేనేరా
పరబ్రహ్మము నేనేరా ఓ జీవా
పరాత్పర బ్రహ్మమూ నేనేరా.

నన్ను చేరిన - చేరవలసిన - గమ్యము లేదిక
లేదిక - లేదిక - లేదిక - లేదిక -బ్రహ్మము

సృష్టి కర్తను - సృష్టిభర్తను - సృష్టి హర్తను
సృష్టి అంటని - బుద్ధికి చిక్కని - భక్తిగమ్యుడ -బ్రహ్మము

ఎవ్వడు యముడు -ఎవ్వడింద్రుడు-నా భావరూపులే
నన్ను మించిన -ధర్మాధర్మము - లెచ్చట నున్నవి... -బ్రహ్మము

నీ ఇంటిలోనే - నే కొలువుదీరి - ఉండియుంటిని
పిచ్చివాడా! నీ కాళ్ళుతిప్పుట - ఎందుకు ఎందుకు?.. -బ్రహ్మము

నేను తలచిన - చిటిక లోపల - అందుకుందువు
యుగయుగ తపములు-చేసిన అందని బ్రహ్మపదవిని..-బ్రహ్మము

నాపై దృష్టిని స్థిరముగ నిల్పుము - తిప్పకు పక్కకు
నాదు నామము-నీదు ఊపిరి-శబ్దము చేయుము.. -బ్రహ్మము

నా ఆజ్ఞలేకయే - ఎవ్వడేమియు - నీకీయలేడు
నన్నర్థించియే -వరముల నిత్తురు-దేవదేవతలు.. -బ్రహ్మము

నన్ను తెలిసిన - వాడు ఎవ్వడు - అన్యుల చూడడు
అన్ని చివరల - చిట్ట చివరి - వాడను నేనే.. -బ్రహ్మము

నీపై దయతో - స్వయముగ వచ్చితి - నీవు తరించగ
కంటిమాయ - తెరలను త్రోసి - గుర్తు పట్టుము.. -బ్రహ్మము

ఋషులును దేవులు - గుర్తు తెలియక - వెతుకుచుండగ
నీదుఇంట - నీదువెంట - నీదుజంట - ఉంటినే.. -బ్రహ్మము''

107. నందనా! ఓ నందనా! నందనా! నా నందనా!
నందినీ! ఓ నందినీ ! నందినీ! నా నందినీ!

(పల్లవి)

1. చందన మేలా? పుష్పములేలా? దీపములేలా? ।
ధూపములేలా? నాకు నీ నైవేద్యమేలా?॥

2. చందన మందలి గంధము నేను – పుష్పములో పరిమళమును నేను
దీపములో ఘన తేజము నేను – ధూపములో గల సురభియు నేను
నీ నైవేద్య సారము నేను ॥

3. అష్ట సిద్ధులను భ్రమలను వీడుము – పాపలకేగద మహిమల వింతలు ।
జ్ఞాన యోగమున గమ్యము చేరుము–జ్ఞాన యోగమన తెలియుట చెప్పుట ॥

4. సర్వజీవులును నీ సోదరులేగద – మునుగుచున్నారు కాలార్ణవమున ।
ఉద్ధరించుము ఏ స్వార్థము తలచక–నా మార్గ ప్రచారమె నా నిజమగు సేవ ॥

5. ఏనాడో నిను ముక్తుని చేసితి – బంధమున్నదని భ్రమలో నుంటివి ।
నీవే నేనని నేనే నీవని – తెలియ చెప్పుటకు ఏతెంచితిని ॥

6. ఒక సమయమునవె నానా రూపముల–అవతరించి భువి సంచరించెదను ।
కనుగొన తరమె బ్రహ్మర్షులకును – గురువుగ వచ్చిన భగవానుడను ॥

7. సామాన్యునివలె కనపడుచుందును – జ్ఞానులు చూచిన గుర్తింతురునను ।
సంశయాత్మకులు సందేహింతురు – మాయా మకరము కోరల గ్రుచ్చగ ॥

8. నా కాలి కుక్కయె నిన్నింద్రుని చేయును – కాలభైరవుడె శ్రీ లక్ష్మీ దేవత ।
నా పాద సేవయె తన ఉచ్ఛ్వాసముగా–నా ప్రాణేశ్వరియె జీవించుచున్నది ॥

9. నామ రూపముల రసమేమున్నది – నా సద్గుణముల రసమాస్వాదించుము ।
సద్గుణివై నా సేవకు రమ్ము – ముక్తి యనగ నిక వేరేమున్నది? ॥

(షట్చక్రములగూర్చి స్వామి ఎంత విపులముగా వివరించారో విని తరింతుము గాక.)

108. ఏడవ కొండను నీవుండినావు
మొదటి కొండనె ఎక్కగ లేదు
ఏడుకొండలను ఎప్పుడెక్కెదను?
నా వల్ల కాదింక నారాయణా
నీ కరుణ లేక నేనెక్కలేను ॥ (పల్లవి)

1. మొదటి కొండయె మూలాధారము - భూమి తత్త్వమిది మాతృస్థానము ।
రెండవ కొండయె మణిపూరమగు - జల తత్త్వంబది జనకస్థానము ॥

2. పృథివీ జలములు కలసిన పుట్టును - సర్వ వృక్ష తతి జీవోద్భవమది ।
ఆకాశ మేఘ సంభవజలమగు - భూమ్యాకాశము లంబయు తండ్రియు ॥

3. మూడవ కొండయె భర్తృ స్థానము - భార్యా స్థానము స్త్రీ పురుషులకిల ।
అగ్ని తత్త్వమది స్వాధిష్ఠానము - కామ క్రీడలు వేడి వల్లనగు ॥

4. నాల్గవ కొండయె సంతానమగును - వాయు తత్త్వమది అనాహతము ।
హృదయమునందున ప్రేమావేశము - సంతాన బంధ మచ్ఛేద్యమగుట ॥

5. ఐదవ కొండయె నర గురు బంధము - ఆకాశపథము విశుద్ధ చక్రము ।
కంఠ స్థానము గురువు పల్కునిల - గళమున మాటల గారడి చేయును ॥

6. ఆరవ కొండయె నానా దేవులు - మనో రూపులుగ ఆజ్ఞాచక్రము ।
దత్త వేషములు వరములనిత్తురు - వేషి దత్తుడు జారిపోవును ॥

7. ఏడవ కొండయె సహస్రారమగు - బుద్ధి జ్ఞానము శీర్షమునందున ।
దిగంబరుండగు దత్తుడుండునట - దిగంబరుండన నిజ వేషధారి ॥

8. కుండలినివి నేను జీవతత్త్వమగు – చిజ్జడమిశ్రమ శక్తి తరంగము ।
అనఘయు మధుమతి దత్త ప్రేయసి – సర్వ జీవులును కుండలిని లేను ॥

9. ఆరు కొండలను వంకర గతితో – దాటి పోవవలె మాయా చేష్టల ।
మాయా బంధము లివియె చక్రములుగ–ముల్లు తీయవలె ముల్లు సాధనము ॥

10. మాయాకర్షణ బంధచక్రముల – దాటి మాయతో నిన్ను చేరవలె ।
యోగశాస్త్రమున ఇదె తాత్పర్యము–బొమ్మ చక్రములంc దలతురు మూఢులు ॥

- - - - - - - - - -

## 109. కొండెక్కవె అనఘ కొండెక్కవె
## నీ వక్కనే ఉండి ఎక్కింతునే । (పల్లవి)

1. ఏడవ కొండను ఎక్కినచో – నీవూ నేనే మిగులుదుము ।
సర్వ బంధములు తెగిపోవగ – భగవద్బంధమె మిగులునుగా ॥

2. మొదటి కొండయదె తల్లి పాశము – మూలాధారం పృథివీ తత్త్వం ।
జననీ స్థానం మాయా గర్భం – చక్రం బంధం – పరిభ్రమన్తం ।
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

3. రెండవ కొండయె తండ్రిపాశము – మణిపూరాఖ్యం చాంభస్తత్త్వం ।
జనక స్థానం మాయా స్నేహం – చక్రం బంధం – పరిభ్రమన్తం ।
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

4. మూడవకొండయె వైవాహికంబు – స్వాధిష్ఠానం వహ్నిస్తత్త్వం ।
కామస్థానం పరిభ్రమన్తం – చక్రం బంధం మాయా చేష్టం ।
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

5. నాల్గవ కొండయె సంతాన ప్రేమ – అనాహతాఖ్యం వాయోస్తత్త్వం ।
పుత్ర స్థానం పరిభ్రమన్తం – చక్రం బంధం మాయాలీలం ।
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

6. ఐదవ కొండయె నరగురు సేవలు - విశుద్ధముక్తం గగనం తత్త్వం ।
నరగురు భూమిం పరిభ్రమన్తం - చక్రం బంధం మాయాబోధం ।
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

7. ఆరవ కొండయె సురలు వేషములు - ఆజ్ఞాఖ్యాతం మానస తత్త్వం ।
చక్రం బంధం మాయారూపం - దేవస్థానం పరిభ్రమన్తం
అతిక్రమించుము వక్ర గమనా ! ॥

8. మాయాబంధముల మాయచేతనే - దాట కుండలిని వంకరగతియదె ।
కుండలినియన్న చైతన్య శక్తి - జీవతత్త్వమె నడకయె సర్పము ॥

9. సహస్రారమె బుద్ధి స్థానము - సహస్ర దళములె జ్ఞాన జ్యోతులు ।
ఏడవ కొండన అదియె అనఘా - పూర్ణ పద్మమదె నీ పూర్ణ పదము ॥

10. నీనా బంధము ఒక్కటియె మిగులు - చక్రాల దాట అఘమే కాదది ।
అనఘా! కొండల నారింటినెక్క - అరు చక్రముల దాటుట సారము ॥

11. మధుర భక్తిచే మధుమతియగుదువు - తీవ్రాకర్షణ జలపాతమదే ।
నా అనుగ్రహము కల్గిన గానీ - మధుమతి భావము పుట్టదు జీవికి ॥

12. యోగ శాస్త్రమున చక్రములనగా - ఆరుకొండలన అంతరార్థమిదె ।
యోగి రాజుకే తెలియును యోగము - పిచ్చి గురువులే బొమ్మలనమ్మిరి ॥

13.మాయ ప్రేమలివి స్వార్థ లక్ష్యములు-తమ సుఖములకే నిను ప్రేమింతురు ।
సంసార వార్ధి సుడిగుండములివి - ఈదువానినే ఆకర్షించును ॥

14. పరిభ్రమింపగ చేయును చిక్కగ - వినోద సుఖమును కలిగించు కొంత ।
ముంచి వేయునే తుదకు దు:ఖమే - మృత్యువుపాలై పోదురు జీవులు ॥

15. సారము తెలియని పండిత మూఢులు - చక్రములనగా పద్మములందురు ।
దళముల బీజాక్షరముల వ్రాయుచు - పిచ్చి బొమ్మలను ఊహింతురచట ॥

16. పంచభూతములు మనస్సు కలిసి – ఈయారు సృష్టి చక్రములివియే ।
పాంచభౌతికము మానసబంధము – భ్రమ కారణమగు భ్రమించు చక్రము॥

17. పంచభూతముల జగత్తునందే – మనో బంధమే ఆరు చక్రములు ।
మాయ ప్రేమతో సంతృప్తి పరచి – మనస్సునంటక ప్రవర్తించుటే
కుండలిని వక్ర గమనమందురే ॥

18. కన్నులు మూయుచు చక్రాలలోన ఉన్న రీతిగా ఊహించి శిశువు ।
వాటిని దాటగ యత్నించునహహా! ఏమందునే ఈ వెర్రి చేష్టలను – పిచ్చి
గురువులే ! పిచ్చి శిష్యులే ! ॥

19. యోగిరాజునే దత్తాత్రేయుని – శరణము జొచ్చుము వివరించునతడు ।
నరగురువు వేరు నారాయణుడగు–సద్గురువు వేరు వదలక పట్టుము ॥

20. చిక్కడు దొరకడు టక్కరిదొంగయు – దత్తాత్రేయుడు మాయా వేషుడు ।
గుర్తించి పట్ట విదిలించు నతడు – జారిపోవునే బ్రహ్మర్షులకును ॥

21. సామాన్యునివలె నుండును చిక్కడు – చిక్కించుకున్న అధముని వలెనగు ।
అధమాధముడై నటించు చేష్టల – పట్టు సడలగా పరుగెత్తి పోవు ॥

22. స్థిర విశ్వాసము చెదరని భక్తికి – లొంగి పోవునె శ్రీ దత్త గురువు ।
బోధించునతడు సర్వ రహస్యము – యోగ్యతనుండిన పరీక్షించియే ॥

23. యోగ శాస్త్రమన భగవద్యోగము – సంసారబంధ విచ్ఛేదంబే ।
చక్రాలదాటి పోవుటయనగా – సహస్రారమె భగవత్సన్నిధి ॥

24 ఈ రహస్యమును నీకు చెప్పితిని – నా ప్రియసతియగు అనఘువు కావున ।
సురలును మునులును ఈ సారమునిటు–తెలియక నుంటిరి అనఘ ధన్యవే ॥

---

## 110. శ్రీ దత్తోఽహం గురుదత్తోఽహమ్
## ప్రభు దత్తోఽహం శృణురే జీవ! (పల్లవి)

నానా మార్గా న్గురూన్విలోక్య – భ్రమవికటధియ శ్శిష్య భ్రమరాన్ ।
అవతీర్ణోఽహం వేణోర్గానం – శ్రుతి సిద్ధాన్తం రచయామీహ ॥

గోపరిపాలో గోపాలోఽహం – ధర్మో గౌరియ మనుసరతీహ ।
సర్వే గురువో ప్యాకృష్టాస్స్యు – రితి కృష్ణోఽహం మూర్తిర్దత్త: ॥

చత్వారోమే వేదాశ్శిష్యా: – సామవేద ఇహ పద్మాఖ్యాతా ।
ఋగ్వేదోఽయం బాల:కృష్ణో – యజురజయోఽయం భీమస్తుర్య: ॥

శఙ్కరోఽహమపి రామానుజ ఇతి – మధ్వాచార్య స్త్రిగురు: పూర్వమ్ ।
శఙ్కర విష్ణు బ్రహ్మత్రిమూర్తి – రవతీర్ణోఽహం మూఢ: కలహ: ॥

----------

## 111. దత్తులోరమండీ – మేమే దిగి వచ్చితి మండీ ॥
## (పల్లవి)

సాధన పూర్తిగ చేయకయే! కొన్ని సిద్ధులను పొందగనే ।
అవతారములుగ గురువులుగా! బ్రహ్మోఽహమని కొందరిలన్ ।
అష్ట సిద్ధులకు అధిపతియౌ! సృష్టి స్థితి లయకరుడతడే ।
ఆంజనేయుడే వినయముతో! దాసోఽహమ్మను మాకుగదా ॥

సృష్టి స్థితి లయ కర పదమే! – మా కిరీటమిది ఇచ్చితిమి ।
అతడికె బాధ్యత లేదు యికన్! అవతారముల రమించెదము ।
మా సొమ్ములేను సిద్ధులిలన్! బహుమానముగా ఇచ్చెదము ।
జ్ఞానమె ప్రేమయే మా గుర్తు! అవె మా రూపము, మా కళయౌ॥

మా ఊహలేను జగమంతా! అష్ట సిదులును ఊహలుగా ।
ఊహలె జీవులు వినోదమే! ఊహించు వ్యక్తి మేమేగా ।
సృష్టి, స్థితి లయ కారణమౌ! ఒక్క బ్రహ్మమే చిద్ఘనమై ।
దత్తా కృతిగా వెలిగెదము! బ్రహ్మ విష్ణు శివ వేషములన్ ॥

----------

టీవీ వ్యసనాలలో అగ్రగణ్య. దానిని సంన్యసించమని సాధకులకు స్వామి బోధ.

## 112. త్యజరే టీవీం త్యజరే టీవీం - టీవీం త్యజరే మూఢమతే ॥

(వల్లవి)

1. ఎదురుగ కాలుడు కాలపాశమును - గిరగిర త్రిప్పుచు నిలచి యుండగా ।
టీవీ దృశ్యములేవియు నవి నిను - రక్షింపనేర వని తెలియుమురా ॥

2. కాలము శక్తియు పరిమితములుగద - వ్యర్థముచేతువు వాటిని మూఢా ।
పన్నీరములను బూడిద ఁబోసిన - చివరి క్షణమున విలపింతువురా ॥

3. ఎంతో శ్రద్ధగ శ్వాసను బిగించి - టీవీ దృశ్యము చూతువు జీవా ! ।
ఆ శ్రద్ధలోన సహస్ర భాగము - దత్తుని పై నిలపిన చాలునురా ॥

4. నిన్నుద్ధరించ శ్రీ గురు దత్తుడు - నరావతారమునెత్తియు భువిలో ।
సంచరించునిదె పదముల పట్టుము - టీవిని బద్దలు చేయుము జీవా ॥

5. నీ తపమును భంగము చేయగనిదె - అప్సరసలందరును గుమికూడియె ।
టీవీ రూపము తాల్చిరి వలయై - నిన్ను పట్టిరిట బయటకు రారా ॥

6. కలి పురుషుని ధర్మ పత్ని టీవియె - నీ శక్తి పీల్చి పిప్పిని చేయును ।
కాలము చంపును నిన్ను చంపునది - మానవ జీవిత మత్యల్పమురా ॥



(దత్తస్వామి)

భజ భజ భాస్కర కుల సంజాతం...

## దత్త కీర్తన.

**113. ఇతడే దత్త గురుడు - పరాత్పరుడు - నరవరుడు ।**
**మన దేహముల-ఘన మోహముల-సందేహములెపుడు ॥**
**(పల్లవి)**

1. చిలికె వేదమును - పలికె గీతలను - ఒలికె భజనలును ।
చూపె మహిమల - చేసె బోధల - బ్రోచె భక్తుల ॥

2. మాయగంతల- త్రోసి కంతల- కనుడు వింతల ।
సూత్రధారియౌ అత్రి పుత్రుడే పాత్రధారి యగు ॥

3. అవతరించును భువిచరించును మదిహరించును ।
పాత్రోచితపు జీవవాక్కుల పలుకుచుండును ॥

4. మాయమాటల మాయ చేష్టల నటనలోలుడు ।
భక్తులకైన కనుల cగప్పును మహా మాయను ॥

5. ఈ చరాచర సృష్టి అంతయు వాని ఆటకే ।
ఆడుచుందురు జీవులెప్పుడు ఆట బొమ్మలే ॥

6. వేద తైలపు జ్ఞాన దీపము చూపునెప్పుడు ।
భక్తి పథమున ఊతమిచ్చుచు నడక నేర్పును ॥

---

**114. రమించు వాడెవరురా! నిను వినా ! గురువరా! దత్తా !**
**(పల్లవి)**

1. అనేక వేషములలో - నరావతారములలో ।
రమింప cజేసి పరులన్ - రమించు చుందువెపుడున్ ।
సహస్ర శీర్ష పురుషా - సహస్ర నేత్ర చరణా ।
విభిన్న పాత్ర రమణా - వినోద మోద రసికా ॥

2. ఒకండవై రమణమున్ - వరించి చేసి జగమున్ ।
రమించి సాక్షి వగుచున్ - నటింప కోర్కె కలుగన్ ।
జగత్తు దూరితివిగా - రమించుచు న్నటుడవై ।
రమించు రాముడనగా - వినోదమే జగములే ॥

3. స్వభక్త కర్షకుడవై - రమింప చేసి పరులన్ ।
జగాన కృష్ణుడనగా - ప్రసిద్ధి చెందితివిగా ।
నిరంతరంబు జగమున్ - చరించు చుందునిటులన్ ।
వినోద మాగదుగదా - రహస్య సత్య మిదియే ॥

---

## 115. దత్తాత్రేయం దత్తాత్రేయం - దత్తాత్రేయం కోజానాతి?
## బ్రహ్మర్షిర్వా దేవో వాస్యాత్ -దత్తాత్రేయం కోజానాతి?
(పల్లవి)

1. పూర్ణ వినోదం మాయాలోలం - మూలస్య మూల మనూహ్యా తత్త్వం ।
సద్గుణ దుర్గుణ లీలా కేళిం - బ్రాహ్మణోత్తమం చండాలంచ ॥

2. పరమ కఠోరం బాహ్యాకారం - కరుణా సాగర మంతస్సారం ।
నిందా స్తోత్రై రలిప్త మేకం - క్రీడయంత మిహ కృతావతారమ్ ॥

3. దత్తం ఛిన్నం దత్తం ఛిన్నం - మూఢా ఏవం వదంతి లోకే ।
మాయా బంధా స్సర్వే ఛిన్నా: - తదీయ దృష్ట్యా కైవల్యాయ ॥

4. ధర్మ బద్ధ మపి ధర్మాతీతం - జ్ఞానానందం రస స్వరూపం ।
కర్మణిమగ్నం నకర్మ బద్ధం - కర్మ ఫలానాం ధాతారంతమ్ ॥



శ్రీమతి గాయత్రి, ప్రియాంక
మానస

స్వామి స్వయముగా పాడిన
భజన పాటల క్యాసెట్లో "కోరస్"
ఇచ్చిన భక్త శిరోమణులు

# 116. శ్రీ దత్త పరమార్థ సుబోధక పద్యావళి

1. తుంచుము తెంచుము చూర్ణము చేయుము కాల్చుము మాడ్చుము కోరికలన్
నిర్మల భక్తిని సంపాదించుము స్వామిని కట్టెడి బంధమదే
జపములు తపములు భజనలు పూజలు కామకృతంబులు వ్యర్థములే
జయజయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో ।

2. భగవద్గుణముల ఆకర్షణతో నారాధించుము దత్తగురున్
ఇచ్చుట కోర్కెలు కర్మసుసాధ్యములచ్చుట సాయము కావలయున్
ఎవ్వరు నిను గుర్తించరు నిష్క్రియతోనట భీతిలి యేడ్చెదవు
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో ।

3. నీకై వచ్చెడి అతిథిగ నిష్కామార్చన జేయుము నిత్యమిలన్
భిక్షుక భోజన లక్ష్యము మానుము కసరుము నిన్నును దేవుడిటన్
అతిధికి సర్వ సపర్యలు వరములు నీకును కోరికలేని యెడన్
జయ జయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో ।

4. స్వామికి సిద్ధులు సొమ్ములు వాటిని కోరెడి భక్తులు వేశ్యలిలన్
అవినాభావిగ నుండును జ్ఞానము సౌందర్యముగా తత్పరలౌ
కుల వధువుల వలె తన్మయ దృష్టులు సద్భక్తులు శ్రవణైక పరుల్
జయ జయహే పరమార్థ సుబోధక । సత్య నిరూపక । దత్తగురో ।

5. నైమిశ వనమున గురుపీఠాసన మందున ఆసీనుండగుచున్
ఋషులును సిద్ధులు సురలును ప్రణతులు సేయగ సర్వజగ ద్విభుడై
వాణియు లక్ష్మియు గౌరియు ప్రియసతులై కొలువగ నా నందముతో
జయజయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో ।

6. సర్వజగత్తుకు కర్తయు భర్తయు హర్తయు తానొక్కండగుచున్
వేదము చెప్పిన లక్షణపూర్ణ సమన్వయ మిచ్చుటనే జరుగన్
దత్తుండొకడే బ్రహ్మము దేవతలందరు దత్తుని వేషములే
జయ జయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో ।

7. బ్రహ్మహరీశ్వర ముఖముల జగముల జనిధృతిలయముల తానొకడే
చేయును సృష్టిస్థితి లయ కారకు లామూర్తులుగ ప్రసిద్ధి గదా
ముమ్మూర్తులలో వ్యక్తిగ వేషియు నటుడగు మూల విరాట్పురుషా
జయజయ హే పరమార్థ సుబోధక । సత్య నిరూపక । దత్తగురో ।

8. శంఖము చక్రము ఢక్కయు శూలము కుండియు మాలయు హస్తములన్
నాలుగు వేదములును శునకములుగ ధర్మము గోవుగ వెంటబడన్
నానాఉఉక్కృతులనుఁ దాల్చుచు బోధలఁజేయుచు వసుధా సంచరుడై
జయజయహే పరమార్థ సుబోధక! సత్యనిరూపక । దత్తగురో!

9. అనసూయాత్రుల తపములు మెచ్చియు దత్త సుతుండగు దత్తుడిలన్
కోరికలేకయె సేవలఁజేసిన భక్తులకును దత్తుండగుటన్
కనుగొనతరమే? స్వామిని మాయనుఁ గప్పుచు నిల క్రీడించునుగా
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో!

10. చిక్కని వారికి చిక్కును చిక్కిన వారికి జారును చిక్కడిలన్
క్షణమున ( దోచును క్షణమున మాయను కన్నులఁగట్టును గంతలుగా
జగతిని చూచుచు సాక్షిగ జగతినిఁ జొచ్చును మాయావేషముతో
జయజయహే పరమార్థ సుబోధక ।సత్య నిరూపక । దత్తగురో!

11. మార్గశిరంబున పూర్ణిమ రోజున మొదటగ నత్రియె చూచెనుగా
దత్తుడు త్రిముఖంబులతో షట్కరములతో నిలచెను వ్యోమమునన్
షోడశ వర్ష వయోధరుడై త్రిజగన్మనమోహన సుందరుడై
జయజయహే పరమార్థ సుబోధక । సత్య నిరూపక । దత్తగురో!

12. సిద్ధుల జూపుచు నాస్తికు నాస్తికునిగ మార్చుచు ప్రారంభమునన్
క్రమముగ బోధలఁ జేయుచు పామరులకు పామర సంభాషణుడై
పండిత భాషల పండితులకు బోధించును శ్రుతి సిద్ధాంతములన్
జయజయ హే పరమార్థ సుబోధక! సత్యనిరూపక । దత్తగురో!

13. సృష్టిస్థితి లయ పునరావృత బిందువుల న్మధ్యమమేదియనన్
బిందుత్రయ మధ్యమమేదయిన న్పరియగు మూర్తి త్రైతములో
విధిముఖ మధ్యము హరిముఖ మధ్యము శివముఖ మధ్యము నొక్కొకచో
జయజయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో!

14. శంకర రామానుజ మధ్వాచార్యుల మతగురు రూపంబులతో
ప్రస్థానత్రయ భాష్యములను వ్రాసిన వేదాంతాచార్యునిగా
గంగా యమునా సరస్వతీత్రయ సంగమ తీర్థ ప్రయాగసమా!
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో!

15. షోడశ కళలను షోడశ రూపము లెత్తుచు మాయానాటకమున్
అవతారంబులతో నాడించుచు నందియు నందక లీలలతో
నిత్యవినోదిగ నమ్మినవారికి నొసగుచు సేవాభాగ్యములన్
జయజయ హే పరమార్థ సుబోధక। సత్యనిరూపక । దత్తగురో।

16. భార్గవ షణ్ముఖ గురుడును శంకరదేశిక కుల వాదస్తములన్
పోగొట్టగ తా చండాలుండై ఎదురుగ కాశీ వీధులలో
నాలుగు కుక్కలతో కనపడి బోధించిన అవధూతాగ్రసరా ।
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో।

17. దత్తుండొకడే బ్రహ్మగ సృష్టిని విష్ణువుగా పరిపాలనమున్
శివునిగ లయమును చేయుచునుండును త్రిమూర్తులాయన వేషములే
బ్రాహ్మము శైవము వైష్ణవమనునది పామర మతమిది తెలిసినచో
జయజయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో।

18. శ్యామకమల నయనుండగు హరిగా నింద్రుడు చూచెను పులకితుడై
పింగళనాగుడు శంకరరూపిగ బదరీ సిద్ధులు బ్రహ్మతనున్
త్రివదన షడ్భుజ రూపము నత్రియు మనుజాలు మాయా రూపములన్
జయజయహే పరమార్థ సుబోధక ।సత్యనిరూపక।దత్తగురో ।

19. బాహుసహస్రము నష్ట విభూతుల హైహయకులజాన కిచ్చితివీ
భోక్తగ వచ్చియు విష్ణుదత్త పితృదేవతలం గడ తేర్చితివీ
నా కొరకై కరుణారస సాగర । ఏ రూపముతో వచ్చెదవో
జయజయహే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో।

20. హే కమలాసన । హే కమలేక్షణ । హే కమలాస్త్రవపుర్దహన!
హే శ్రుతి బోధిత పూర్ణ సమన్విత లక్షణ లక్ష్య బ్రహ్మతనో ।
త్వాం ప్రణమామి పునః ప్రణమామి పునః ప్రణమామి చ దత్తవిభో!
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో।

21. జ్ఞానం దిశ భక్తిం దిశ యోగం దిశ తే సేవాకర్మ దిశ
,కామంహర కోపంహర లోభమదమోహమాత్సర్యం హర మే
శరణం భవ భవతరణం భవ కరుణా కిరణా వరణో భవ మే
జయజయ హే పరమార్థ సుబోధక । సత్యనిరూపక । దత్తగురో।

---

**117.** ఓ కృష్ణ దత్తుడా! మేలుకో మేలుకో
శ్రీ కృష్ణ దత్తుడా! సుప్రభాతము నీకు (పల్లవి)

1. నీ చూపులెన్నెన్నొ రాగాల పలికించు ।
అనురాగమే నీవు ఆకారమైనావు ।
మా చూపులకు ప్రాణ దానమును చేయగల ।
నీ చూపులను మాకు దయ సేయుమా ఇంక ॥

2. రుక్మిణీ వక్షోజ కస్తూరి నీ యెదను ।
నీ రంగులో కలిసి పోయెనుగ సిగ్గేల?
భామ పెదవుల లాక్ష రక్త వర్ణము గూడ ।
నీ పెదవి రంగులో కలిసి పోయెనులెమ్ము ॥

3. నలిగిపోయినది నీ పీతాంబరము గూడ ।
రాధికాలింగనము రట్టు చేయదు లెమ్ము ।
నిద్రలోనటునిటును పొరలంగ నందరికి ।
వస్త్రాలు నలుగునని భావించుదుములెమ్ము ॥

4. నీ తనువు కందినది గొల్లభామల రాత్రి ।
అలరింపగా యనుచు అనుకొనుము లెమ్మురా ।
హంసతూలిక కన్న సుకుమార గాత్రంబు ।
నిద్రలో కందినది అని తలుచుదుము లెమ్ము ॥

5. మంగళ స్నానమును నీ చేత చేయించ ।
నీ అష్ట సతులిచట సిద్ధమై యున్నారు ।
నెమలి పింఛమును సరి చేసికట్టగ నీకు ।
మీరకే తెలియుగా నామెయును వచ్చినది ॥

6. రాగాంశువులు నీలమేఘ గర్భము నందు ।
దాగినవి యిపుడిపుడె ప్రకటితములగుచుండె ।
ఓ నీలవర్ణుడా! నీలోనదాగినవి ।
రాగభావములెన్నొ ప్రకటించవేలరా ॥

7. రాత్రియును పగలుగల మిశ్రమము యీసంధ్య ।
ప్రేమయు జ్ఞానంబు కలబోయగా నీవె ।
ఓ వేణుగోపాల! నీ ప్రేమదేవతయె ।
నిజకంఠమున పాడ నీ మురళిగానమౌ ॥

8. ఓ జ్ఞానసాగరా! గురుదత్త దేవుడా ! ।
ఓ ప్రేమ హిమశైల! శ్రీ కృష్ణనామకా! ।
జ్ఞానులగు బ్రహ్మర్షులే నిన్ను ప్రేమించి ।
గోపికల రూపముల నిలచియున్నారిచట ॥

9. యోగీశ్వరా! దత్త! ఉపనిషత్కర్తలే ।
నీ గీతలను పాడుచున్నారు శ్లోకముల ।
భోగీశ్వరా! కృష్ణ! గోపికలు గాcబుట్టి ।
నీ ప్రేమ నీఅంద మందుకొన వచ్చిరిట ॥

10. అవతరించితివి మా కోసమే శ్రీదత్త ।
మా కనులు చూడగల కృష్ణ రూపంబుతో ।
యోగిరాజా! నీ స్వరూపంబు ప్రకటించ।
కోటి సూర్యుల కాంతి జగమంత మాయమౌ ॥

11. నీలజలధిని కలియు నీల యమునయె ధన్య ।
తుమ్మెదను నిను బట్టు పద్మమే ధన్యంబు ।
పురుషోత్తమా! నీవె పురుషుడవు జీవులిట।
ప్రకృతి బిందువులు నీ భార్యలగు భామలే ॥

12. పాలమీగడ వెన్న తిన్న నీ అంగముల ।
పూలమాలలు కూడ జారునవె సుకుమార!
నీ సుందరాకారమును చూచి తాపసులె ।
స్త్రీ జన్మలను పొంది రాసకేళిని ఁబడిరి ॥

13. మన్మథుని అబ్బవే! సౌందర్యమున గూడ ।
కాలాంతకుని గూడ కల్లోల పరచితివి ।
కమలలోచనముల నీవు మెల్లగ తెరువ ।
పంచ శరముల వృష్టి ముంచినది భామలను॥

14. గోవింద! గోపాల! గోపికాలోలుడా! ।
నిన్ను చూచిన కాని ఆవులీయవు పాలు ।
నినుజూడనవి నిండు పాలతో భాండములు ।
క్షీరసాగరమంత నీ వెంట వచ్చినటు ॥

15. అరవిందలోచనా! కందర్ప సుందరా! ।
బృందావనానంద మందార మకరంద! ।
మందస్మిత స్యంద కుందేందు కరబృంద! ।
ఇందీవరశ్యామ! ఇందిరా మందిరా! ॥

16. హే పూర్ణచంద్రాస్య! హే పల్లవాధరా! ।
హే కమలలోచనా ! హే ముగ్ధ మోహనా! ।
హే ఘనశ్యామలా! హే పింఛధారణా! ।
శ్రీ వేణుగోపాల కృష్ణ దత్త ప్రభో! ॥

**118. శ్రీ కృష్ణ దత్తయ్య ఎక్కడుంటివో**
**నీ భక్త హృదయాల నిలచి యుంటివో (పల్లవి)**

1. కృష్ణయ్య పెదవులందు ప్రేమ నవ్వులే ।
ఆ నవ్వుకు శరణు కృష్ణయ్యా శరణు శరణు ।
దత్తయ్య కనులందు యోగ జ్యోతులే ।
ఆ జ్యోతికి శరణు దత్తయ్యా శరణు శరణు॥

2. కృష్ణయ్య గానమందు కోటి వీణలే ।
ఆ గానానికి శరణు కృష్ణయ్యా శరణు శరణు ।
దత్తయ్య జ్ఞానమందు కోటి సూర్యులే ।
ఆ జ్ఞానానికి శరణు దత్తయ్యా శరణు శరణు॥

3. కృష్ణయ్య తలమీద పింఛమున్నదే ।
ఆ పింఛానికి శరణు కృష్ణయ్యా శరణు శరణు ।
దత్తయ్య తలమీద జడలున్నవే ।
ఆ జడలకు శరణు దత్తయ్యా శరణు శరణు॥

4. కృష్ణయ్య చేతిలోన మురళి ఉన్నదే ।
ఆ మురళికి శరణు కృష్ణయ్యా శరణు శరణు ।
దత్తయ్య చేతిలోన వేదమున్నదే ।
ఆ వేదానికి శరణు దత్తయ్యా శరణు శరణు॥



(దత్తస్వామి)

## 119. అందరాని ఆ బ్రహ్మ మేలనో
## పొందలేని ఆ ముక్తి మేలనో ॥ (పల్లవి)

మానవాకృతిన్ దాల్చు బ్రహ్మమే - వాని చేరుటే బ్రహ్మ యోగమౌ ।
వానిసేవలో నిత్య మోదమే - సత్య మోక్షమౌ ఇచట ఇప్పుడే ।
అందివచ్చిన బ్రహ్మమిదిగదా - మూఢ మానవా! వదలబోకుమా ।
సంశయంబుతో కాలమరుగగా - చిట్టచివరలో మొత్తుకొందువు ॥
సద్వినోదియై జగముచేసెగా - సాక్షి మాత్రుడై చూచి తుష్టుడై ।
తృప్తిచెందకే వేషధారియై - పాత్రలీనుడై అవతరించెడిలన్ ।
సూత్రధారియే పాత్రధారియై - మోజు తీరగా ఇలనటించెడిన్ ।
అష్ట సిద్ధులున్ వాని సొమ్ములే - జ్ఞాన ప్రేమలే వాని తత్త్వమౌ ।
తత్త్వ వేత్తకే గుర్తు పట్టగా - సాధ్యమౌనుగా జ్ఞాని అతడే ।
సిద్ధి సొమ్ములన్ చూచి పామరుల్ - రాజ వేషినే రాజు అందురు ।
దీర్ఘనిద్రనే - మరణమందురు - అచట ఏమియున్ లేదు లేదుగా ।
గుణము సృష్టియౌ బ్రహ్మద్రవ్యము - గుణమునైల్యమౌ కలువద్రవ్యము ।
ద్రవ్యరేణువే గుణముగానగున్ - రేణువున్నను లేనిరీతియే ।
ఊహమాత్రమే గుణము సృష్టిగా - నిర్గుణుండనన్ సృష్ట్యతీతుడౌ ।
సృష్టి పూర్వుడౌ బ్రహ్మదత్తుడు్- సృష్టి పోవగా రుద్ర దత్తుడున్ ।
సృష్ట్యతీతులౌ నిర్గుణాత్మలౌ - బ్రహ్మ నిర్గుణం బన్నవారలే ।
సగుణమన్నచో సృష్టియుక్తుడౌ - విష్ణుదత్తుడే వర్తమానుడు ।
ఈ త్రిమూర్తులున్ కర్మ వేషముల్ - దత్తుడొక్కడే నటుడు సత్యము ।
సగుణనిర్గుణ బ్రహ్మ మొక్కటే - కిరణమాత్రమే గుణము విశ్వము ।
కోటి సూర్యులౌ దత్త దేవుని - చర్మ చక్షువుల్ చూడలేవుగా ।
యోగిరాజగు స్వస్వరూపమున్ - దివ్య నేత్రమే చూడగల్గును ।
స్పర్శ దర్శన భాషణంబులన్ - నరులకీయగా నరుని ముసుగులో ।
అవతరించుగా నతడెదత్తుడు - విద్యుదాత్మకంబైన తీగయే ।
తీగె తాకగా 'షాకు' కొట్టును - తీగె విద్యుదద్వైతమాతడే ।
జీవులందరున్ సృష్టి భాగముల్ - పరా ప్రకృతియే ఉత్తతీగెలే ।
అవతరించుచో ఆశ్రయించుగా - పురుష దత్తుడున్ ప్రకృతి రూపమున్ ।
అవతరించిన నర శరీరమే - నరుల ముక్తికై ఏకమార్గము ।

## 120. శ్రీ దత్త నవరత్నాలు.

1. నమస్తే త్రిమూర్తి స్వరూపోజ్జ్వలాయ - నమస్తే త్రిధా సర్గ రక్షాలయాయ ।
నమస్తే త్రిశక్త్యఙ్గనా వల్లభాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

2. నమస్తే త్రిలోకాది మధ్యాత్యయాయ - నమస్తే త్రికాలార్థ సన్దర్శనాయ ।
నమస్తే త్రిపుట్యర్థ సద్బోధకాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

3. నమస్తే త్రివేద స్వరోచ్చారణాయ - నమస్తే త్రిపుణ్డ్రోర్ధ్వ రేఖాముఖాయ ।
నమస్తే త్రిణేత్రాన్తరాలోకనాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

4. నమస్తే త్రిధాచార్య రూపాగతాయ - నమస్తే త్రివేదాన్త సంస్థాపకాయ ।
నమస్తే త్రిభాష్య ప్రయాగాన్వయాయ-పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

5. నమస్తే త్రిబన్ధేషణా ఖణ్డనాయ - నమస్తే త్రికర్మేధ్మ దాహానలాయ ।
నమస్తే త్రిదేహైక మోక్ష ప్రదాయ-పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

6. నమస్తే త్రిపాదార్ధ మన్త్రాధిపాయ - నమస్తే త్రిమన్త్రైక మోక్షప్రదాయ ।
నమస్తే త్రివర్ణైక వర్ణేరితాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

7. నమస్తే ధరామణ్డలే సఞ్చరాయ - నమస్తే చతుస్సారమేయావృతాయ ।
నమస్తే సకృద్భిన్న రూపేక్షితాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

8. నమస్తే శివబ్రహ్మ విష్ణ్వాసనాయ - నమస్తే షడబ్జాంశు పాణి వ్రజాయ ।
నమస్తేఽనసూయాత్రి పుత్రాయితాయ-పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

9. నమస్తే మహా జ్ఞాన సత్పణ్డితాయ - నమస్తే గురుశ్రేణి రాజోత్తమాయ ।
నమస్తే మహాయోగ పీఠేశ్వరాయ - పరబ్రహ్మ దత్తాయ భూయో నమస్తే ॥

ఫలశ్రుతి.

దత్తాయ నవరత్నానాం - శ్లోకమాలాం సమర్పితాం ।
కృష్ణేన పఠతాం సిద్ధ: - శ్రీ దత్త సదనుగ్రహ: ॥

- - - - - - - - - - - -

## 121. శ్రీదత్తాష్టకము

శ్లో ॥ బ్రహ్మవిష్ణు శివాఖ్యానాం । మూర్తీనాం మూలహేతవే ।
త్రిమూర్తి ముఖ పద్మాయ । దత్తాత్రేయాయతే నమః ॥1॥

శ్లో ॥ అరుణ శ్యామధావళ్య । వర్ణ మిశ్రమ వర్ణినే ।
అనసూయైక భాగ్యాయ । దత్తాత్రేయాయతే నమః ॥2॥

శ్లో ॥ శంఖం చక్రం త్రిశూలం చ। ఢక్కా మపికమండలుమ్ ।
బిభ్రతేఽక్ష స్రజంహస్తైః । దత్తాత్రేయాయతే నమః ॥3॥

శ్లో ॥ కుర్వతే భావమాత్రేణ । సృష్టిస్థితి లయానపి
సర్వదేవ స్వరూపాయ । దత్తాత్రేయాయతే నమః ॥4॥

శ్లో ॥ గురూణాం గురురాజాయ । శ్రుతీనాం శ్రుతయేఽపిచ।
శాస్త్రాణా మపి శాస్త్రాయ। దత్తాత్రేయాయతే నమః ॥5॥

శ్లో॥ బాలోన్మత్తవదీక్ష్యాయ । సర్వలీలా విహారిణే ।
అవధూతైక లక్ష్యాయ । దత్తాత్రేయాయతే నమః ॥6॥

శ్లో ॥ కరుణావాహినీమూల - వాత్సల్యార్ణవ చక్షుషే ।
ఆహ్వానాదేవదృష్టాయ । దత్తాత్రేయాయతే నమః ॥7॥

శ్లో ॥ శ్రితానుద్ధర్తు కామాయ । కలౌ సర్వగతాయ చ
సాధ్యా సాధ్యాని దదతే। దత్తాత్రేయాయతే నమః ॥8॥

### ఫలశ్రుతి

శ్రీదత్తాత్రేయ దేవస్య పుణ్యం కృష్ణ కృతాష్టకమ్
పఠతాం స్యాదిహాముత్ర ఫలమీప్సిత మక్షయమ్.

ఓం శాంతిః శాంతిః శాంతిః



# 122. శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు

## శ్రీ నృసింహ సరస్వతి స్తోత్రం

శ్రీ నరసింహ సరస్వతీ యోగిరాజం భజేహమ్॥
కర్ణాంత కమల నయనం కనకవర్ణ చ్ఛాయం
వటవృక్షాధః శిలాతలోపరి పద్మాసనాసీనమ్ ॥ శ్రీ నరసింహసరస్వతి ॥

నిజ తను ధృత కాషాయాంబర సంవృతోత్తమాంగం
కంఠ మాలాయిత పావన రుద్రాక్షహారమ్ ॥ శ్రీ నరసింహసరస్వతి ॥

అనేక లీలా మహిమ ప్రదర్శన సద్గురు మూర్తిం
హరిహర బ్రహ్మాత్మక శ్రీ దత్తాత్రేయ పూర్ణావతారమ్ ॥ శ్రీ నరసింహసరస్వతి ॥

# 123. శ్రీ గణపతి సచ్చిదానంద



సచ్చిదానందం సానందం-
వందే గణపతి పూర్ణావతారమ్ ॥

1. కలౌ హి సాక్షాత్ దత్తాత్రేయం
మైసూరు నగర పీఠాధీశమ్ ।
దత్తతత్త్వమిహ ప్రచారయన్తమ్
దత్తగీతాని సం గాయంతమ్ ॥

2. అష్టసిద్ధి మణిమాలాపాణిం
శివస్యరాత్రౌ అగ్ని సమక్షం
సంప్రదాయ మపి సంరక్షంతం
సనాతనాధ్వని సారథి రూపమ్ ॥

3. జ్ఞానం భక్తిం కర్మ చ యోగం
ప్రకాశయంతం పరమాచార్యం
నానారాగైః నానారోగాన్
ధావయంత మిహ దత్తమహర్షిమ్ ॥



# 124. శ్రీ దత్త సత్యశాయి శరణాష్టకమ్

శ్లో॥ శ్రీ దత్తదేవ భగవత్ కరుణావతార శ్రేణిస్ఫురన్మణిగణోజ్జ్వల మధ్య రత్నమ్
మాయాంధకార పటలీపటుపాటనాంశుం శ్రీ సత్యశాయి తరణిం శరణం ప్రపద్యే॥

తా॥ శ్రీ దత్తాత్రేయ భగవానుని కరుణావతారములను ప్రకాశించు మణుల మాలలోని ముఖ్యమైన రత్నమును, మాయాంధకార సమూహ మను వస్త్రము చీల్చు కిరణములు కల శ్రీ సత్యశాయి సూర్యుని శరణము పొందుచున్నాను.

శ్లో॥ ఛాయాగ్రహవ్యసన పుత్ర కళత్ర బంధ వ్యామోహనక్రఘన మృత్యు తిమింగిలోగ్రం
సంసార సాగర మిమం సహసైవతర్తుం శ్రీ సత్యశాయి తరణం శరణం ప్రపద్యే॥

తా॥ వ్యసనములను ఛాయాగ్రహములతోను భార్యాపుత్రుల బంధములందు గల మోహములను మొసళ్ళతోను, మహామృత్యువను తిమింగలములతోను, భయంకరమైన ఈ సంసార సాగరమును వెంటనే ధాటుటకు శ్రీ సత్యశాయి పడవను శరణము పొందుచున్నాను.

శ్లో॥ వ్యర్థ ప్రసంగమతి దుర్వినియోగశక్తి నిస్సార జీవ నివహోద్ధరణాయ జాతం
సృష్టి స్థితి ప్రళయ హేతు కృత త్రిమూర్తిం శ్రీ సత్యశాయి తరుణం శరణం ప్రపద్యే॥

తా॥ వ్యర్థములైన వాక్కులు, ఆలోచనలు క్రియలతో శక్తి దుర్వినియోగము కాగా, సారమును కోల్పోయిన ఈ జీవులను ఉద్ధరించు టకు అవతరించిన వాడును, సృష్టి స్థితి ప్రళయముల కొరకు త్రిమూర్తులైన వాడును అగు శ్రీ సత్యశాయిని తరుణ వయస్కుని, శరణము పొందు చున్నాను.

శ్లో॥ బహ్మర్షి శేఖర సముల్లస రంతరంగ కేదారపాక కరశీకర కారణాభ్రమ్
భక్తప్రమోద నవశీతల వాతహేతుం శ్రీ సత్యశాయి వరుణం శరణం ప్రపద్యే॥

తా॥ బ్రహ్మర్షులలో శ్రేష్ఠులైనవారి యొక్క ఉల్లాసముతో గూడిన మనస్సులను మాగాణి భూముల పంటలను పండించు చినుకులను వెదజల్లుచున్న ఆకాశమును, భక్తులకు ఆనందమును కలుగజేయు చల్లని వాయువులనొసగుచున్న శ్రీ సత్యశాయి వరుణుని శరణము పొందు చున్నాను.

శ్లో॥ శ్రీ శంఖ చక్ర జలజాది పవిత్ర రేఖా సంలక్షితం శ్రితజనావనబద్ధ దీక్షమ్
అజ్ఞాన రాత్రి గమనోదయ ఫుల్లపద్మం శ్రీ సత్యశాయి చరణం శరణం ప్రపద్యే ॥

తా॥ శుభమైన శంఖ, చక్ర, పద్మ, పావన రేఖలతో కూడినదియు, ఆశ్రయించిన వారిని రక్షించుటకు దీక్షను వహించి నట్టిదియు, అజ్ఞానమను రాత్రి పోయిన తర్వాత వచ్చిన ఉషః కాలమునందు ఉదయించిన పద్మమువంటిదియు అగు శ్రీ సత్యశాయి యొక్క చరణమును శరణము పొందుచున్నాను.

శ్లో॥ మాయా కలి ప్రబల కాల ఘనాఘనాభ్ర చ్ఛేదాగత స్ఫుట తటిత్తతి హేతి తీక్ష్ణమ్
కైవల్య మార్గకలనా సహకారి దివ్యం శ్రీసత్యశాయి కిరణం శరణం ప్రపద్యే ॥

తా॥ మాయతో కూడిన ఈ కలియుగమను నల్లని మేఘములతో కప్పబడిన ఆకాశమును చీల్చుకొని వచ్చినట్టిదియు, బాగుగా మెరయు మెరుపుల తీక్ష్ణ ధారయు, మోక్ష మార్గమును చూపుటలో సహాయ మును చేయునట్టిదియు అగు దివ్యమైన శ్రీ సత్యశాయి కిరణమును శరణము పొందుచున్నాను.

శ్లో॥ నానా వ్యథా వికలిత శ్రిత వర్గపాప - పీడాఫల గ్రహణ దుఃఖ సుఖానుభూతిమ్
ప్రేమ ప్రసన్న జలధిం రస సార్వభౌమం శ్రీ సత్యశాయి కరుణం శరణం ప్రపద్యే ॥

తా॥ అనేక బాధలతో వికలితులైన భక్తుల ప్రారబ్ధ కర్మ పీడాఫలములను తాను గ్రహించి వారి దుఃఖమును సుఖముగా తాను అనుభవించువాడును, ప్రసన్నమైన ప్రేమసముద్రమును, నవరసములలో ఉత్తముమును, అగు శ్రీసత్యశాయి కరుణను, శరణము పొందు చున్నాను.

శ్లో॥ ప్రేమావతార సముపాశ్రయ సాధనాంత సాయుజ్య తత్పర మహోన్నత భక్త బృందైః
ఆత్మీయ భావవిమలైః కృతమేక భాగ్యం శ్రీ సత్యశాయి వరణం శరణం ప్రపద్యే ॥

తా॥ ప్రేమావతారమగు తనను ఆశ్రయించి సాధనచే సాయుజ్యమును పొందగోరు ఆత్మీయ భావ విశుద్ధులగు భక్తులచే చేయబడిన అదృష్ట ఫలమగు శ్రీ సత్యశాయిని వరించుటను శరణము పొందుచున్నాను.

## ఫలశ్రుతి

శ్లో॥ శ్రీ దత్తాత్రేయ భగవత్ - వర్తమాన శరీరిణమ్ సత్యశాయిన మాలంబ్య కైవల్యపదవీం వ్రజేత్
శ్రీ సత్యశాయి భగవత్ - అష్టకం దుఃఖ నాశనమ్ సప్తర్షి వాంఛయా కృష్ణ - కృతం సాధక సాధనమ్ ॥

తా॥ శ్రీ దత్తాత్రేయ భగవానుని వర్తమానావతారమగు శ్రీసత్య శాయిని శరణము పొందినవాడు కైవల్యమునుపొందును. సప్తమహర్షుల కోరికచే కృష్ణునిచే రచింపబడినదియు, సాధకులకు సాధనమగు ఈ సత్యశాయి భగవానుని అష్టకము సర్వ దుఃఖములను నశింప జేయును.

## శ్రీ శివానంద మహారాజ స్తోత్రమ్



దత్తాత్రేయ స్వరూపం త్వాం - అవధూత శిరోమణిమ్ ।
శివానంద మహారాజం - ప్రణమామి యతీశ్వరమ్ ॥

ధూమపానేన పాపాని - దహంతం భజన ప్రియమ్ ।
శివానంద మహారాజం - ప్రణమామి యతీశ్వరమ్ ॥

శ్రీనృసింహ గురోః గాధామ్ - శ్రావయంతమ్ సమంతతః ।
శివానంద మహారాజం - ప్రణమామి యతీశ్వరమ్ ॥

## 125. శ్రీదత్త గద్య ప్రార్థన

హే శ్రీ దత్త! హే గురుదత్త ! హే ప్రభు దత్త!

1. అస్య విశ్వస్య సృష్టి స్థితి లయహేతు స్త్రిముఖై స్త్వమేక రూప ఏవ పరబ్రహ్మ వేదోక్త లక్షణద్వయ నిర్వచనాత్. త్వమేవ సర్వ దేవతా దేవ వేషష్ట శైలూష ః ఇదం విశ్వమపి విశ్వరూపాఖ్యం తవ వేషమాత్రమేవ. అవతరసిచ తత్తత్సాధక స్థాయి భేద మనుసృత్యయుగపదనేకరూపధారీ త్రైర్మలసి చ తాదృశోభూత్వా తానుద్ధరసి చ జ్ఞానబోధై స్సర్వ జీవానా మేకోద్ధార కోభవానే వహి
2. త్వదేక ప్రేమరూపేభ్యో నిష్కామసేవ కేభ్య సర్వందదాసి చరమ పదం చ తేషాం దాసోభూత్వాయదుత్తరం కైవల్యాదపి. అచ్ఛిన్నస్త్రిధాఛిన్న ఇవదృశ్యసేత్వత్త ఏవ ఛిన్నం దారిద్ర్యం ఛిన్నం దుఃఖం ఛిన్న మజ్ఞానం ఛిన్నం సర్వ బన్ధ కారణం చ స్వార్థ తత్త్వమ్.
3. త్వమేక ఏవ జ్ఞాన దాన ధైర్య వీర్య తేజో లావణ్యౌదార్య త్యాగరాగ సౌన్దర్య సౌరభ్య సౌజన్య సౌలభ్య కారుణ్య తారుణ్య సౌహార్ద సౌశీలాద్యపార కల్యాణగుణ రత్నపారావారః త్వయాఽఽ కృష్టోఽహంత్వాంసేవే, న కాప్యత్ర ప్రతిఫలాపేక్షా త్వామేవ నిత్యం నమామి స్మరామి గాయామి పూజయామి ధ్యాయామి.

అర్థము :- ఓ శ్రీ దత్తా! ఓ గురుదత్తా! ఓ ప్రభుదత్తా !

1. వేదములలో చెప్పబడిన రెండు లక్షణములుగల పరబ్రహ్మ నిర్వచనము ననుసరించి,

ఈ విశ్వమునకు సృష్టి, స్థితి లయములను నీ మూడు ముఖములతో చేయుటవలన, మరియును నీవు ఒక్కడవే అగుటవలన వేదోక్తమైన పరబ్రహ్మము నీవే. సర్వదేవతలు, సర్వదేవులు, నీవేషములే. నీవు యీ వేషములలో నున్న నటుడవు. ఈ విశ్వము కూడ, విశ్వరూపుడను నీ దేవతా వేషమే. ఆయా సాధకుల స్థాయి భేదము ననుసరించి వారి వారి స్థాయికి దిగి, ఒకే సమయమున అనేకరూపములతో అనేకావతారములుగ వచ్చి, వారివారితో వారివలె నటించుచు వారితో కలిసి యున్నావు. వారికి జ్ఞాన బోధలను చేసివారిని ఉద్ధరించుచున్నావు. సర్వజీవులను ఉద్ధరించగల ఏకోద్ధారకుడవు నీవే కదా.

2. నీయందే ప్రేమ గలిగి, ఏ కోరిక లేకుండా, నీ సేవ చేయు నీ సేవకులకు చరమ పరమపదాన్ని యిచ్చుటకు, నీవు వారి దాసుడవైనావు. ఈ ముక్తి కైవల్యముకన్నను గొప్పది. నీవు నిజముగ అచ్ఛిన్నుడవు కానీ త్రిమూర్తులుగా ఛిన్నుడవైనట్లు కనపడుచున్నావు. నీవలన దారిద్ర్యము ఛిన్నమగును. దుఃఖము ఛిన్నమగును. అజ్ఞానము ఛిన్నమగును. సర్వబంధములకు కారణమైన స్వార్థము ఛిన్నమగును.

3. నీవు ఒక్కడవే జ్ఞాన, దాన, ధైర్య, వీర్య, తేజస్సు, లావణ్యము, ఔదార్యము, త్యాగము, రాగము, సౌందర్యము, సుగంధము, సౌజన్యము, సౌలభ్యము (సులభముగా లభించుట), కారుణ్యము, తారుణ్యము (యౌవనము), సహృదయము, సౌశీల్యము మొ॥ అపారములగు కల్యాణ గుణములను రత్నములుగల సముద్రుడవు. నేను కేవలము నీ గుణముల చేత ఆకర్షింపబడి నిన్ను సేవించుచున్నానే తప్ప, నాకు నీ సేవలో ఎట్టి ప్రతిఫలాపేక్షయును లేదు. నిన్నే నిత్యము నమస్కరింతును. నిన్నే స్మరింతును, నిన్నే కీర్తించెదను. నిన్నే పూజింతును. నిన్నే ధ్యానింతును.



(దత్తస్వామి)

దత్తాత్రేయ మునీంద్రులము...

**స్వామి రచించిన 'గోపీ గీతలు' గ్రంధము నుండి కొన్ని భజనలు.**

( మమ్ములను మరచినావని గోపికలు అన్న మాటను ఉద్ధవుడు వచ్చి చెప్పగా విని వేదనతో)

**126. మరచి పోతివనుచు గోపి! - ఎంతమాట పలికినావు !**

**(పల్లవి)**

1. ఉద్ధవుండు చెప్పె నాకు - అట్లు పలుకు సమయమందు ।
కమల నయన కెంపులందు - జలము ధారలయ్యె ననుచు ।
నన్ను నేనె - మరతునేమొ - నిన్ను ఎట్లు మరువగలను ।
బృందలోని యమున సాక్షి - ఆ తమాల తరులు సాక్షి ॥

-------------

**127. ఎందరున్న నేమి గోపి? - నాకు ప్రాణ ప్రాణ మీవె ।**
**(పల్లవి)**

1. ఎన్ని తారలున్న నేమి? - గగనతలము బిక్కుమనును ।
పూర్ణ చంద్ర బింబ మనెడి - దీప మొకటి లేకయున్న ।
ఎన్ని నదులు ఉన్న నేమి? - భిన్న వర్ణ రుచుల తోడ ।
నీల జలధి నందు కలియు - నీల యమున లేకయున్న ॥

2. ఎన్ని పూవులున్న నేమి? - కృష్ణ భ్రమర మెపుడు తిరుగు ।
ఆ సుగంధ పద్మ మొకటి - సరసు నందు లేకయున్న ।
ఎన్ని గ్రంథ శతములున్న - వాటి వలన నేమి ఫలము ।
గోపి కృష్ణ ప్రణయ బంధ - భాగవతమె లేకయున్న ।
రుక్మి గాని భామగాని - అష్ట సతులు ఆపలేరు ।
బృంద లోని నిన్ను cజూడ - జీవుడెగుర సిద్ధమయ్యె ॥

-------------

## 128. గొల్లభామా! గొల్లభామా! - ఏమి యిచ్చి ఋణము cదీర్తు (పల్లవి)

1. పతిని సుతుల కాలcదన్ని - పరుగు తోడ దూకినావె ।
అత్త మామలెదురు నిలున - త్రోసిపుచ్చి వచ్చినావె ।
సత్యలోక మిత్తునన్న - కాలిగోటి సాటిరాదు ।
నీదుపాద పద్మయుగము - హృదయమందు నుంచుకొందు ॥

2. యమున వద్ద వలువలన్ని - దొంగిలించ చేతులెత్తి ।
అణువు అణువు నీవె అనుచు - మ్రొక్కినట్టి ముద్దులాడి! ।
మనము cగొట్టు మన్మధుండు - బ్రతుక cజాల ధరణినింక ।
కాలిc గొట్టు బోయవాడు - వాలిసుతుడు రాడదేల? ॥

3. రుక్మిణమ్మ వట్టి బొమ్మ - చుప్పనాతి సత్యభామ ।
రాధ ఎపుడు ఏడ్చు గంగ - వలపు నీదె గొల్లభామ! ।
రాకు రాకు గొల్లభామ ! - వత్తువేని పోకు పోకు ।
రాని యెడల విరహబాధ - వచ్చి పోవ ప్రాణమెగురు ॥

4. గొల్లభామ గొల్లభామ - నామ జపమె ధ్యానమయ్యె ।
కనుల నీరు జలధులయ్యె - విషమునైన నిచ్చి పొమ్ము ।
ద్వారనగర జలధి చేరు - బృంద యమున గిరుల దాటి ।
అటుల నీవు అడ్డులన్ని - దూకిరమ్ము నన్ను చేర ॥

---

( దేవతలు ఋషులు గోపికను స్తుతించు భజన )

## 129. చదువు రాని చందమామ ! – వేద ఋషివి నీవె గోపి!

(పల్లవి)

1. చదువులన్ని చదివి చదివి – చదువు లోని సారమెరిగి ।
చదువులేని జన్మ నెత్తి – మార్గమైన గొల్లభామ! ।
హరిని చట్ట విద్యలెన్నొ – నేర్చి విర్రవీగినాము ।
ప్రేమ విద్యతోడ హరిని – పాదదాసు జేసినావు ॥

2. తపములెన్నో చేసినాము – స్వామి చూపుకూడ లేదు ।
తపమనంగ ప్రేమయనుచు – తెలిపినావు ప్రణతులివియె ।
యుగతపముల జేసినాము – స్వామి చూపుకూడ లేదు ।
ఎంతదానివమ్మ నీవు – నీదు విరహ మందు వేగు ॥

3. నెమలికన్ను వాడిపోయె – మురళి నూద మాడిపోయె ।
చందనంబు రాలిపోయె – కనులు రెండు వాలిపోయె ।
వేడి హెచ్చె నాడితగ్గె – దేహమంత కాలుచుండ ।
తిలకమంత కారిపోయె – తులసిమాల తుంపులయ్యె ।
శ్రావణమున కృష్ణ మేఘ – కరుణ వృష్టి రయముతోడ ।
ఎన్ని అడ్డులున్న దాటి – జలధి శయను జేరవమ్మ ॥

---

(బృందలో నున్న గోపి, ద్వారకలో నున్న స్వామికి పంపిన సందేశము)

## 130. శ్రావణాభ్ర మేఘమాల! – చెప్పిరావె నీవయినా

(పల్లవి)

1. మదిని కొల్ల గొట్టి పోయె – మనోహరుడు ఏడివాడు?।
కానరాక మురళినూది – పూలబాణ మేయువాడు ।
ఏల ఉండు నమ్మరేదు? – మత్తు లోన ముంచినాడు ।
ప్రాణములివె పోవుచుండె – దోచుకొనెనె దొంగవాడు ॥

2. మాయతోడ మాయగెలువు – మంటు మాయ చేసినాడు ।
మనసుదోచు కొనుట తెలుసు – మనసు తెలుసు కొనగలేదు ।
విశ్వమంత నిండియున్న – విష్ణుదత్త కృష్ణుడతడు ।
నిలువనీదు నీలమేఘ – శ్యాముడైన కొంటెవాడు ॥

## 131. భాగవతము రంకు కాదు - జ్ఞానమదియె ఓరి శుంఠ ! ।
## గోపి వేశ్య యనిన మూఢ! - దత్తుడెపుడు వేశ్య రతుడె ॥



(పల్లవి)

1. వేదశాస్త్రమర్థమైన - మాత్రమిచట పండితుండె ।
కృష్ణకేళి దత్తలీల - భాగవతము నెరుగకున్న ।
స్వామికొరకు సర్వధర్మ - త్యాగమాచరింపవలయు ।
సర్వధర్మ త్యాగి సర్వ - పాపముక్తు డనును గీత ॥ (" సర్వ ధర్మా్ .." గీత)

2. త్రికరణార్పణంబు సంధ్య - చివరి శ్లోక సారమదియె ।
కృష్ణ దత్త గోపిమునియె - ఆచరించి చూపెనిచట ॥ (" కాయేన వాచా .." )

3. హరికి ప్రియమె పుణ్యమన్న - హరికి కోపకరమె అఘము।
ప్రకృతి రూప జీవులెల్ల - స్త్రీలె పురుషుడొకడె అతడు ॥



శ్రీ కృష్ణ దత్తయ్య ఎక్కడుంటివో..

(దత్త స్వామి)

## శ్రీ బ్రహ్మదత్తులు



శ్లో॥ శివశ్రీశయోరాన నాభ్యాం షడంసం చతుర్వేద మూలం జగత్సృష్టిలోలమ్
సరస్వత్యుపేతం సరోజాత వర్ణం పరబ్రహ్మ మధ్యం భజే దత్త దేవమ్ ॥



## శ్రీ విష్ణుదత్తులు

శ్లో॥ విధీశానయోరాన నాభ్యాం షడంసం ఘనశ్యామ గాత్రం ప్రఫుల్లాబ్జనేత్రమ్
రమా వక్షసం రమ్యరూపాభిరామం మహావిష్ణు మధ్యం భజే దత్త దేవమ్ ॥



## శ్రీ శివదత్తులు

శ్లో॥ హరి బ్రహ్మణోరా ననాభ్యాం షడంసం లలాటేక్షణం చన్ద్రఖణ్డావతంసమ్
భవానీ సమేతం విభూతి ప్రభాఙ్గం మహాదేవ మధ్యం భజే దత్త దేవమ్ ॥

శ్లో॥ త్రిమూర్తి వదనోజ్వలం త్రిభుజ యుగ్మ సంశోభితం
చతుశ్శునక సంవృతం విమల ధర్మధేను శ్రితమ్
ధరావలయ సంచరం చరణపాదుకా ఘట్టనం
మహర్షి కుల నాయకం నమత దత్తదేవం గురుమ్ ॥

తా॥ త్రిముఖములతోను, షడ్భుజములతోను, నాలుగు శునకములచేత సేవింపబడుచు ధర్మధేనువుచే ఆశ్రయించ బడినటువంటిన్ని భూమి నంతయు సంచరించునట్టి వారును, పాదుకలు శబ్దము చేయుచుండు నట్టి వాడును, మహర్షుల కులనాయకుడైన శ్రీ గురుదత్త దేవుని నమస్కరించండి.

## శ్రీ వారికి వినతి

శ్లో॥ నైవాష్ట సిద్ధిం న చ వాఽత్ర కీర్తిం నా పి త్వదీయాం పదవీం వృణోమి
వృణో మ్యహం జన్మని జన్మనీహ శ్రీ దత్త ! తే పాద సరోజ సేవామ్ ॥

తా॥ అష్ట సిద్ధులను కానీ, ఈ లోకములో కీర్తిని గానీ, నీతో సమానమైన కైవల్య పదవిని కానీ కోరుటలేదు. ఓ శ్రీదత్తా! ప్రతి జన్మలోను నీ పాద పద్మసేవనే కోరుచున్నాను.

ఓం శాంతిః శాంతిః శాంతిః

## 132. శ్రీ దత్త శివ పంచాక్షర మాల

1. అభిషేకప్రియ-భవాని శంకర - నమశ్శివాయ - నమశ్శివాయ
2. బిల్వార్చనరత
3. భస్మాంగరాగ
4. గంగాజలధర
5. శశాంక శేఖర
6. చంద్రకళాధర
7. కపర్దమకుట
8. తామ్ర జటాధర
9. ఫాల విలోచన
10. విభూతి ఫాల
11. రుద్రాక్షహార
12. వాసుకి హార
13. పన్నగ భూషణ
14. నీల కంధర
15. కాలకూటగళ
16. తుషార ధవళ
17. శూలాయుధ ధర
18. మృత్యుంజయ హర
19. కరి చర్మాంబర
20. వ్యాఘ్రాజిన ధర
21. నారాయణప్రియ
22. నంది వాహన
23. చండీప్రియతమ
24. గౌరీ మోహన
25. నటన మనోహర
26. ఢమరుక నాధ
27. తాండవలోల
28. కైలాసాచల
29. హే పరమేశ్వర
30. జ్ఞాన దాయక
31. ఐశ్వర్య ప్రద
32. భక్త చిత్త హర
33. కిరాత వేష
34. ధ్యాన ముద్రిత
35. పంచాననధర
36. మహాట్టహాస
37. అకాల మృతిహర
38. దక్షాధ్వర హర
39. లింగాకృతిధర
40. దేవాసురనత
41. మదవృషభధ్వజ
42. సంగీత నిపుణ
43. నాట్యాధి దేవ
44. ప్రమధ గణేశ
45. గణపతి జనక
46. కుమార తాత
47. హే కాలాంతక
48. ఇంద్రస్తంభక
49. ఉపమన్యుప్రియ
50. పరమోదార
51. సర్వశాసక
52. వేదైక వేద్య
53. వేదాంత బోధక
54. ప్రళయ భయంకర
55. శ్మశాన వాసిన్
56. భిక్షుక వేష
57. పిశాచరూప
58. బాలోన్మత్త
59. మంగళరూప
60. త్రిలోక సుందర
61. కాశీవాస
62. కాల భైరవ
63. పాశుపతాస్త్ర
64. భూత నాయక
65. పినాక చాప
66. త్రిపురాసుర హర

67. రామేశ్వర గత
68. అనాద్యనన్త
69. శ్రీశైల నిలయ
70. స్వయంభులింగ
71. హే వీరభద్ర
72. ఏకాదశవిధ
73. నమకానందిత
74. స్తోత్రోత్సాహ
75. హనుమద్రూప
76. శంకర దేశిక
77. ముండిత కేశ
78. కాషాయాంబర
79. మన్మథ దహన
80. జ్వాలా నేత్ర
81. ఉమార్ధ దేహ
82. భంభం నాద
83. సింహ గర్జన
84. శరభావతార
85. సాయంతాండవ
86. రజత గిరీశ
87. హిమగిరి సదన
88. పాదాహతయమ
89. మృకండుజనత
90. పూర్ణాయుః ప్రద
91. ఘోరామయ హర
92. దారిద్ర్య దహన
93. దుఃఖ నాశక
94. శ్రీ యోగిరాజ
95. తీవ్ర తపస్విర
96. హరినయనార్చిత
97. క్షీరాభిషిక్త
98. దధిఘృత సేక
99. మధుధారోక్షిత
100. సికతాభిషేక
101. ఫలరససిక్త
102. గంగాభిషేక
103. కపాలమాల
104. ఫాలాగ్ని కుంకుమ
105. పంచాక్షర పర
106. అనన్య విక్రమ
107. ఆది గురూత్తమ
108. తత్పురుషాస్య
109. అఘోర వక్త్ర
110. సద్యోజాత
111. వామదేవ ముఖ
112. ఈశాన వదన
113. నీల లోహిత
114. పురాణ పురుష
115. పింగళ కేశ
116. ప్రసాద సులభ
117. ద్రాక్షారామ
118. భీమేశ్వరహర
119. సోమనాథ శివ
120. ఘృష్ణేశ్వర గత
121. వైద్యనాథ శివ
122. అమరేశ్వర హర
123. నాగేశ్వర హర
124. శ్రీ మహాకాళ
125. కేదారేశ్వర
126. కాశీ వల్లభ
127. కరుణా సాగర
128. త్రియంబకేశ్వర
129. క్షీరపాత్ర భవ
130. విధిహరి వదన
131. మధ్యేశివ ముఖ
132. శ్వచతుష్టయ వృత
133. ధర్మధేనుయుత
134. అనసూయాత్మజ
135. అత్రికుమార
136. దత్తాత్రేయ
137. హరహర హరహర
138. భవభవ భవభవ
139. శివశివ శివశివ

భవాని శంకర - నమః
శివాయ నమః శివాయ



# 133. శ్రీ సుబ్రహ్మణ్య నామావళి

1. సుబ్రహ్మణ్య - నమః ఫణీశ్వర - షడాననాయ షడాననాయ

2. శ్రీ దత్త శిష్య
3. దత్తైక వేష
4. కుమార నామక
5. గౌరీ ప్రియసుత
6. శంకరనందన
7. తారకమర్దన
8. జ్ఞానామృతఫల
9. పళని నివాస
10. కైలాస సదన
11. వల్మీక నిలయ
12. గోక్షీర పాన
13. సర్పాకార
14. వల్లీవల్లభ
15. క్షీరాభిషేక
16. భస్మాభిషేక
17. చందన రసధర
18. భస్మలలాట
19. భ్రూమధ్య కుంకుమ
20. హేశక్తి హస్త
21. సద్బ్రహ్మ చారిన్
22. కౌపీన మాత్ర
23. కృత్తికోడుభవ
24. షష్ఠితిధిభవ
25. బాలాకార
26. అత్యంత సుందర
27. శేషసుతాధవ
28. ఇంద్రాత్మజాధవ
29. సురసేనాగ్రగ
30. మయూర వాహన
31. నందినమస్కృత
32. గణనాధానుజ
33. రుద్రాక్షహార
34. సులభకోపన
35. ఆవేశపూరిత
36. అమితపరాక్రమ
37. రణైక వీర
38. క్రౌంచదారణ
39. భార్గవ విజయ
40. ప్రణవ బోధక
41. రాహుశాంతి కర
42. కేతుగ్రహశమ
43. షణ్మత షణ్ముఖ
44. కాకపక్షధర
45. కృత్తి దత్తసుత
46. పన్నగ నాయక
47. ఆదిశక్తిసుత
48. కుజగ్రహాధిప
49. భానువాసర
50. మత్త శిఖిధ్వజ
51. ఆశ్రిత రక్షక
52. సర్వరోగహర
53. శరవణభవ
54. అరుణవర్చస
55. అష్టసర్పవృత
56. శ్రీ స్వామినాధ



## 134. శ్రీ హనుమన్నామావళి

1. అంజనీ తనయ - నమో హనూమన్ - కపీశ్వరాయ - కపీశ్వరాయ

2. పవన కుమార
3. బ్రహ్మ భవిష్య
4. విష్ణు స్వరూప
5. రుద్రావతార
6. శ్రీ దత్త రూప
7. దత్తైక వేష
8. రాక్షస మర్దన
9. పిశాచ భంజన
10. పింగళ లోచన
11. కాంచనవర్ణ
12. మేరు శైల సమ
13. హేమదుకూల
14. యజ్ఞోపవీతిన్
15. బాహుస్తంభ
16. అంసగదాధర
17. స్వర్ణకుండల
18. మాణిక్య మకుట
19. కుంచిత కేశ
20. ఊర్ధ్వ త్రిపుండ్ర
21. వ్యాకరణజ్ఞ
22. భాస్కర శిష్య
23. గిరియుగ పదయుగ
24. మేఘ గర్జన
25. ఉగ్రపరాక్రమ
26. సుగ్రీవ సచివ
27. సుగ్రీవ రక్షక
28. రామానయన
29. రామవాహన
30. వాలివధప్రియ
31. సాగర లంఘన
32. మైనాక పూజిత
33. సింహికాదళన
34. లంకిణీ దమన
35. సీతాన్వేషక
36. అశోకవనగత
37. సీతాదర్శన
38. జ్వాలాగ్నివాల
39. లంకాదహన
40. రామభాషణ
41. శ్రీ రామదూత
42. రామపాదనత
43. లక్ష్మణ వాహన
44. ఇంద్రజిత్సమర
45. సంజీవి గమన
46. సంజీవి గిరిధర
47. సౌమిత్రి బోధక
48. రావణ వధరత
49. పుష్పక గోచర
50. రామరాజ్యప్రియ
51. రామరాజ్యచర
52. శ్రీరామ భక్త
53. హే జ్ఞాన శేఖర
54. భక్తాగ్రగణ్య
55. హేయోగిరాజ

## 135. శ్రీ విష్ణు నామావళి.



లక్ష్మీ వల్లభ - నమో రమాపతి - నారాయణాయ - నారాయణాయ
తులసీదళరత - నమో రమాపతి - నారాయణాయ - నారాయణాయ

1) క్షీరాబ్ధి శయన
2) గరుడ వాహన
3) శంఖచక్ర ధర
4) పీతాంబరధర
5) కౌస్తుభ హార
6) కమలలోచన
7) మేఘశ్యామల
8) ఊర్ధ్వత్రిపుండ్ర
9) స్మరశత సుందర
10) మీనాంశు నయన
11) విలాస గమన
12) శేషతల్పశయ
13) మత్స్యావతార
14) కూర్మావతార
15) వరాహరూప
16) హే నారసింహ
17) వామనరూప
18) భార్గవరామ
19) శ్రీరామ దేవ
20) శ్రీ కృష్ణ భగవన్
21) బుద్ధాకృతి ధర
22) కల్కిరూప ధర
23) దశావతార
24) శేషాద్రివాస
25) గోవిన్దాహ్వాయ
26) హేగోపాలక
27) నవనీత ప్రియ
28) వ్యాసావతార
29) కపిలావతార
30) విశ్వపాలక
31) హే మధుసూధన
32) సౌన్దర్యార్ణవ
33) కమలా రమణ
34) రాధామోహన
35) గోవర్ధన ధర
36) మురళీలోల
37) పింఛావతంస
38) గోపీలోల
39) కాళీయ దమన
40) విశ్వరూపధర
41) ముక్తాహార
42) కాళీయ తాణ్డవ
43) వైకుణ్ఠవాస
44) శ్యామమురారే
45) మధురానాయక
46) ద్వారవతీశ్వర
47) కాఞ్చన కుణ్డల
48) కనక కిరీట
49) హే సత్య దేవ
50) నారద కీరిత
51) పరమ పురుష
52) పక్షిరాజరథ
53) ఖగపతి కేతన
54) హనుమదర్చిత
55) తుమ్బురు గీత
56) సప్తగిరీశ్వర
57) ధర్మ రక్షణ
58) అధర్మ ఖణ్డన
59) శఙ్కర ప్రియతమ
60) రామానుజభవ
61) బలరామానుజ
62) లక్ష్మణ పూర్వజ
63)శార్ఙ్గ ధనుర్ధర
64) కౌమోదకీకర
65) నన్దకాసికర
66) ప్రహ్లాదావన
67) రావణ నాశక
68) శిశుపాలాన్తక
69) వనమాలాగళ
70) హే కంసాన్తక
71) దశరథ తనయ
72) కౌసల్యాత్మజ
73) హే దేవకీ సుత
74) నవనీత చోర
75) వకుళానన్దన
76) యశోదయోర్జిత
77) నిగమైక వేద్య
78) శ్రీ వాసుదేవ

## 136. శ్రీ అనఘా నామావళి

1.అనఘా జనని -దత్తప్రియసతి - నమోఽనఘాయై-నమోఽనఘాయై



2. మధుమతి దేవి
3. వాణీ రూపిణి
4. లక్ష్మీ రూపిణి
5. గౌరీ రూపిణి
6. సాక్షాల్లలితే
7. దుర్గామాతః
8. మహిష మర్ధిని
9. శ్రీ భద్రకాళి
10. శ్రీ మహాకాళి
11. రాజరాజేశ్వరి
12. శ్యామలాంబికే
13. అన్నపూర్ణాంబ
14. వారాహిదేవి
15. హే నారసింహి
16. విశ్వకారిణి
17. విశ్వధారిణి
18. విశ్వ హారిణి
19. శ్రీ ఆది లక్ష్మి
20. శ్రీ ధాన్య లక్ష్మి
21. శ్రీ ధన లక్ష్మి
22. శ్రీ గజ లక్ష్మి
23. శ్రీ విజయలక్ష్మి
24. శ్రీ ధైర్య లక్ష్మి
25. సంతాన లక్ష్మి
26. శ్రీ శాంతి లక్ష్మి
27. శ్రీ మహా లక్ష్మి
28. హే అష్ట లక్ష్మి
29. మాయా శక్తే
30. బ్రహ్మనన్యే
31. అష్ట సిద్ధికరి
32. వాత్సల్య వాహిని
33. కరుణా మూర్తే
34. ఐహిక దాయిని
35. పూర్ణాయుష్కరి
36. ఆరోగ్య వరదే
37. ఐశ్వర్య దాయిని
38. సంతాన వరదే
39. ఉద్యోగ దాయిని
40. కల్యాణ కారిణి
41. వీణాపాణే
42. కమలాసీనే
43. సింహవాహనే
44. శార్దూల వాహే
45. హంసారూఢే
46. గరుడవాహనే
47. నందివాహనే
48. పుస్తక ధారిణి
49. స్ఫాటిక మాలే
50. విద్యాదాయిని
51. ముక్తా ధవళే
52. బ్రహ్మణి మాతః
53. కనకవర్షిణి
54. పద్మవర్షిని
55. వైష్ణవి జనని
56. కరశంఖ చక్రే
57. త్రిశూల ధారిణి

58. తుషార గౌరే
59. సర్వసిద్ధికరి
60. హిమగిరి దుహితే
61. పల్లవాధరే
62. కమలలోచనే
63. కనక భూషణే
64. పూర్ణ చంద్రముఖి
65. మీనాక్షి దేవి
66. కామాక్షి జనని
67. మీనలోచనే
68. తిలసుమనాసే
69. ముకుర కపోలే
70. త్రిలోక సుందరి
71. మోహనరూపే
72. నటన మోహిని
73. అమృతదాయిని
74. శ్రీ కంబుకంఠి
75. ముక్తారదనే
76. కుంకుమ తిలకే
77. ఆయత సుభ్రు
78. బాహుమృణాళిని
79. కరికుంభస్తని
80. కవితాస్తన్యే
81. త్రివళీ జఠరే
82. ఆవర్త నాభే
83. కదళీ పృష్ఠే
84. శ్రీకరభోరు
85. నిషంగ జంఘే
86. స్థలకమలాంఘ్రే
87. మరాళగమనే
88. మదగజగామిని
89. బ్రహ్మాండ మోహిని
90. జంఘాంత కేశే
91. శ్రీ దత్త కామిని
92. సౌందర్య గర్వే
93. యువతి లలామే
94. కాంచన వసనే
95. దత్త ప్రేయసి
96. చిత్స్వరూపిణి
97. శ్రీ దత్త లోలే
98. గీర్వాణవాణి
99. అలికులవేణి
100. వర్తులాలకే
101. పాయస సక్తే
102. ముద్గాన్న రసికే
103. దధ్యన్నలోలే
104. మందారమాలే
105. చందన గంధిని
106. స్వర్ణ కిరీటే
107. కజ్జల నయనే
108. వింధ్య నివాసిని
109. భ్రామరి శక్తే
110. శ్రీశైల నిలయే
111. కాంచీ పీఠే
112. శృంగ గిరీశే
113. విశ్వభ్రమకరి
114. త్రిశక్తి రూపిణి
115. భార్గవ జనని

116. వైదేహి మాత:
117. అంబ రుక్మిణి
118. శ్రీ సత్య భామే
119. ఆనందరూపిణి
120. పంచకోశమయి
121. సూర్యేందునయనే
122. ఫాలలోచనే
123. వామాంసకీరే
124. ఓంకార గమ్యే
125. దత్తాంకపీఠే
126. శ్రీ సూక్త పఠితే
127. హే చండీశ్వరి
128. శ్రీ యంత్ర నిలయే
129. సౌందర్య లహరి
130. శ్రీ కనకధారే
131. శుంభనిషూదిని
132. నిశుంభనిధనే
133. చాపేక్షుఖండే
134. హ్రీంకారేశ్వరి
135. స్త్రీ వేష దత్తే
136. స్త్రీ ధ్యాన సులభే
137. దత్త సుమంగళి
138. హే యోగేశ్వరి
139. తాంబూల లోలే
140. ప్రకృతి ఖ్యాతే
141. అపరాప్రకృతే
142. పరాఖ్యా ప్రకృతే
143. ఆకాశ రూపిణి
144. వాయురూపిణి
145. అగ్ని రూపిణి
146. రసస్వరూపిణి
147. పృధ్వీరూపిణి
148. నవరసనటనే
149. మనస్స్వరూపిణి
150. బుద్ధిరూపిణి
151. సాహంకారే
152. చిత్త రూపిణి
153. జీవాకారే
154. విశ్వనాయకి
155. విశ్వరూపిణి
156. వినోదదాయిని
157. బ్రహ్మ నర్తకి
158. జగదేకసుందరి
159. సర్వకళామయి
160. సర్వవేదమయి
161. సర్వశాస్త్రమయి
162. సర్వవాదమయి
163. సర్వబోధమయి
164. సర్వ నాదమయి
165. సర్వ రాగమయి
166. సర్వ సిద్ధిమయి
167. సర్వ శక్తిమయి
168. సర్వ భక్తిమయి
169. జ్ఞాన యోగమయి
170. సర్వయంత్రమయి
171. సర్వ తంత్రమయి
172. సర్వమంత్రమయి
173. హే బ్రహ్మ శక్తే
174. హే విష్ణు శక్తే
175. హే రుద్రశక్తే

## 137. శ్రీ దత్త నామావళి

పరమబ్రహ్మన్ - దత్త నమోగురు - గురూత్తమాయ - గురూత్తమాయ ।

1) వేదప్రమాణిత - దత్త నమోగురు

2) సృష్టి, స్థితి, లయ
3) ఏకాద్వితీయ
4) ఓంకారవాచ్య
5) అకార విధిముఖ
6) ఉకార హరిముఖ
7) మకార శివముఖ
8) అనఘా వల్లభ
9) హే యోగీశ్వర
10) హే యోగిరాజ
11) యోగోపదేశిక
12) యోగాధిదేవ
13) అనసూయాత్మజ
14) అత్రి కుమార
15) ఆనందరూప
16) ఆద్యంత రహిత
17) శ్రుతి శునకాంఘ్రే
18) గోధర్మ సంగత
19) మధ్యే విధి ముఖ
20) మధ్యే హరి ముఖ
21) మధ్యే శివ ముఖ
22) శంఖ చక్రధర
23) ఢమరు త్రిశూల
24) కుండ్యక్ష మాల
25) త్రిమూర్తి వదన
26) షట్కర శోభిత
27) కుంకుమ తిలక
28) ఊర్ధ్వ త్రిపుండ్ర
29) విభూతి ఫాల
30) స్ఫటికాక్షమాల
31) తులసీమాల
32) రుద్రాక్ష హార
33) శ్రీపాద వల్లభ
34) నృసింహ సరస్వతి
35) మాణిక్యప్రభువర
36) స్వామి సమర్థ
37) శిరిడీ శాయిన్
38) శ్రీ పర్తి శాయిన్
39) హే ప్రేమ శాయిన్
40) శ్రీ శేష శాయిన్
41) క్షీరాబ్ధి శయన
42) హిమాలయాశ్రయ
43) హే పద్మ పీఠ
44) రాజీవలోచన
45) లలాట నేత్ర
46) తేజస్వి నయన
47) బ్రహ్మ వర్చస
48) మహర్షి నాయక
49) కాశీస్నాత
50) కరవీరసాంధ్య
51) మాహురిభిక్షుక
52) సహ్యాద్రిశయన
53) ధరణి సంచార
54) భార్గవ సేవిత
55) అలర్క వందిత
56) పింగళ పూజిత
57) మాయావధూత
58) విశ్వంభరాఖ్య
59) శ్యామకామలాక్ష
60) త్రివదన షడ్భుజ
61) అత్రి వరద
62) అణిమ సిద్ధికర
63) మహిమ సిద్ధికర
64) లఘిమ సిద్ధికర
65) గరిమ సిద్ధికర
66) ప్రాప్తి సిద్ధికర
67) కామ్య సిద్ధికర
68) వశిత్వ సిద్ధికర
69) ఈశిత్వ సిద్ధికర
70) అష్టసిద్ధి సుత
71) త్రేతాయుగేక్షిత
72) మార్గశీర్షగత
73) పూర్ణిమాకలిత
74) ఉపనిషదుక్త
75) విశ్వరూపాంతర
76) గీతా బోధక
77) యోగీశ్వరోక్త
78) బ్రహ్మ సూత్రార్థ
79) జ్ఞాన సముద్ర
80) గురుకుల తిలక.



## 138. శ్రీ దత్త చరణ మాల.

### శ్రీ దత్త దేవం శిరసా నమామి (పల్లవి)

శ్రీ దత్త దేవం శిరసా నమామి - గురుదత్త దేవం వచసా భజామి ।
ప్రభుదత్త దేవం మనసా స్మరామి - శ్రీ దత్త దేవం శిరసా నమామి ॥

ఓంకార మంత్రార్థ పరమాత్మ తత్త్వం - నిర్గుణ బ్రహ్మైవ గుణరూప మాద్యమ్ ।
అత్రి తప: ఫల దత్త మాత్రేయం - అనసూయా గర్భ వరవత్స రూపమ్ ।
బ్రహ్మ విష్ణు శివ వదనత్రయాబ్జం - వాణీశ లక్ష్మీశ గౌరీశ మేకమ్ ।
కోటిత్రయ సుర వట తరుమూలం - శంఖ చక్ర యుగ వైష్ణవ హస్తమ్ ।
ఢమరు త్రిశూలక శంకరపాణిం - మాలా కమండలు బ్రహ్మకరాబ్జమ్ ।
కాషాయ కౌశేయ కమనీయ చేలం - కటితట పాదాంత పీతాంబరంతమ్ ।
మేఖలార్ధోరుక శార్దూలకృత్తిం - శునకాయిత చతురామ్నాయ పాదమ్ ।
రక్షార్థ మాశ్రిత గోరూప ధర్మం - కార్తవీర్యార్జున సామ్రాజ్యమూలమ్ ।
పరశురామ శిష్య పరమాచార్యం - శంకరాచార్యాయ చండాలవేషమ్ ।
యోగీశ్వర యోగిరాజైక వాచ్యం - కరతలామలకాణి మాద్యష్ట సిద్ధిం ।
విష్ణుదత్త స్తోత్ర పరమానందం - సృష్ట్యాది సృష్ట్యంత నిత్యావతారం ।
గణపతిపరూపం స్కంద స్వరూపం - మణికంఠ రూపం మారుతి రూపం ।
రామకృష్ణ వీరభద్ర స్వరూపం - కాళికా రాజేశ్వరీ శక్తి రూపం ।
శ్రీ విద్యా యంత్ర మంత్రాది బోధం - ఆదిత్యాది నవగ్రహాకారం ।
ఓంకార హృదయస్థ గ్రహపతి భానుం - ఐం బీజ శంఖస్థ పూర్ణేందు బింబం ।
క్రోం బీజచక్రస్థ కుజగ్రహంతం - క్లీం బీజ ఢమరుక స్థిత బుధఖేటం ।
క్లాం బీజ జలపాత్ర గురుగ్రహంతం - హ్రాం బీజపదామ శుక్రగ్రహంతం ।
హ్రీం బీజ శూలస్థ శనైశ్చరంతం - హ్రూం బీజవామాంఘ్రి కేతుగ్రహంతం ।
సౌరితి దక్షిణ పాదస్థ రాహుం - దత్తాత్రేయాయ నమ ఇతి పూర్ణం ।
శ్రీపాద నృసింహ సమర్థ గురు రూపం - మాణిక్య ప్రభు సాయిస్వరూపం ।
సర్వ మత దేవతా సాధు జన రూపం - కలియుగే చిత్రాణి ప్రదర్శయంతం ।
విశ్వరూపే మధ్య వదనత్రయైక్యం - స్మార్త వైష్ణవ శైవ సర్వైక దేవం ।
గురుశబ్ద తాత్పర్య పర్యవసానం - వేదశాస్త్ర జ్ఞాన పండిత రాజం ।

గురుశిష్య సంప్రదా యాద్యాచార్యం - ధీ ప్రచోదక గురు గాయత్ర్యర్థం ।
మతత్రయాచార్య సిద్ధాంత మూలం - గురు చతుర్వింశతి తత్త్వయదుబోధం ।
వేదాంత శాస్త్ర ప్రథమాచార్యం - మునిసురాణామపి పరీక్షకంతమ్ ।
సృష్టి స్థితి ప్రళయ కారి త్రివక్త్రం - అష్ట సిద్ధికర మష్టైశ్వర్య దానం ।
ఆయురారోగ్య సంతాన వరదానం - దివ్య మంగళశోభి వరదాన మూర్తిం ।
జిహ్వాగ్రవక్ష శ్శరీరార్ధ శక్తిం - విద్యా మహైశ్వర్య మహిమ ప్రదానం ।
అష్ట సిద్ధి ప్రదానైకాధికారం - పరుశురామ చిత్త శాంతి ప్రదానం ।
జన్మ రహితమత ఏవదత్తాఖ్యం - దత్త పుత్రాయిత నిజ భక్తవత్సం ।
దేవతానామేవ దావతా స్థానం - కోటీ త్రయస్త్రింశ దేవత్రిమూర్తిం ।
పరమహంసారాధ్య దిగంబరాంగం - సన్యాసి మోక్షార్ధ మవధూతరూపం ।
వాంఛిత వరదాన షడ్భుజమూర్తిం - ధనసుతాది వరద త్రిముఖస్వరూపం ।
భక్తి మార్గేణైవ కేవలసాధ్యం - నిర్గుణం సర్వగుణ భూతావతారం ।
జ్ఞానినం యోగినం వేద కర్మిష్టం - భక్త పరీక్షార్ధ మాయావిరూపం ।
చిత్ర విచిత్ర కలియుగ లీలం - సాక్షాత్పరబ్రహ్మ శబ్దార్థమేకం ।
బ్రహ్మతేజో దివ్య సౌందర్య రూపం - నవకోటి మన్మథ లావణ్యాంగం ।
త్రితిలక కుంకుమ భస్మోర్ధ్వ పుండ్రం - బ్రహ్మచారిణమాది బ్రహ్మర్షి విప్రం ।
ఆచార హీనం సదాచార వంతం - కర్తుమకర్తుం వికర్తుం సమర్థం ।
పరశురామాయైవ కర్మాచార్యం - మధుపాన మత్తం నమూఢైర్దృష్టం ।
సర్వ మంత్ర సిద్ధి ప్రదవామముష్టిం - విష్ణు దత్త శ్రాద్ధ నిమంత్రిత విప్రం ।
కాశీపురస్నాన కరవీరసాంధ్యం - మాహురీపురభైక్ష్య సహ్యాద్రినిద్రం ।
గోరక్షనాధాయ దత్తగురుగీతం - ప్రహ్లాదభక్తాయ ముక్తిప్రదానం ।
మేరుదక్షిణ పీఠ ఖేచరీముద్రం - వక్షస్థ్సలోద్భాసి యజ్ఞోపవీతం ।
కాలజటాబంధ కేశకిరీటం - స్ఫటికదామ తులసీ రుద్రాక్షహారం ।
మందారకుందాతసీపుష్ప మాలం - వేదశునకాఘ్రాత పాదుకాపాదం ।
చరణాంచిత కమల శంఖచక్రాంకం - బ్రహ్మ ముఖ రసనాగ్ర భారతీనృత్యం ।
వక్షస్థలస్థిత లక్ష్మీవిలాసం - రుద్రముఖవామార్ధ పార్వతీహాసం ।
యదుయాచనా యదు వంశావతీర్ణం - పింగళనాగాయ శంకర రూపం ।
ఇంద్రాయజంభాంతకరలక్ష్మీశం - బదరికావనసిద్ధ బ్రహ్మ స్వరూపం ।

అలర్క శిష్యాయ మాయావధూతం - శీలాఖ్య విప్రాయ సశునకవిప్రం ।
శ్యామారుణధవల మిశ్రమ వర్ణం - భక్తి వాత్సల్యేన దత్తసాయుజ్యం ।
ఆదిశేషేణాపి వక్తుమశక్యం - బృహస్పతినాపి బోద్ధుమశక్యం ।
శ్రీ దత్త దేవం శిరసా నమామి - గురుదత్త దేవం వచసా భజామి ।
ప్రభుదత్త దేవం మనసా స్మరామి - శ్రీ దత్త దేవం శిరసా నమామి ।

------------

(చివరగా పైన చెప్పిన కీర్తనల యొక్క సారము.)

## 139. దత్తా దత్తా అంటే చాలు - దత్త పిచ్చి ఉంటే చాలు ॥ (వల్లవి)

1. యంత్రమేలా ? మంత్రమేలా ? - తంత్ర మేలా ? జపములేలా ? ।
గురువులేలా ? పూజలేలా ? - భజనలేలా ? యాత్రలేలా ? ॥

2. యోగమేలా ? ధ్యానమేలా ? - యజ్ఞమేలా ? నిష్ఠలేలా ? ।
గుడులు ఏలా ? మడులు ఏలా ? - ముడుపులేలా ? మునకలేలా ? ॥

-----------

## 140. శాంతి కీర్తన.

ఉద్వేగ రహితా సంతోష రహితా - శాంతి సముద్రా శ్రీ దత్త (వల్లవి)

ఉద్వేగ రహిత ! సంతోష రహిత ! శాంతి సముద్రా ! శ్రీదత్త !
నిశ్చల నిర్మల తత్త్వ జ్ఞానీ ! నిర్వికార జగదంత స్సాక్షీ !
యోగిరాజ గురు పీఠాధీశా ! అవధూతాఖిల విషయస్పందా !

-----------

141. సాక్షాచ్చతుర్వేద సార స్వరూపం ! శ్రీ దత్తదూతం శిరసా నమామి
స్వామి విశ్వాసార్థ శునకాకారం ! శ్రీ దత్తదూతం శిరసా నమామి
కాలభైరవ గురు దండాధికారం ! శ్రీ దత్తదూతం శిరసా నమామి
కాశీపుర క్షేత్ర పాలక దేవం ! శ్రీ దత్త దూతం శిరసా నమామి



శ్రీ దత్త దూతం శిరసా నమామి
గురుదత్త దూతం వచసా భజామి
ప్రభుదత్త దూతం మనసా స్మరామి.

1. బిభ్రతం పాణి పద్మాభ్యాం మార్జినీం చాగ్ని పాత్రకమ్ ।
శ్వేతం శునక మారూఢం కాలభైరవ మాశ్రయే ॥

2. నీల మేఘ ప్రతీకాశం భస్మఫాలం త్రిలోచనమ్ ।
కృష్ణాజినం చాక్షహారం కాలభైరవ మాశ్రయే ॥

3. వామాంసాలంబి భిక్షార్థ కాషాయాంశుక భస్త్రికమ్ ।
ముక్తకేశం మహావీరం, కాలభైరవ మాశ్రయే ॥

- - - - - - - - - -

## 142. మంగళహారతి.

శ్రీదత్త దేవా మంగళం - గురుదత్త దేవా మంగళం ।
ప్రభు దత్త దేవా మంగళం - నా దత్త దేవా మంగళం ॥

శ్రీ బ్రహ్మ దత్తా మంగళం-శ్రీ బ్రహ్మ దత్తా మంగళం-శ్రీ బ్రహ్మ దత్తా మంగళం॥

శ్రీ విష్ణు దత్తా మంగళం-శ్రీ విష్ణు దత్తా మంగళం-శ్రీ విష్ణు దత్తా మంగళం ॥

శ్రీ శివ దత్తా మంగళం - శ్రీ శివ దత్తా మంగళం - శ్రీ శివ దత్తా మంగళం ॥

శ్రీ కృష్ణ దత్తా మంగళం-శ్రీ కృష్ణ దత్తా మంగళం-శ్రీ కృష్ణ దత్తా మంగళం ॥


గౌరీ కల్యాణ వైభవమే...
(స్వామి ధర్మపత్ని వధువుగా)




శంకరాయతే - లోక శంకరాయతే